
RNI No. APTEL/2006/17880 www.bharathasakthi.com



# భారత శక్తి®

తెలుగు దినపత్రిక

VOICE OF INDIAN



Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి: 19 సంచిక:170 హైదరాబాద్, శనివారం, 4 జనవరి 2025 పేజీలు: 12 వెల: 1.00

## 2050 నాటికి నగర జనాభా అవసరాలకు అనుగుణంగా భవిష్యత్ ప్రణాళికలు: సీఎం

హైదరాబాద్: 2050 నాటికి నగర ప్రజల అవసరాలకు అనుగుణంగా భవిష్యత్ ప్రణాళికలు సిద్ధం చేయాలని జలమండలి అధికారులను సీఎం రేవంత్ రెడ్డిఆదేశించారు. బోర్డు ఛైర్మన్ హోదాలో తొలిసారి జలమండలి అధికారులతో సీఎం భేటీ అయ్యారు. గోదావరి ఫేజ్-2 ప్రాజెక్టుపై అధికారులతో చర్చించారు. మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ నుంచి నీటి సేకరణపై చర్చించారు. నగర ప్రజల అవసరాలకు అనుగుణంగా 20 టీఎంసీలు తెచ్చుకునేలా మార్పులకు సీఎం ఆమోదం తెలిపారు. మంజీరా పైపులైన్‌కు అదనంగా ప్రత్యామ్నాయ పైపులైన్ నిర్మించాలని అధికారులను ఆదేశించారు.







## నాంపల్లిలో మొదలైన 'నుమాయిష్' సందడి

హైదరాబాద్: నాంపల్లిలో నుమాయిష్ సందడి మొదలైంది. ఏటా ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే 84వ అఖిల భారత వస్తు పారిశ్రామిక ప్రదర్శనశాల (నుమాయిష్)ను రాష్ట్ర మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ తదితరులు శుక్రవారం సాయంత్రం ప్రారంభించారు.

1938లో నిజాం కాలంలో మొదలైన నుమాయిష్‌కు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ నలుమూలల నుంచి సందర్శకులు వస్తారు. సందర్శకుల సౌకర్యార్థం ఎగ్జిబిషన్ సొసైటీ గాంధీభవన్, అజంతా, గోషామహల్ గేట్‌లను అందుబాటులో ఉంచింది. సీసీ కెమెరాలు, భద్రతా బలగాలతో పాటు.. సందర్శకులు మైదానంలో తిరిగేందుకు ఏర్పాట్లు చేశారు. జమ్మూకశ్మీర్ డ్రై ఫ్రూట్స్, హ్యాండ్ క్రాఫ్ట్స్, ఉత్తర్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్, పశ్చిమబెంగాల్ నుంచి హస్తకళ వస్తువులు ప్రదర్శనలో ఉంటాయి. దేశంలోని అత్యుత్తమ బ్రాండ్ల ఎలక్ట్రానిక్ వస్తువులతో పాటు అన్ని రకాల స్టాల్స్ అందుబాటులో ఉంటాయి. రోజూ సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 10.30 గంటల వరకు, వారాంతాలు, సెలవు రోజుల్లో రాత్రి 11 గంటల వరకు ప్రదర్శన కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు.

## మరో వైరస్ కలకలం.. రోగులతో చైనా ఆసుపత్రులు కిటకిట.. భారత్ అలర్ట్

న్యూఢిల్లీ, జనవరి 03: చైనాలో మరో వైరస్ కలకలం సృష్టిస్తోంది. ఆ వైరస్ పేరు హ్యూమన్ మెటానిమోవైరస్ (హెచ్‌ఎంపీవీ). చైనాలో ఈ వైరస్ శరవేగంగా విస్తరిస్తోంది. దీంతో చైనా ఆసుపత్రులు..ఈ వైరస్ బాధితులతో కిటకిటలాడుతోన్నాయి. ఈ నేపథ్యంలో భారత్ అప్రమత్తమైంది. ఈ వైరస్ వ్యాప్తిపై దృష్టి



కేంద్రీకరించాలంటూ నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ (%చీజణజ%)ను కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ శుక్రవారం ఆదేశించింది. శ్వాస కోశ లక్షణాలు, ఇతర ఫ్లూ కేసులను నిశితంగా పరిశీలించాలని ఆదేశాల్లో స్పష్టం చేసింది. మరోవైపు ఈ వైరస్ శరవేగంగా వ్యాపిస్తోన్న నేపథ్యంలో అంతర్జాతీయ ఏజెన్సీలతో భారత ప్రభుత్వం సంప్రదింపులు జరుపుతోంది.

ఫ్లూ, ఇతర శ్వాస కోశ ఇన్ఫెక్షన్ల మాదిరిగా ఉంటాయని వైద్యులు వెల్లడిస్తున్నారు. దగ్గు, జ్వరం, ముక్కు దిబ్బడగా ఉండడంతోపాటు శ్వాస తీసుకోవడం ఇబ్బందిగా ఉంటుందని వివరిస్తున్నారు. అయితే వైరస్ తీవ్రత అధికంగా ఉంటే.. బ్రాంకైటిస్, నిమోనియాకు దారి తీయవచ్చని చెబుతున్నారు. ఇక ఈ వైరస్ సోకితే.. వ్యాధి లక్షణాలు బయటపడడానికి మూడు నుంచి ఆరో రోజుల వ్యవధి పడుతుందని అంటున్నారు. కానీ ఈ వైరస్.. చిన్నారులు, వృద్ధులు, రోగ నిరోధక శక్తి లేని వారికి సోకే అవకాశమున్నట్లు పలు వైద్య సంస్థలు ఇప్పటికే స్పష్టం చేశాయి.

## రైతు భరోసాపై కొర్రీలు సరికాదు

ం, హైదరాబాద్: రైతు భరోసా అమలు విషయంలో దరఖాస్తుల పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం కొర్రీలు పెడుతోందని, ఈ పథకాన్ని



షరతుల్లేకుండా అమలు చేయాలని కేంద్ర మంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి డిమాండు చేశారు. రైతుల సమస్యలపై ఈ నెల రెండో వారం నుంచి జిల్లాలు, మండలాల వారీగా భాజపా తరఫున అధికారులకు వినతిపత్రాలు అందజేసి, అన్నదాతల పక్షాన నిలుస్తామని ప్రకటించారు. శుక్రవారం భాజపా రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ... "ఎన్నికల సమయంలో కాంగ్రెస్ అనేక రకాల హామీలిచ్చింది. వాటిని నెరవేర్చకుండా విజయోత్సవాల పేరిట సంబరాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తోంది. గతంలో భారాస హయాంలో కేసీఆర్ కుటుంబం తెలంగాణను దోచుకుంది. నేడు కాంగ్రెస్ మంత్రులంతా దోచుకుంటున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో రైతుల పరిస్థితి దయనీయంగా ఉంది. రుణమాఫీని అరకొరగా చేశారు. రాష్ట్రంలో సాగయ్యే పంటల వివరాలు, సాగు విస్తీర్ణం, రైతుకూలీల లెక్కలన్నీ ప్రభుత్వం వద్ద ఉన్నాయి. కానీ, రైతు భరోసా కోసం మళ్లీ దరఖాస్తులు చేయాలని చెప్పడం కాలయాపన కోసమే. గతేడాది నవంబరు 30న పాలమూరులో జరిగిన రైతుపండగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి 4వ విడత రైతు రుణమాఫీ నిధులను విడుదల చేస్తున్నట్లు చెక్కును ప్రదర్శించారు. ఆ డబ్బు ఇంతవరకు రైతుల ఖాతాల్లో పూర్తిగా జమకాలేదు. వరంగల్ రైతు డిక్లరేషన్ పేరుతో రైతులకు కాంగ్రెస్ అనేక హామీలిచ్చినా అమలుకావడం లేదు.

## నాకు అద్దాల మేడ లేదు.. పేదల కోసం కోట్ల ఇళ్లు నిర్మించాం : మోదీ



ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ( సమీపిస్తున్న వేళ.. ఆమ్‌ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్‌పై ప్రధాని మోదీ ( విమర్శలు గుప్పించారు. ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారటీ ఆధ్వర్యంలో నిర్మించిన పలు నివాస సముదాయాలను ప్రారంభించిన ఆయన.. ఇటీవల చోటుచేసుకున్న సీఎం అధికారిక నివాసం పునరుద్ధరణ వివాదాన్ని పరోక్షంగా ప్రస్తావించారు. నాలుగు కోట్ల మందికి ఇళ్లు కట్టించామని, కానీ.. తానేమీ అద్దాల మేడ కట్టుకోలేదన్నారు. ఈ సందర్భంగా అధికార పార్టీని విపత్తు గా పేర్కొన్న మోదీ.. ప్రజలకు సౌకర్యాలను కల్పించడంలో ఆప్ ప్రభుత్వం విఫలమైందన్నారు.

"మోదీ తన కోసం ఇల్లు కట్టుకోలేదన్న విషయం దేశం మొత్తానికి తెలుసు. అయినప్పటికీ గత పదేళ్లలో పేదల కోసం 4 కోట్ల ఇళ్లను నిర్మించి వారి కలలను సాకారం చేశాం" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆప్‌పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తిన మోదీ.. లిక్కర్, స్కూల్, పొల్యూషన్ స్కామ్‌లకు పాల్పడ్డారని ఆరోపించారు. బహిరంగంగానే అవినీతికి పాల్పడుతున్నారని దుయ్యబట్టారు. గత పదేళ్లుగా ఢిల్లీని ఓ విపత్తు చుట్టు ముట్టిందని.. ప్రజలు దానికి వ్యతిరేకంగా పోరాడేందుకు సిద్ధమయ్యారని అన్నారు.

## స్పోర్ట్స్ ప్రోత్సాహానికి ప్రత్యేక ప్రణాళిక,.. మంత్రి శ్రీధర్ బాబు కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్: తమ ప్రభుత్వం స్పోర్ట్స్ ప్రోత్సాహానికి ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు వెళ్తుందని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా మంత్రి శ్రీధర్ బాబును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు ధన్యవాదాలు తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబును భారత బ్యాడ్మింటన్ చీఫ్ కోచ్ పుల్లెల గోపీచంద్, బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులు ఇవాళ(శుక్రవారం) కలిశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... బ్యాడ్మింటన్‌ను ప్రోత్సహించాలని పుల్లెల గోపీచంద్ అకాడమీ ఏర్పాటు చేశారని చెప్పారు. అనేకమంది క్రీడాకారులను తయారు చేసిన ఘనత గోపీచంద్ అకాడమీది అని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి క్రీడలను ప్రోత్సహించడానికి స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుకు సంకల్పించారని చెప్పారు. గ్రామీణ ప్రతిభను వెలికి తీయడానికి ప్రయత్నం చేస్తున్నామన్నారు. దీర్ఘకాలిక ప్రణాళికలు తయారు చేస్తున్నామని చెప్పారు. బ్యాడ్మింటన్ ప్రోత్సాహానికి కూడా తాము ప్లాన్ చేస్తున్నామని తెలిపారు. ఈ నెల 3వ తేదీనుంచి 10వ తేదీవరకు ఆల్ ఇండియా జూనియర్ ర్యాంకింగ్ టోర్నమెంట్ జరుగుతుందని వివరించారు. గచ్చిబౌలి స్టేడియంలో ఈ టోర్నమెంట్ జరుగుగుందని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

దేశంలో బ్యాడ్మింటన్‌కు మంచి గ్రోత్ ఉందని.. వచ్చే ఏడాది నుంచి అంతర్జాతీయ టోర్నమెంట్లు నిర్వహిస్తామని భారత బ్యాడ్మింటన్ చీఫ్ కోచ్ పుల్లెల గోపీచంద్ తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో అండర్ 19 ఆల్ ఇండియా జూనియర్, ర్యాంకింగ్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ బ్రోచర్‌ను మంత్రి శ్రీధర్ బాబు లాంఛ్ చేశారు. ఈ సందర్భంగా పుల్లెల గోపీచంద్ మాట్లాడారు.



బ్యాడ్మింటన్ అసోసియేషన్‌కు మంత్రి శ్రీధర్ బాబు ప్రెసిడెంట్ అయ్యాక మొదటిసారి కలిశామని అన్నారు. ఈరోజు నుంచి జనవరి 10వ తేదీ వరకు ఆల్ ఇండియా జూనియర్ ర్యాంక్ టోర్నమెంట్ జరుగుతుందని తెలిపారు. 7వ తేదీన మంత్రి శ్రీధర్ బాబు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని అన్నారు. స్పోర్ట్స్ యూనివర్సిటీ పెట్టాలనే నిర్ణయం మంచిదని అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో పోటీపడే క్రీడాకారులకు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అవసరమని చెప్పారు. క్రీడాకారులకు ఉద్యోగాలు, ప్రోత్సాహకాలు ఇస్తే బాగుంటుందని అన్నారు. స్పోర్ట్స్‌పై విధిస్తున్న జీఎస్టీ తీసివేస్తే బాగుంటుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జీఎస్టీ తీసివేస్తే క్రీడాకారుల తయారీకి ప్రోత్సహించినట్లుగా ఉంటుందని పుల్లెల గోపిచంద్ పేర్కొన్నారు.

## రూ.8,400 కోట్ల విమానంలో తిరిగేది, రూ.10 లక్షల సూట్ వేసుకునేదెవరు?

న్యూఢిల్లీ: ప్రజలు ఎన్నుకున్న 'ఆప్' ప్రభుత్వాన్ని 'విపత్తు' ప్రభుత్వమంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ(%చీఱతీవఅతీఱ వీశీసఱ%) విమర్శలు చేయడాన్ని ఆప్ కన్వీనర్, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తప్పుపట్టారు. ప్రధాని శుక్రవారంనాడు 43 గంటల సేపు ప్రసంగిస్తే అందులో 39 నిమిషాలు ఢిల్లీ ప్రజల్ని, ఆ ప్రజలు అఖండ మెజారిటీతో విజయం కట్టబెట్టిన "ఆప్" ప్రభుత్వాన్ని దుయ్యబట్టారని అన్నారు. 2015లో ఢిల్లీ ప్రజలు ఢిల్లీకి రెండు ప్రభుత్వాలను ఎన్నుకున్నారని, ఒకటి బీజేపీ సారథ్యంలో కేంద్ర ప్రభుత్వం, రెండవది ఆప్ సారథ్యంలోని ఢిల్లీ ప్రభుత్వమని ఆయన గుర్తు చేశారు. ఇప్పటికి పదేళ్లయిందని, ఈ పదేళ్లలో ఆప్ ప్రభుత్వం ఏమి చేసిందని అడిగితే దానిపై మాట్లాడేందుకు తనకు 2-3 గంటలు కూడా సరిపోవని అన్నారు.





గత పదేళ్లులో ఢిల్లీని సగం బీజేపీ (కేంద్రం), మరో సగం ఆప్ పాలించగా, మురుగునీటి వ్యవస్థ, నీటి సరఫరా, విద్యుత్ సరఫరా మెరుగుపరించేందుకు ఆప్ ప్రభుత్వం కృషి చేసిందన్నారు. ఢిల్లీకి కేంద్రం ఏమి చేసిందో చెప్పాలని ఆయన నిలదీశారు. వ్యాపారవేత్తలను డబ్బుల కోసం బెదిరిస్తూ కాల్స్ రావడం, పట్టపగలే ప్రజలు హత్యకు గురికావడం వంటివి చోటుచేసుకున్నాయని, ఢిల్లీలో ఇప్పుడు పరిస్థితి చాలాదారుణంగా ఉందని, దానికి బీజేపీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు.

"పదేళ్లలో వాళ్లు (కేంద్రం) ఢిల్లీకి ఏదైనా చేసి ఉంటే ఇవాళ ఇంతగా ఆడిపోసుకునే వారు కారు. పని చేసిన వాళ్లని నిందిస్తారు. పని చేయని వాళ్లు కేవలం నిందారోపణలు చేసన్తూ ఎన్నికలకు వెళ్తారు. 2020లో ఢిల్లీ ప్రజలకు మోదీ చాలా వాగ్దానాలు చేశారు. 2022 నాటికి ఢిల్లీలోని ప్రతి ఒక్కరికి పక్కా గృహాలు కల్పిస్తామని 2020-సంకల్ప పాత్రలో చెప్పారు. 2020 నుంచి ఇప్పటి వరకూ 1,700 ఇళ్లకు మోదీ తాళం చెవులు ఇచ్చారు. దీనికి ముందుకు కల్కాజీలో 3,000 ఇళ్లు అప్పగించారు. ఆ ప్రకారం ఐదేళ్లలో 4,700 ఇళ్లు కట్టారు. ఢిల్లీలో 4 లక్షల మురికివాడలు, 15 లక్షల మందికి ఇళ్లు అవసరం" అని కేజ్రీవాల్ చెప్పారు.

భారత శక్తి
VOICE OF INDIAN

# జల కాలుష్యం... ప్రాణసంకటం

%ప్రధాన మంత్రి ఆర్థిక సలహా మండలి ఇటీవలి చర్చాపత్రం ప్రకారం, దేశీయంగా 62శాతం సాగు అవసరాలకు భూగర్భ జలాలే ఆధారం. గ్రామీణ ప్రాంతాల్లో 85శాతం, పట్టణ భారతంలో 45శాతం జనావళి దాహార్తిని అవే తీరుస్తున్నాయి. జనాభా పెరుగుదల, వర్షపాతంలో హెచ్చుతగ్గులతో భూగర్భ జలాలపై ఒత్తిడి పెరిగి, ఆ అమూల్య వనరులు అడుగంటిపోతున్నాయి. మరోవైపు, ప్రమాదకర రసాయనాల సాంద్రత దట్టమై అవి గరళంగా మారుతున్నాయి. ఈ మేరకు కేంద్ర భూగర్భ జల మండలి తాజా నివేదిక ఆందోళనకర విషయాలను వెల్లడించింది. నైరుతి రుతుపవనాలకు ముందు, ఆ తరవాత దేశవ్యాప్తంగా జరిపిన పరిశీలనల ప్రకారం ఇండియాలో నిరుడు చాలా చోట్ల భూగర్భ జలాల్లో ఫ్లోరైడ్, నైట్రేట్, క్లోరైడ్, ఇనుము, ఆర్సెనిక్ వంటివి పరిమితికి మించి పోగుపడ్డాయి. ఏపీ, తెలంగాణల్లోనూ వీటి ప్రభావిత జిల్లాలు పెద్దసంఖ్యలో ఉన్నాయి. కొన్ని ప్రాంతాల నీటిలో విష రసాయనాల ఉనికి మరింత ఎక్కువగా ఉండటం ప్రజలకు ప్రాణసంకటమవుతోంది. భారతావనిలో కలుషిత జలాలు ఇప్పటికే ఏటా రెండు లక్షల మందిని కబళిస్తున్నాయి. పరిస్థితులు నానాటికీ విషమిస్తుండటం తీవ్రంగా కలవరపరుస్తోంది!

కొన్నేళ్లుగా వ్యవసాయంలో రసాయన ఎరువులు, పురుగుమందుల వాడకం కట్టుతప్పింది. పట్టణాలు, పరిశ్రమల నుంచి శుద్ధికి నోచుకోని వ్యర్థ జలాలు పెద్దయెత్తున స్థానిక నీటివనరుల్లోకి చేరుతున్నాయి. వాటికి తోడు గనుల తవ్వకం, గుట్టలుగా చెత్త పోగుపడటం, భౌగోళిక కారణాల వల్ల భూగర్భ జలాలు కాలుష్యం బారిన పడుతున్నాయి. వాటి వినియోగం మూలంగా కిడ్నీలు, నరాలు, గుండె, చర్మం, ఎముకలు, ఉదర సంబంధ వ్యాధులతో పాటు క్యాన్సర్లు చుట్టుముడుతున్నాయి. తాజా నివేదిక ప్రకారం వర్షాలకు ముందు పరీక్షించిన నీటి నమూనాల్లో నైట్రేట్ ఎక్కువగా ఉన్న రాష్ట్రాల జాబితాలో తెలంగాణ, ఏపీ వరసగా అయిదు, ఆరు స్థానాల్లో ఉన్నాయి. ఫ్లోరైడ్ పీడిత రాష్ట్రాల్లో అవి అయిదు, ఎనిమిదో స్థానాల్లో నిలిచాయి. పల్లెల్లో ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు కేంద్రం జల్‌జీవన్ మిషన్(జేజేఎం)ను ప్రారంభించింది. పశ్చిమ్ బెంగాల్, అస్సాం, కేరళ వంటి చోట్ల ఈ పథకం నత్తనడకన సాగుతోంది. జగన్ ప్రభుత్వ నిర్వాకాల ఫలితంగా ఏపీలో జేజేఎం పనులు పడకేశాయి. ప్రజలందరికీ శుద్ధజలాల పంపిణీ, నీటి పరిరక్షణపై పాలకుల అలక్ష్యం- జనారోగ్యాన్ని బలిపీఠంపైకి నెడుతూ దేశ సౌభాగ్యానికి తీరని చేటు చేస్తుంది.

భూగర్భజలాల వినియోగంలో భారత్ ప్రపంచంలోనే మొదటిస్థానంలో నిలుస్తోంది. వాటిని విచ్చలవిడిగా తోడేస్తే భవిష్యత్తులో జల సంక్షోభం తప్పదన్న హెచ్చరికలు ఇప్పటికే కలవరపరుస్తున్నాయి. కలుషిత నీటితో పండించిన పంటల ద్వారా ప్రమాదకర రసాయన అవశేషాలు మన శరీరాల్లోకి చేరవచ్చని పలు అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయి. ఈ నేపథ్యంలో భూగర్భ, ఉపరితల జలవనరుల పరిరక్షణకు పాటుపడటం ప్రభుత్వాల ప్రాథమిక బాధ్యత. ఇందుకోసం నార్వే, డెన్మార్క్, చిలీ, ఆస్ట్రేలియా తదితర దేశాలు అనుసరిస్తున్న ఉత్తమ విధానాలను పరిశీలించి అందిపుచ్చుకోవాలి. బిహార్ మాదిరిగా అన్ని రాష్ట్రాలు గ్రామీణ ప్రాంతాల్లో నీటి శుద్ధి ప్లాంట్లను విరివిగా ఏర్పాటు చేస్తే ప్రజారోగ్యానికి భద్రత లభిస్తుంది. పట్టణాల్లో మురుగు నీటిని శుద్ధిచేసి వివిధ అవసరాలకు మళ్లించగలిగితే- భూగర్భ జలాల వాడకం, వాటి కాలుష్యం కొంత వరకు తగ్గుతాయి. సుస్థిర వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించడం మరో కీలకాంశం. వీటితో పాటు ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టి సమర్థంగా వినియోగించుకుంటేనే దేశానికి జలగండం తప్పుతుంది!

# సన్న ధాన్యం పక్కదారి

మంచిర్యాల, జనవరి 3

రేషన్ షాపుల ద్వారా లబ్ధిదారులకు సన్న బియ్యం అందజేయాలనే ప్రభుత్వ నిర్ణయం ఆచరణ సాధ్యమ య్యేలా కనిపించడం లేదు. కొనుగోలు కేంద్రాలకు ఆశించిన మేర సన్నరకం ధాన్యం రాకపోవడమే ఈ పరిస్థితికి కారణమవుతోంది. చౌక ధరల దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ చేసే ఉద్దేశ్యంతో ప్రభుత్వం సన్న వడ్లకు రూ.500 బోనస్ ప్రకటించింది. దీంతో ఈసారి రైతులు పెద్ద మొత్తంలో సన్న వడ్లు సాగు చేశారు. జిల్లాలో వరి సాధారణ సాగు విస్తీర్ణం 1.60 లక్షల ఎకరాలకుగాను దాదాపు 80 శాతం అంటే 1.28 లక్షల ఎకరాల్లో సన్న రకాలు వేశారు. మిగతా 20 శాతం 32వేల ఎకరాల్లో మాత్రమే దొడ్డు వడ్లు పండించారు.



తద్వారా 3.30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారు. జిల్లాలో 3.26 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని లక్ష్యం పెట్టుకున్నప్పటికీ సన్నాలు ఆశించిన స్థాయిలో సెంటర్లకు రావడం లేదని అధికారులు పేర్కొంటున్నారు.

సెంటర్లకు చేరింది 23 శాతమే...

జిల్లాలో ఇప్పటివరకు 317 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేస్తున్నారు. ఇప్పటి వరకు 41,307 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయగా, ఇందులో సన్నాలు 9,799 మెట్రిక్ టన్నులు మాత్రమే.

సన్నాలలో అత్యధికంగా జైశ్రీరాం సాగైనట్టు అధికా రులు చెప్తున్నారు. ప్రభుత్వం 33 రకాలను సన్నాలుగా గుర్తించి క్వింటాలుకు రూ.500 బోనస్ ప్రకటించింది. అయినప్పటికీ సన్న వడ్లు సెంటర్లకు రావడం లేదు. సాగు విస్తీర్ణాన్ని బట్టి చూస్తే దాదాపు 2.50 లక్షల మెట్రిక్ టన్నుల సన్నాలు దిగుబడి రావాలి. జిల్లాలో 80 శాతం సన్నాలు సాగు చేస్తే, ఇప్పటి వరకు 23 శాతం ధాన్యం సెంటర్లకు రావడం గమనార్హం. మిగిలిన ధాన్యం రైస్‌మిల్లులు, ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లింది.

ప్రైవేటులో అమ్మేందుకే మొగ్గు....

సన్నరకం ధాన్యం పండించిన రైతులు ప్రభుత్వ పరంగా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో కాకుండా రైస్‌మిల్లులు, వ్యాపారులకు అమ్ముకునేందుకే మొగ్గు చూపుతున్నారు. ప్రైవేట్‌లో మాయిశ్చర్, క్వాలిటీ వంటివి పట్టించుకోకుండా రైతుల దగ్గరికే వెళ్లి కాంటా వేస్తున్నారు. డబ్బులు కూడా వెంటనే చెల్లిస్తున్నారు. కొనుగోలు కేంద్రాల్లో అమ్మాలంటే ప్రభుత్వ నిబంధనలు పాటించాల్సి ఉంటుంది. 17 శాతం తేమతోపాటు తప్ప, తాలు, మట్టి లేకుండా వడ్లను శుభ్రం చేయాలి. సెంటర్లలో ధాన్యం కుప్పలు పోసి కాంటా కోసం రోజుల తరబడి పడిగాపులు కాయాలి. ఆ తర్వాత మిల్లుకు తరలించే వరకు రైతులదే బాధ్యత. మిల్లుల్లో బస్తాకు ఒకటి రెండు కిలోలు కోతలు తప్పవు. ట్రాన్స్‌పోర్ట్, హమాలీ చార్జీలు రైతులే భరించాల్సి ఉంటుంది. ఇన్ని ఇబ్బందులు పడి సెంటర్లలో అమ్ముకోవడం కంటే.. పంట కోసిన వెంటనే వ్యాపారులకు విక్రయించడమే మేలనే భావనలో రైతులు ఉన్నారు. పైగా ప్రభుత్వ మద్దతు ధరతో పోల్చితే ప్రైవేట్‌లో అంతకంటే ఎక్కువే గిట్టుబాటు అవుతుందని రైతులు చెబుతున్నారు.

ప్రభుత్వ మద్దతు ధర ఏ- గ్రేడ్ రకానికి రూ.2,320, బోనస్ రూ.500తో కలిపి రూ. 2,820 వస్తుంది. మిల్లర్లు, వ్యాపారులు జైశ్రీరాం, తదితర రకాలకు క్వింటాలుకు రూ. 3వేల పైనే చెల్లిస్తున్నారు. మరోవైపు కొనుగోలు కేంద్రాల్లో సన్న రకాలను గ్రేన్ క్యాలిపర్ పరికరంతో బియ్యంగా మార్చి పరిశీలిస్తున్నారు. బియ్యం గింజ పొడవు 6 మిల్లీమీటర్లు, మందం 2.5 మిల్లీమీటర్లు ఉంటేనే సన్నాలుగా పరిగణిస్తున్నారు. జిల్లాలో పండించిన చాలా వెరైటీలు వారు సూచించిన విధంగా లేకపోవడంతో సన్నాలుగా గుర్తించడం లేదు. దీంతో రూ.500 బోనస్ కోల్పోవలసి వస్తోంది. ఈ కారణంగా కూడా రైతులు ప్రైవేటు వైపు మొగ్గు చూపుతున్నారు. కొనుగోలు కేంద్రాలకు సన్నరకం రాకపోవడంతో రేషన్ షాపుల్లో లబ్ధిదారులకు సన్న బియ్యం ఎలా పంపిణీ చేయాలనే సమస్య ఉత్పన్నమవుతోంది.

# కూలీలకు పెరిగిన డిమాండ్

మిర్యాలగూడ, జనవరి 3

వ్యవసాయ పనుల్లో కూలీల కొరత కారణంగా రైతులపై అదనపు భారం పడుతోంది. డీజిల్ రేట్లు, ఎరువు, పురుగు మందుల ధరలు పెరిగి అల్లా డుతున్న రైతులపై కూలీ రేట్ల పెంపు కూడా 'మూలి గే నక్కపై తాటి పండు పడినట్లు' అనే సామెతలా మారింది. యాసంగి సాగులో నాట్లన్నీ దాదాపు ఒకేసారి వేయాల్సి వస్తుండడంతో డిమాండ్‌కు తగ్గట్లుగా కూలీలు దొరక్కపోవడంతో విధిలేని పరిస్థితిలో అందుబాటులో ఉన్న కూలీలపై రైతులు ఒత్తిడి తెస్తున్నారు. డిమాండ్ ఉండటంతో కూలీలు రేట్లు పెంచేశారు. అదును దాటితే సాగు దిగుబడిపై ప్రమాదం ఉంటుందని రైతులు అదనపు భారం మోయడానికే సిద్ధపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. నల్లగొండ జిల్లాలో వానాకాలంలో 5 లక్షల 20 వేల ఎకరాల్లో వరి సాగు చేయగా రబీలో మరో 20 వే లు అదనంగా సాగు పెరిగే అవకాశం ఉన్న ట్లు అధికారులు అంచనా వేస్తుండగా ఒకేసారి పెరిగిన కూలీ రేట్లతో యాసంగి సాగుకు రైతులు యాతన పడుతున్నారు. అదనంగా పది రోజుల్లోనే 30-40 శాతం రేట్లు పెరగడంతో సాగు చేయలేక చతికిల బడుతున్నారు. నాటు కూలీకి రూ.750, పార కూలీకి రూ.1000కు పెంచారు. సాగర్ జలాశయంలోకి నీరు ఆలస్యంగా చేరడంతో వానాకాలం సాగు కొంత ఆలస్యమైంది. దాంతో రైతులు పంట కాలవ్యవధి తక్కువగా ఉన్న వరిని సాగు చేశారు. ప్రస్తుతం సాగర్ డ్యామ్‌లో సమృద్ధిగా నీరు ఉండటంతో అధికారులు యాసంగి పంటకు ఆనఅండ్ ఆఫ్ నీటి విడుదల షెడ్యూల్ ప్రకటించారు. రైతులు నాట్లు వేసుకునేందుకు వీలుగా మొదటి విడతలో ఆగస్టు 15- జనవరి-11 వరకు 27 రోజులు నిరంతరాయంగా నీరు విడుదల చేస్తున్నారు. దీంతో రైతులందరూ వరినాట్ల పనులను పూర్తి చేసేందుకు పొలాలు దమ్ము చేసుకుని వరాల పనికి, నాట్ల కూలీలను సమకూర్చుకుంటుండంతో పని ఒత్తిడి పెరిగి రేట్లు పెంచుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఎరువులు చల్లితే..

ఒక బస్తా ఎరువు చల్లితే రూ.130, దానిలో ఏదైన మిశ్రమం కలిపితే(గుళికలు, జింకు లాంటి) రూ.150కి పెంచారు. గతంలో ఈ కూలీ 100-130 గా వుండేది. నాట్లు వేసిన తురువాత నాట్ల మధ్య బాటలు తీసే కూలీ రేట్లను సైతం పెంచారు. ఎకరం పొలంలో బాటలు తీసినందుకు గాను రూ. 350 వుండగా ఈ సీజనలో దానిని 400కు పెంచారు.

వ్యవసాయ పనులపై కూలీల అనాసక్తి

రానురాను వ్యవసాయ పనులపై కూలీలకు అనాసక్తి పెరుగుతోంది. వ్యవసాయ కూలీలలో 80 శాతానికి పైగా ప్రస్తుతం 50 ఏళ్లకు పైబడినవారే కావడం గమనార్హం. వ్యవసాయ పనుల్లో శారీరక శ్రమ ఎక్కువ అవడంతో కొత్తతరం వ్యవసాయ పనులవైపు రావడం లేదని పరిశీలకుల అభిప్రాయం. నాట్లు వేయడం తెలియక పోవడం కూడా కూలీల కొరతకు కొంత కారణంగా భావిస్తున్నారు. తక్కువ శ్రమతో ఎక్కువ సంపాదనకు యువత పట్టణాలవైపు చూస్తుండటంతో వ్యవసాయ పనుల్లో మానవ వనరులు తగ్గిపోతున్నాయని విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. దీంతో పని ఒత్తిడి పెరిగి కూలీల డిమాండ్ పెరగడంతో రైతుల అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని సీజనలో కూలీ రేట్లు అమాంతం పెంచుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

30-40 శాతం పెరిగిన రేట్లు

నాటు కూలీ రేటు రూ.750కి చేరుకుంది. 10 రోజుల క్రితం వరకు ఒక్కరికి రూ. 400 కూలీ కాగా ఇంటి నుంచి పొలం వద్దకు చేర్చేందుకు రూ.50 ఆటో చార్జీతో కలిపి రైతులు 450 చెల్లించేవారు. దానిని మూడు రోజుల్లో 550 కి పెంచగా ప్రస్తుతం రూ. 750కి చేర్చారు. రోజుకు 8 మంది ఆడకూలీలు నారు పీకి ఎకరం నాటు వేస్తారు. నారు పంచి వేయడానికి ఒక మగ కూలీకి రూ.1000 కలిపి ఎకరం నాటుకు రూ.7,000 వ్యయం అవుతోంది. గతంలో నారు పీకడం, నారు పంచుకోవడం, నాటు వేయడం కలిపి గుత్తాగా ఎకరం రూ. 4,300కు చేసేవారు.

# ప్రారంభమైన జాతీయస్థాయి సాఫ్ట్ బేస్‌బాల్ పోటీలు

బెల్లంపల్లి, జనవరి 3

: బెల్లంపల్లి పట్టణంలో జాతీయ స్థాయి సాఫ్ట్ బేస్‌బాల్ పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. పట్టణంలోని తిలక్



క్రీడా మైదానంలో 9వ సాఫ్ట్ బేస్‌బాల్ సబ్ జూనియర్ యూత్ అండ్ గర్ల్స్ నేషనల్ చాంపియన్ పోటీలను ఎమ్మెల్యే గడ్డం వినోద్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పోటీలను ఇక్కడ నిర్వహించడం సంతోషకరమన్నారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ముందుకు వెళ్లి భవిష్యత్‌కు బంగారు బాటలు వేసుకోవాలన్నారు. క్రీడలు శారీరక ఉల్లాసంతోపాటు ఉద్యోగ సాధనకు దోహదపడతాయన్నారు. క్రీడాకారులు మార్చ్‌ఫాస్ట్ నిర్వహించారు. అనంతరం తెలంగాణ సాఫ్ట్ బేస్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రవికుమార్ మాట్లాడుతూ బెల్లంపల్లిలో జాతీయ స్థాయి సాఫ్ట్‌బేస్ పోటీలు నిర్వహణకు సహకరించిన అందరికి కృతజ్ఞతలు తెలిపారు.

క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశామన్నారు. పోటీలు ఈ నెల 27న ముగుస్తాయన్నారు. తిలక్ మైదానం అభివృద్ధికి ఎమ్మెల్యే కృషి చేయాలని పేర్కొన్నారు. స్పందించిన ఎమ్మెల్యే మైదానం అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే వివిధ రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులను పరిచయం చేసుకుని క్రీడను ఆడారు. పోటీలకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, హర్యానా, రాజస్థాన్, కర్ణాటక, తమిళనాడు, కేరళ, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల క్రీడాకారులు పాల్గొన్నారు. సాఫ్ట్ బేస్‌బాల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గురువేందర్, ట్రెజరర్ దినాకర్, జిల్లా త్రోబాల్ సెక్రెటరీ యాదండ్ల బలరాం, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు ఐలయ్య, రాజం, శ్రావణ్, పీఈటీలు రాజ్ మహ్మద్, పీడీలు పద్మ, శిరీష సీనియర్‌క్రీడాకారులు యాదండ్ల నర్సయ్య, గోలేటి రాజేష్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణహిత-చేవెళ్లపై చిగురిస్తున్న ఆశలు

మంచిర్యాల,జనవరి 3 కాళేశ్వరం ఎత్తిపోతల పథకం కంటే తుమ్మిడిహెట్టి బ్యారేజీ ద్వారానే తక్కువ ఖర్చుతో గోదావరి జలాలను ఎత్తిపోయవచ్చని ముందు నుంచి కాంగ్రెస్ పార్టీ పేర్కొంటుంది. అందుకు అనుగుణంగా ఆ ప్రాజెక్టును నిర్మించేందుకు అడుగులు వేస్తోంది. ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగా ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలంలోని తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత నదిపై బ్యారేజీ నిర్మించేందుకు సన్నాహాలను ప్రారంభించింది. ఈ నేపథ్యంలో తుమ్మిడి హెట్టి ప్రాజెక్టు నిర్మించడం ద్వారా ఉమ్మడి జిల్లాను సస్యశ్యామలం చేయనున్నట్లు ఇటీవల పెద్దపల్లిలో జరిగిన బహిరంగ సభలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. దీంతో తుమ్మిడిహెట్టిపై ఆశలు చిగురిస్తున్నాయి. తుమ్మిడిహెట్టిపై కేంద్ర ప్రభుత్వ సంస్థ వ్యాప్కోస్ గతంలో చేసిన సర్వే ఫలితాలను పునః పరిశీలన చేయించే పనిలో రాష్ట్ర ప్రభుత్వం పడింది. ఆ ఫలితాల ఆధారంగా డీపీఆర్‌కు తుదిరూపు ఇచ్చి, అను మతుల కోసం కేంద్ర జలవనరుల సంఘం (సీడబ్ల్యూసీ)లో దాఖలు చేయనుంది. గతంలో తుమ్మిడి హెట్టి నుంచి ఎల్లంపల్లికి నీటిని తరలించాలని ప్రతిపా దించగా తాజాగా గ్రావిటీతో సుందిళ్ల బ్యారేజీకి నీటిని తరలించాలనే కొత్త ప్రతిపాదనను ప్రభుత్వం తెరమీదకి తెచ్చింది.

తుమ్మిడిహెట్టి బ్యారేజీ ప్రతిపాదిత ప్రాంతం నుంచి 71.5 కిలోమీటర్ల వరకు కాలువల నిర్మాణం కూడా గతంలోనే పూర్తయింది. ఇక బ్యారేజీ నిర్మాణమే తరు వాయి అనే పరిస్థితిలో అప్పటి బీఆర్‌ఎస్ ప్రభుత్వం హఠాత్తుగా ప్రాజెక్టును రద్దు చేసింది. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తున్నట్లు బ్యారేజీ నిర్మాణం జరిగితే తుమ్మిడిహెట్టి నుంచి నెన్నెల మండలం మైలారం గ్రామం వరకు 71.5 కిలోమీటర్ల దూరం మోటార్లు లేకుండా నీరు గ్రావిటీతో రానుంది. అక్కడ నుంచి తక్కువ సామర్థ్యం కలిగిన పంపుల ద్వారా ఎల్లంపల్లికి నీటిని తరలించవచ్చని గతంలో ప్రతిపాదించారు.

మహారాష్ట్ర అభ్యంతరాలతో....

ఉమ్మడి రాష్ట్రంలో తుమ్మిడిహెట్టి ప్రాజెక్టును 152 మీటర్ల ఎత్తుతో కట్టాలని ప్రతిపాదించగా ముంపు అధికంగా ఉంటుందనే మహారాష్ట్ర అభ్యంతరాలతో పక్కన పెట్టారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత 148 టీఎంసీ సామర్థ్యంతో ప్రాజెక్టను కడతామని అప్పటి మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్‌తో నాటి తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఒప్పందం చేసుకున్నారు. దీనికి మహారాష్ట్ర అంగీకారం తెలుపుతూ సంతకాలు చేసింది. కాళేశ్వరంతో పాటే తుమ్మిడిహెట్టిని కడతామని కేసీఆర్ ప్రకటించారు. తర్వాత తుమ్మిడిహెట్టి కాలగర్భంలో కలిసిపోయింది. వన్యప్రాణుల అభయారణ్యం, సాంకేతిక అంశాలు, నీటి లభ్యత లేదనే కారణాలతో ప్రాజెక్టును పక్కనబెట్టారు. తుమ్మిడిహెట్టి వద్ద 165 టీఎంసీల నీటి లభ్యత ఉందని ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన సర్వేలో తేల్చారు. గోదావరి, కృష్ణ, తదితర అన్ని నదుల్లో సహజంగా జూన్ నుంచి నవంబరు వరకే వరద ఉంటుంది. ప్రాణహితలో మాత్రం ఫిబ్రవరిలో కూడా 10 వేల క్యూసెక్కుల దాకా ప్రవాహం ఉంటుంది. దీంతో తుమ్మిడిహెట్టి వైపే కాంగ్రెస్ ప్రభుత్వం మొగ్గు చూపుతోంది. ఇదిలా ఉండగా కాళేశ్వరం ప్రాజెక్టుపై ఎన్డీఎస్‌ఏ తుది నివేదిక ఆధారంగా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై నిర్ణయం తీసుకోవాలని యోచి స్తోంది. ఆయా బ్యారేజీల పునరుద్ధరణ, వాటిలో ఎంత నీటిని నిల్వ చేయాలి..? ప్రాజెక్టుల నిర్వహణ, తదితర అంశాల్లో ఎన్డీఎస్‌ఏ సూచనలను పాటించాలని భావిస్తోంది.తుమ్మిడిహెట్టి నుంచి గ్రావిటీతో సుందిళ్ల బ్యారేజీలోకి నీటిని పంపించవచ్చని అధికారులు తాజాగా అభిప్రాయా నికి వచ్చారు. నెన్నెల మండలంలోని మైలారం వద్ద పంప్‌హౌస్ కట్టి ఎల్లంపల్లిలో నీటిని ఎత్తిపోయాలా..? లేక సుందిళ్లకు గ్రావిటీతో తరలించి, దాని పైనే ఉన్న ఎల్లంపల్లికి ఎత్తిపోయాలా..? అనే దానిపై అధికారులు మల్లగుల్లాలు పడుతున్నారు. మైలారం గ్రామం వద్ద తవ్విన కాల్వలు, పైప్‌లైన్ల ద్వారా నీటిని సహజ సిద్ధంగా ప్రవహించే జైపూర్‌లోని రసూల్‌పల్లె వాగులో కలపడం ద్వారా అక్కడి నుంచి గోదావరిలోకి గ్రావిటీ ద్వారా తరలించే సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నారు.



# విద్యార్థులు, మహిళలను వేధిస్తే కఠిన చర్యలు

## మంచిర్యాల జిల్లా షి టీమ్ జిల్లా మహిళ సాధికారక హబ్





మంచిర్యాల, జనవరి 03,(భారత శక్తి) విద్యార్థులు మహిళలు వేధిస్తే కఠిన చర్యలు తీసుకుంటూ మని, వారి అండగా ఉంటామని షీ టీం ఎస్ ఐ హైమా అన్నారు. పట్టణంలోని సినిమా వాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా షి టీమ్ ఎస్ ఐ వి.హైమ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న షీ టీమ్ దాని యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి, మానవ అక్రమ రవాణా,ఫోక్సో చట్టాల గురించి, బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి, ఈవ్ టిజింగ్, %ు-ూాఖీజు% అప్లికేషన్ తదితర అంశాల గురించి, సోషల్ మీడియా దాని యొక్క పరిణామాల గురించి, సైబర్ క్రైమ్స్ మరియు సైబర్ హెల్ప్ లైన్ నంబర్ 1930 గురించి, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజ రుగ్మతల గురించి సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి ,మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సోషల్ మీడియా వల్ల జరుగు నష్టాలు లాభాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకంగా షీ టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగింది అని మహిళలు,బాలబాలికలు, విద్యార్థిని విద్యార్థులకు రక్షణగా నిలుస్తూ సేవలు అందించడం జరుగుతుందని,తెలంగాణ రాష్ట్రంలో షీ టీమ్స్ ప్రత్యేక గుర్తింపు పొందిందని తెలిపారు. మహిళలు బాలికలు విద్యార్థినిలు షీటీమ్స్ సేవలు వినియోగించుకోవాలని ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని తెలిపారు.ఎవరైనా వేధించిన, రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేళనగా మాట్లాడిన, ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100 లేదా రామగుండం షీ టీమ్ నెంబర్ 6303923700 కు ఫిర్యాదు చేసినచో వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని అన్నారు.ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే షీ టీమ్ నెంబర్ కు తెలపాలని, షీ టీమ్ పోలీసులు ద్వారా విద్యాసంస్థల వద్ద,రద్దీ ప్రదేశాల్లో సివిల్ డ్రస్ లలో నిత్యం తిరుగుతూ నిఘా ఉంటుంది అని తెలిపారు. అలాగే ఈ కార్యక్రమం లో మహిళా సాధికారక హబ్ ఫైనాన్షియల్ లిటరసీ లిప్సీక , భేటీ బచావ్– భేటీ పడావ్ పథకం, పిసిపిఎన్ డీ టీ యాక్ట్ (గర్భస్థ శిశు వు లింగనిర్ధరణ చట్టం) లింగ వివక్షత మరియూ లింగ సమానత్వం. బాల్యవివాహాల నిరోధక చట్టం, , హెల్ప్ లైన్ నెంబర్ చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098, సీనియర్ సిటిజెన్ హెల్ప్ లైన్ నంబర్ 14567, ఫోక్సో ఆక్ట్, నేషనల్ ఎమర్జెన్సీ నెంబర్ 112, సుకన్య సమృదియోజనా,మిషన్ వాత్సల్య, ఆడ పిల్లల ప్రాముఖ్యత గురించి , మహిళా సాధికారత,మొదలగు హెల్ప్ లైన్ నెంబర్లను వివరించారు ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా షి టీమ్ సిబ్బంది కానిస్టేబుళు శ్రావణ్ కుమార్, మహిళా కానిస్టేబుల్ జ్యోతి, పాఠశాల ఉపాధ్యాయ ఉపాధ్యాయులు , , సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్లకు ఇరువైపులా భారీగా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించిన మాజీ సర్పంచ్ భోగాల మోహన్ రెడ్డి



నూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) జనవరి 03:సూర్యాపేట జిల్లా మేళ్లచెర్వు మండలం లోని మాధవరం నుండి మేళ్లచెర్వు వెళ్ళే రోడ్డు కు ఇరువైపులా సర్కార్ చెట్లు భారీగా పెరిగి వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతుండడంతో రాత్రి సమయంలో మేళ్లచెర్వు వెళ్లాలంటే గ్రామ ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతుండడంతో మాజీ సర్పంచి భోగాల మోహన్ రెడ్డి స్వయంగా జెసిబి ని పిలిపించి రోడ్డు ఇరువైపులా పిచ్చిచెట్లను శుభ్రం చేయించారు.ఇట్టి కార్యక్రమం లో మాజీ సర్పంచ్ సొసైటి డైరెక్టర్ మల్ రెడ్డి నర్సింహారెడ్డి సురే బాలకృష్ణ మట్టరెడ్డి వెంకయ్య చిన్న శ్రీను టిప్పర్ ఆదినారాయణ బీ అరవింద్ వేణు కిల్ల వెంకయ్య సన్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఓల్డ్ ఏజ్ హోమ్ ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలి : జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్


(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, జనవరి 03: ఓల్డ్ ఏజ్ హోమ్ ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం స్థానికంగా ఓల్డ్ ఏజ్ హోమ్ నూతనముగా నిర్మించిన భవనాన్ని కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ఓల్డ్ ఏజ్ హోమ్ నిర్మాణ పనులు పూర్తయినందున ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలని సూచించారు. నీటి సరఫరాకు పైప్ లైన్ బోరు నుండి వేయాలని ఇంజనీరింగ్ అధికారులకు తెలిపారు.





భవనం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ రాజన్న, మున్సిపల్ కమీషనర్ స్పందన, పంచాయతీ రాజ్ ఈఈ దుర్గా ప్రసాద్, మిషన్ భగీరథ ఈ ఈ రమేష్, సిడిపీఓ రోఛిష్మ, తహసీల్దార్ జనార్దన్, ఇతర ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# భవానీపేట్ గ్రామంలోని గాయిత్రి అగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్







(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, జనవరి 03: సి.ఎం.ఆర్. సరఫరా వేగవంతం చేయాలనీ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు.

శుక్రవారం పాల్వంచ మండలం భవానీపేట్ గ్రామంలోని గాయిత్రి అగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లును కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సి.ఎం.ఆర్. సరఫరా త్వరితగతిన చేయాలని అన్నారు. ప్రభుత్వం కేటాయించిన ధాన్యం, సరఫరా చేయాల్సిన బియ్యం వివరాలను పౌరసరఫరాల అధికారులను అడిగి తెలుసుకున్నారు.

రైస్ మిల్లును శుభ్రంగా ఉంచాలని మిల్లు యజమానికి తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాజేందర్, జిల్లా పౌరసరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు, తహసీల్దార్ లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# -క్రీడా మైదానంలో కాంపౌండ్ వాల్, ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలి.

## ఎమ్మెల్యే పాయంకు వినతిపత్రం అందించిన వాకర్స్ కమిటీ



మణుగూరు, జనవరి 03 (భారతశక్తి): పట్టణంలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ క్రీడా మైదానంలో కాంపౌండ్ వాల్, ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని నేతాజీ సుభాష్ చంద్రబోస్ క్రీడా మైదానం వాకర్స్ కమిటీ వారు శుక్రవారం పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వాకర్స్ మాట్లాడుతూ క్రీడా మైదానంలో కాంపౌండ్ వాల్, ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తే ఈ ప్రాంత ప్రజల ఆరోగ్యాన్ని, జీవన శైలిని మెరుగుపరచడమే లక్ష్యంగా రూపొందించ బడుతోందన్నారు. ఉదయం, సాయంత్రం గ్రౌండ్లో నడకకు వచ్చే వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. స్నేహ శీలి క్రీడలు ఆడుతూ, ఆర్మీ, పోలీస్ సెలెక్షన్ కోసం నిరుద్యోగ యువత ప్రతీ నిత్యం గ్రౌండ్లో నిత్య సాధన చేస్తున్నారని వారు తెలిపారు. చుట్టూ కాంపౌండ్ వాల్ లేక అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారి గ్రౌండ్ అంతా బీరు, మందు బాటిళ్లతో నిండి పోతుందన్నారు. కాంపౌండ్ వాల్ నిర్మాణం చేస్తే మైదానానికి భద్రత, పర్యావరణాన్ని కాపాడడం, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా నిరోధించేందుకు ఉపయోగ పడుతుందన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో అన్ని వయసుల వారికి అందుబాటులో ఉండే జిమ్ పరికరాలు అన్ని వయస్సుల వారికి వ్యాయామం చేయడానికి, శరీర ధృఢత్వానికి, మానసిక ఒత్తిడిని తగ్గించుకోవడం, ప్రశాంతత, ఆరోగ్య పరిరక్షణ, ప్రజల మధ్య సామాజిక సంబంధాలను మెరుగు పరిచి సమాజ బంధాన్ని బలపరిస్తుందని తెలియజేశారు.


వాకర్స్ కమిటీ వారు విన్నపాలు విన్నవించగానే ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సానుకూలంగా స్పందించి త్వరలోనే కాంపౌండ్ వాల్, ఓపెన్ జిమ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినందుకు వాకర్స్ కమిటీ వారి తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హీరో షోరూం వి. భాస్కర్ రెడ్డి, సామ శ్రీనివాస రెడ్డి, రావులపల్లి రామమూర్తి, వడ్డాణం రమేష్, జొన్నలగడ్డ వెంకటేశ్వరరావు, దొబ్బల శేషగిరిరావు, అశోక్ రెడ్డి, శంకర్ రెడ్డి, కురిమెల్ల శ్రీనివాస్, కనుకు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో ఘనంగా సావిత్రి బాయి పూలే జన్మదిన వేడుకలు

(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, జనవరి 03: సావిత్రి బాయి జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సావిత్రి బాయి పూలే జన్మదినం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం జనవరి 3 న మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా అధికారికంగా కార్యక్రమాన్ని నిర్వహించాలని ఉత్తర్వులు జారీచేసింది శుక్రవారం రోజున కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహిళా దినోత్సవాన్ని జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళల కోసం సావిత్రి బాయి ఎన్నో కార్యక్రమాలు నిర్వహించి మహిళలకు విద్యాబోధన చేయడం జరిగిందని తెలిపారు. తన భర్త జ్యోతిరావు పూలే సహకారంతో పాఠశాలలు ఏర్పాటు చేసి మహిళలకు విద్యాబోధన అందించడం జరిగిందని తెలిపారు. సావిత్రి బాయి నినాదర్శంగా తీసుకోవాలని అన్నారు. మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా సావిత్రి బాయి పనిచేశారని తెలిపారు. వెనుకబడిన తరగతుల కోసం ఆమె ఎంతో కృషి చేశారని వివరించారు. అదనపు కలెక్టర్ వి.విక్టర్ మాట్లాడుతూ,సామాజిక సేవా కార్యక్రమాలను సావిత్రి బాయి నిర్వహించారని, పెద వర్గాలవారికి విద్యను అందించిన వ్యక్తి అని అన్నారు. అనంతరం విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ, మహిళా ఉపాధ్యాయురాళ్లను శాలువాలతో సత్కరించారు. ఈ











కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా విద్య శాఖాధికారి రాజు, వివిధ సంఘాల ప్రతినిధులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక ఉద్యమకారిణి సావిత్రి బాయిపులే

కరీంనగర్ ప్రతినిధి, జనవరి 3(భారత శక్తి):మహిళల కోసం నిరంతరం పాటుపడిన చైతన్య మూర్తి, సమాజంలో రుగ్మతలు రూపుమాపడానికి విశేష కృషి చేసిన సామాజిక ఉద్యమ కారిణే సావిత్రీబాయి పులే అని బి ఆర్ ఎస్ నాయకులు కొనియాడారు.. శుక్రవారం నగరంలోని రేకుర్తి లోగల శాతవాహన యూనివర్సిటీ వద్ద సావిత్రి బాయిపులే జయంతి నీ పురస్కరించుకొని బి ఆర్ ఎస్ 37, 55 డివిజన్ ల యూత్ అధ్యక్షులు కిరణ్ కుమార్ గౌడ్, చేతి చంద్రశేఖర ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు...ముందుగా పులే విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్, కార్పొరేటర్లు ఎదుల్ల రాజశేఖర్, నాంపల్లి శ్రీనివాస్, గుగ్గిళ్ళ శ్రీనివాస్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి గంగాధర చందు, నాయకులు అనుమల్ల ఉమశంకర్ లు పాల్గొన్నారు.



# టీఎన్జీవోస్ వాల్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

## -ఉద్యోగులను అభినందించిన కలెక్టర్ పమేలా సత్పతీ

కరీంనగర్ ప్రతినిధి, జనవరి 3(భారత శక్తి):టీఎన్జీవోల జిల్లా సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన 2025వ సంవత్సరపు గోడ క్యాలెండర్ ను అలాగే, అర్బన్, రూరల్ కమిటీల టేబుల్ క్యాలెండర్లను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆవిష్కరించారు...శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని ఆడిటోరియంలో ఎంప్లాయిస్ జెఏసి జిల్లా చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి లక్ష్మినరసింహారావు,టిజీఓ అధ్యక్షుడు మడిపల్లి కాళి చరణ్ గౌడ్, కార్యదర్శి అరవింద రెడ్డి ఉద్యోగులతో కలిసి జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు..ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర , భాగస్వామ్యం ముఖ్యమన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు ఎప్పటికపుడు సమాచారాన్ని అందజేయడంలో ఉద్యోగుల కృషి అనిర్వచనీయమనీ గుర్తుచేశారు. ఈ వేడుకకు హాజరైన ప్రతి సభ్యుడిని జిల్లా కలెక్టర్ కు పేరు పేరుతో దారం శ్రీనివాస్ రెడ్డి పరిచయం చేశారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ కు విస్తృతమైన అధికారాలు ఉన్నప్పటికీ, అల ప్రదర్శించకుండా మమకారంతో ఉద్యోగులను ప్రోత్సహిస్తూ చిరు ఉద్యోగులనే చిన్న చూపు లేకుండా అభిమానాన్ని ప్రదర్శించడం సంతోషదాయకమన్నారు. సంక్షేమ ఫలాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నారని ఉద్యోగుల సమస్యలు, ప్రజల సమస్యలు ఏవైనా చిరునవ్వుతో చిటికెలో పరిష్కరించగల సామర్థ్యం ఉన్న స్థితప్రజ్ఞురాలనీ కొనియాడారు. జిల్లా కలెక్టర్ కు ఆమె చిత్రపటాన్ని బహుకరించి ఉద్యోగులకున్న అభిమానాన్ని చాటుకున్నామన్నారని చెప్పారు.. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయి, లక్ష్మీ కిరణ్, ఆర్డీఓ మహేష్ కుమార్, ఆర్ అండ్ బి ఎస్సీ బి. లక్ష్మణ్ కుమార్, జిల్లా సంఘం కార్యదర్శి సంగెం లక్ష్మణరావు టీజీఓ అధ్యక్ష్య కార్యదర్శులు మడిపల్లి కాళీ చరణ్ గౌడ్, అరవింద్ రెడ్డి, నాయకులు లక్ష్మీనరసింహారావు, గడ్డం సుధాకర్, ప్రభాకర్ రెడ్డి, సర్దార్ హర్మేందర్ సింగ్, రవీందర్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, మారుపాక రాజేష్ భరద్వాజ్, వెలిచాల సుమంతరావు, వాస్తవిగౌడ్, శ్రీనివాస్ రెడ్డి, పోలు కిషన్, కోట రామస్వామి, శంకర్, శారద, శైలజ, సునీత, రాధిక, హరిప్రియ, లత, రమేష్ గౌడ్, మన్మిత్ సింగ్ అక్బర్ పత్తేం శ్రీనివాస్, తిరుమల్ రావులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి జూడో పోటీల్లో మానేరు విద్యార్థులకు పథకాలు

## -అభినందించిన చైర్మన్ కడారి

కరీంనగర్ ప్రతినిధి, జనవరి 3(భారత శక్తి):కరీంనగర్ లోని ప్రాంతీయ క్రీడా పాఠశాలలో ఇటీవల జరిగిన 9వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్స్, కేడెట్ బాలబాలికల జూడో చాంపియన్ షిప్ పోటీల్లో కరీంనగర్ లోని మానేరు విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు పతకాలు సాధించినట్లు విద్యాసంస్థల పిఈటీ సిలివేరి మహేందర్ తెలిపారు. సబ్ జూనియర్ బాలికల విభాగంలో 57కేజీల లోపు కేటగిరిలో బింగి మన్విత, 60 కేజీలలోపు విభాగంలో నిషిత్ రెడ్డిలు అద్వితీయ ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించినట్లు పేర్కొన్నారు. అదే విధంగా కేడెట్ విభాగంలో 81 కేజీల లోపు కేటగిరిలో అమన్ రెడ్డి రజత పతకం సాధించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులను విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి అభినందించారు. జాతీయ స్థాయి పోటీల్లో సత్తా చాటి పతకాలు సాధించాలని సూచించారు. విద్యార్థులను విద్యాసంస్థల డైరెక్టర్ కడారి సునీతా రెడ్డి, ప్రిన్సిపల్ సరితారెడ్డి, పీఈటీలు సిలివేరి మహేందర్, జహేద, శిరీష, తిరుపతి, స్వామిలతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు అభినందించారు.




# 350 మంది నిరుద్యగులకు ఉచిత టెట్ కోచింగ్

## నెల రోజులపాటు ఉచిత కోచింగ్, స్టడీ మెటీరియల్ పంపిణీ

## చేయూతనిస్తున్న అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి



కరీంనగర్ ప్రతినిధి, జనవరి3(భారత శక్తి):వివిఎన్ఆర్ క్లాసెస్ ఆధ్వర్యంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న 350 మందికి బిఈడ్, డీ ఈడ్ అభ్యర్థులకు ఉచిత టెట్ కోచింగ్ అందజేసినట్టు పట్టభద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేంద్రరెడ్డి స్పష్టం చేశారు. గురువారం నగరంలోని టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ లో ఉచిత కోచింగ్ ముగింపు సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడారు ఈ సందర్భంగా పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు బాసటగా నిలిచేందుకు వివిఎన్ఆర్ క్లాసెస్ ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ నిర్వహించమని వెల్లడించారు ..

డిసెంబర్ 04 నుండి 30 రోజుల పాటు ఈ ఉచిత తరగతులకు ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్ మెదక్, అదిలాబాద్ జిల్లాల వారు పెద్ద ఎత్తున నిరుద్యోగ యువత హాజరై ఉచిత క్లాసులను సద్వినియోగం చేసుకున్నారని వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, నాయకులు కోట రామస్వామి, హార్మిందర్ సింగ్ లు పాల్గొన్నారు.

# డైరీ అక్రమాలపై ఆందోళన చేస్తాం

## స్థానిక ఎన్నికల్లో సిపిఐ ఓటరు పోరుకు సిద్ధం

## పార్టీ జిల్లా కార్యదర్శి మర్రి




కరీంనగర్ ప్రతినిధి, జనవరి 3(భారత శక్తి):కరీంనగర్ డైరీ వ్యర్థ పదార్థాల వల్ల ప్రజల ప్రాణాలు హరిస్తున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారని, అందుకోసం వారి అక్రమాలపై ఆందోళన చేస్తామని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ ఒంటరి పోరుకు సిద్ధపడుతోందని పార్టీ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి స్పష్టం చేశారు. బద్దం ఎల్లారెడ్డి భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పైవిధంగా మాట్లాడారు. నగరంలోని పద్మనగర లోని పాల డైరీ వ్యర్థ పదార్థాల కారణంగా ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారని ఆరోపించారు. డైరీలో సామర్థ్యం ఉన్న యంత్రులు లేకపోవడంతో వ్యర్థాలు బయటకు వస్తూ భూగర్భ జలాల్లో కలిసిపోవడంతో ప్రజలు, గర్భిణీ స్త్రీలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యర్థ పదార్థాలతో పుట్టే పిల్లలు పుట్టుకతోనే వికలాంగులుగా మారే ప్రమాదం ఉందన్నారు. డైరీ కేపాసిటీకి మించి పాలు తయారు చేస్తుండటంతో ఈ వ్యర్థ పద్ధర్తాలు బయటి మురికి కలువల్లోకి వస్తున్నాయని ఆరోపించారు. వెంటనే జిల్లా కలెక్టర్ ను కలిసి డైర్ని పర్యవేక్షించి, చర్యలు తీసుకోవాలని కోరడం జరుగుతుందని చెప్పారు. లేని పక్షంలో ప్రజల ప్రాణాలు కాపాడటానికై సిపిఐ ఉద్యమాలు చేపట్టానికి సిద్ధపడుతుందని హెచ్చరించారు. గతంలో గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్నపుడు డైరికి తక్కువగా టాక్స్ వేసే వరని, ప్రస్తుతం నగర పాలక సంస్థ పరిధిలో ఉందని, డైరీపై ఎంత టాక్స్ వేస్తున్నారో, ఎంత పెరిగిందో , ఎంత చెల్లించారో మేయర్, కమిషనర్ , అధికారులు ప్రజలకు బహిర్గతం చేయాలనీ వెంకటస్వామి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంతో నేటికీ సిపిఐ స్నేహపూర్వకంగా ఉందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ పార్టీకి బలమున్న చోట పోటీ చేయడానికి సిద్ధమవుతామను స్పష్టం చేశారు. సిపిఐ 100ఎండ్లలోకి అడుగిడిన నేపథ్యంలో గ్రామ స్థాయిలో పార్టీని బలోపేతం చేసుకుంటూనే ఒంటరిగా నైన పోటీ చేస్తామన్నారు. సివిల్ సప్లై హమాలీ కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్న వారిని ప్రభుత్వం విచ్ఛిన్నం చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేయడాన్ని విరమించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కొయ్యాడ సృజన్ కుమార్ , నాయకులు కసిరెడ్డి సురేందర్ రెడ్డి, టేకుమల్ల సమ్మయ్య, పైడిపల్లి రాజు, కంది రవీందర్ రెడ్డి, బోనగిరి మహేందర్ లు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం చెక్కును అందజేసిన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

భారతశక్తి ప్రతినిధి, హనుమకొండ,గీసుగొండ మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త దౌడు బాబు ప్రమాదవశాత్తు ఇటీవల మరణించగా అయన భార్య శారదకి కేసిఆర్ ప్రవేశ పెట్టిన పార్టీ సభ్యత్వం 2 లక్షల రూపాయల భీమా చెక్కును పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి శుక్రవారం హనుమకొండలోని ఆయన నివాసంలో అందజేశారు.

ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ దేశంలో ఏ రాజకీయ పార్టీ కూడా కార్యకర్తలకు భీమా సదుపాయం కల్పించలేదని అన్నారు.మొదటగా బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం పొందిన ప్రతి కార్యకర్తకు భీమా సదుపాయం కల్పించడం జరిగిందన్నారు.పార్టీ కోసం కష్టపడే కార్యకర్త అకాల మరణం చెందితే వారి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించాలనే సదుద్దేశంతో కేసీఆర్ భీమా సదుపాయం ప్రవేశ పెట్టారని తెలిపారు.అదేవిధంగా పార్టీ పటిష్టత కోసం కృషిచేస్తున్న ప్రతి కార్యకర్తను కంటికిరెప్పలా కాపాడుకుంటానని,వారికి అండగా ఎల్లపుడు ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు పోలీస్ ధర్మారావు,చల్లా వేణుగోపాల్ రెడ్డి,పుంద్రు జైపాల్ రెడ్డి,గుర్రం రఘు,బోడకుంట్ల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



# అల్ఫోర్స్ లో ఘనంగా సావిత్రిబాయి పూలె జయంతి వేడుకలు

కరీంనగర్ ప్రతినిధి, జనవరి 3(భారత శక్తి):మహిళా విద్యకు ఆరాధ్య దైవం, ప్రపంచ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందిన గొప్ప మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని అల్ఫోర్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి కొనియాడారు. శుక్రవారం కొత్తపల్లి పట్టణంలోని ఇ-టెక్నో పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతోత్సవాన్ని పురస్కరించుకొని వేడుకల్లో భాగంగా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారతదేశంలో విశిష్ట గుర్తింపు పొందిన ఒక గొప్ప మహిళ నేతని,నేడు ప్రపంచ స్థాయిలో మన భారతదేశ వనితలు రాణిస్తున్న దానికి ప్రధాన కారణం ఆమె అన్నారు. సావిత్రబయ పూలే కేవలం విద్యా రంగంలోనే కాకుండా తనదైన శైలిలో వివిధ రచనల ద్వారా, కవితల ద్వారా ప్రపంచం దృష్టి మల్లింప చేసి స్త్రీ జాతిని జాగృతం చేసిన గొప్ప మహిళ సావిత్రిబాయి అని తెలిపారు.పూలే భారత దేశంలో మహిళా ఉపాధ్యాయురాలిగా విశిష్ట సేవను అందించి చరగని ముద్ర వేసుకున్నటువంటి ఉపాధ్యాయురాలు అని కొనియాడారు. గ్రామాలలో పర్యటించి మహిళలను జాగృతం చేయడమే కాకుండా స్త్రీ విద్య కోరకు కృషిచేసి పలు పాఠశాలలను స్థాపించి ప్రత్యేకత చాటుకున్నారని గుర్తుచేశారు. ఆమె ఆశయ సాధనకై ప్రతి ఒక్కరు కృషి చేసి ఘన నివాళి అర్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# కలెక్టరేట్ లో సావిత్రిబాయి పూలే జయంతి

హనుమకొండ ప్రతినిధి(భారత శక్తి)జనవరి3:దేశంలోనే మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. హనుమకొండ కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ఈ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరావగా, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, తదితరులు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

రాష్ట్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించిన నేపథ్యంలో హనుమకొండ జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన మహిళా ఉపాధ్యాయులను శాలువాలు, జ్ఞాపికలతో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కలెక్టర్ తదితరులు ఘనంగా సన్మానించారు.



ఈ కార్యక్రమంలో కుడా ఛైర్మన్ ఇనగల వెంకట్రాంరెడ్డి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, డీఈవో వాసంతి, మహిళా ఉపాధ్యాయులు, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఆత్మహత్యాయత్నం చేసిన ఊదరి గోపి

## దొంగతనం కేసులో రెండు మూడు నెలల నుండి టార్చర్ చేస్తున్నారని తెలిపిన బాధితుడు

## బలవంతంగా ఆసుపత్రికి తరలించిన పోలీసులు

## పరిస్థితి విషమంగా మారి సూర్యాపేట జిల్లా ఆసుపత్రికి తరలింపు

## దళితులపై అక్రమ కేసులు నమోదు చేయడం దుర్మార్గమని దళిత సంఘాల మండిపాటు





సూర్యాపేట జిల్లా బ్యూరో(భారత శక్తి) జనవరి 03:సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మున్సిపల్ పరిధిలోని రామస్వామి గట్టు వద్ద రైతు వేదికలో కంప్యూటర్ సామాగ్రి దొంగతనం జరిగిందని ఏవో స్వర్ణ హుజూర్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. విచారణలో భాగంగా రైతు వేదికలో స్వీపర్ గా పనిచేస్తున్న ఊదరి పార్వతమ్మ కుమారుడు గోపిని పిలిచి గత రెండు నెలలుగా విచారణ చేపట్టారు. రైతు వేదికకు రెండు తాళాలు ఉండటంతో ఒక తాళపు చెవి పార్వతమ్మ వద్ద మరో తాళపు చెవి ఏఈఓ ప్రణవ్ వద్ద ఉండడంతో ఉదరి గోపిని విచారించిన పోలీసులు ఏఈఓ ప్రణవ్ ను విచారణ చేయలేదని ఏఈఓ ప్రణవ్ వద్ద కూడ మరో తాళపు చెవి ఉందని చెప్పినా పట్టించుకోని పోలీసులు తూతూ మత్రంగా ప్రణవ్ ను విచారించి పంపించడం జరిగిందని పార్వతమ్మ తెలిపారు. తనను తన కుమారుడిని గురువారం పోలీస్ స్టేషన్ లో రాత్రి 9 గంటల వరకు ఉంచి పంపించారని శుక్రవారం పోలీసుల పిలుపుమేరకు పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఊదరి గోపి తనతోపాటు గన్నేరు పప్పు తెచ్చుకుని పోలీస్ స్టేషన్ లోనే ఆత్మహత్యాయత్నానికి పాల్పడడంతో హుటాహుటిన పోలీసులు బలవంతంగానే హాస్పిటల్ తరలించారు. పోలీసులు చిత్రహింసలకు గురి చేస్తున్నారని తాను చేయని తప్పును తనపై రుద్ది రెండు నెలలగా విచారణ పేరుతో పోలీస్ స్టేషన్ చుట్టూ తిప్పుతూ తనపై చేయి చేసుకుంటూ హింసిస్తున్నారని చిత్ర హింసలు తట్టుకోలేక ఆత్మహత్య ప్రయత్నం చెయడం జరిగిందని తాను చేయని తప్పుకు తనపై తప్పుడు కేసు నమోదు చేశారని అన్నాడు. తాను చనిపోతానని బాధితుడు గోపి వైద్యం చేయించుకునేందుకు నిరాకరించడంతో స్థానిక మీడియా ప్రతినిధులు అండగా ఉంటామని సర్ది చెప్పి వైద్యం చేయించడంతో హుజూర్ నగర్ ఏరియా హాస్పిటల్ నందు ప్రాథమిక చికిత్స చేయడం జరిగింది. పరిస్థితి విషమంగా ఉండడంతో ఏరియా ఆసుపత్రి నుండి గోపిని సూర్యాపేట జిల్లా ఆసుపత్రికి తరలించారు.

::అక్రమ కేసు బనాయించారన్న బాధతోనే ఆత్మహత్యా ప్రయత్నం ::

తనను తన కుమారున్ని చిత్రహింసలు పెడుతూ మహిళా కానిస్టేబుల్ తో తనను కొట్టించారని తన కుమారుడు గోపిని సోమ గాని శ్రీనివాస్ గౌడ్ అలియాస్ బాహుబలి శీను అనే కానిస్టేబుల్ చేత కొట్టించారని తెలిపారు. రోజువారి కూలి పని చేసే తమకు పోలీస్ స్టేషన్ చుట్టూ తిప్పుతూ ఉంటే రోజు గడిచే పరిస్థితి లేదని తన కుమారుడు పై అక్రమ కేసు బనాయించారన్న బాధతోనే ఆత్మహత్యా ప్రయత్నానికి పూనుకున్నాడని పార్వతమ్మ తెలిపారు.

::దళితులపై అక్రమ కేసులు నమోదు చేయడం దుర్మార్గం దగ్గుపాటి బాబురావు::

దళితులపై అక్రమ కేసులు నమోదు చేయడం దుర్మార్గమని దగ్గుపాటి బాబురావు అన్నారు. దొంగతనం కేసులో గత రెండు నెలలుగా దళితుడైన గోపిని ఇబ్బందులు పెడుతున్నారని ఉద్యోగస్తుడిని వదిలేసి దళితున్ని ఇరికించాలని చూస్తున్నారని, ఆత్మహత్యా ప్రయత్నం చేసిన గోపి కి ఏమైనా జరిగితే పోలీస్ శాఖ బాధ్యత వహించాలన్నారు. గత మూడేళ్లుగా హుజూర్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఎలాంటి బదిలీలు లేని పోలీస్ కానిస్టేబుల్స్ స్థానికంగా పాతుకొని పోయి తమ ఇష్టం వచ్చినట్టు ప్రవర్తిస్తూ బాధితులను ఇష్టం వచ్చినట్లుగా తిడుతూ, భయభ్రాంతులకు గురిచేస్తున్నారని వారిపై జిల్లా ఎస్పీ విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలన్నారు.

# -జిల్లాలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విస్తృత పర్యటన.

## -రెండు కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ ను ప్రారంభించిన మంత్రి పొంగులేటి





భద్రాద్రి కొత్తగూడెం, జనవరి 03 (భారతశక్తి): మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా పర్యటన సందర్భంగా సుజాతనగర్ మండలంలోని వేపలగడ్డ గ్రామం నుండి బృందావనం వరకు ఆర్%అ%బి నిధులతో రూ.2 కోట్ల వ్యయంతో మూడు కిలోమీటర్ల వరకు ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ ను ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడం లో ముందు ఉందని అన్నారు. ఏజెన్సీ ప్రాంతమైన కొత్తగూడెం నియోజకవర్గం అభివృద్ధి లో వెనుకబడి ఉందని అన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నిలుపుతామని తెలిపారు. కొత్తగూడెం శ్రీ రామచంద్ర కళాశాలలో సావిత్రిబాయి పూలే జన్మదినం సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం జనవరి మూడో తారీఖున రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం గా ప్రకటించడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అమ్మ ఆదర్శ పాఠశాలల పథకం లో భాగంగా రూ.657 కోట్ల ఖర్చుతో అన్ని పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పించామని తెలిపారు. గత ప్రభుత్వం హాస్టల్ పిల్లలకు ఇవ్వని మౌలిక వసతులు మా ప్రభుత్వంలో ఇందిరమ్మ రాజ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని హాస్టల్స్ లో 200 శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచడం జరిగిందన్నారు. జిల్లా లో రామవరం ప్రాంతంలో ఎయిర్పోర్ట్ ఏర్పాటు కోసం కృషి చేస్తాను, అందుకోసం కొత్తగూడెం రుద్రంపూర్ ప్రాంతంలోని సింగరేణి, అటవీ, ప్రవేట్ భూములను ఏర్పాటు చేసుకొని రాబోవు ఆరు నెలల్లో కొత్తగూడెంలో ఎయిర్ పోర్ట్ ఏర్పాటు చేస్తామన్నారు. సింగరేణి కొత్తగూడెం ప్రాంతంలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తాన్నారు. కొత్తగూడెంలో ఇండోర్ స్పోర్ట్స్ స్టేడియం కోసం కృషి చేస్తామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ రాజ్యం సాధించుకొని ప్రతి ఆడబిడ్డకు న్యాయం జరగాలనే ఉద్దేశంతో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు పెద్దపీట ఏయాలనే ఉద్దేశంతో రాష్ట్ర వ్యాప్తంగా అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మౌలిక వసతులను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం ప్రభుత్వ హాస్టల్లో చదువుకున్న పేద విద్యార్థులకు కనీసం భోజనం పెట్టలేని పరిస్థితి. ఈనాడు ఇందిరమ్మ రాజ్యంలో కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు.

జిల్లాలో పర్యాటక రంగం అభివృద్ధికి కలెక్టర్ ప్రత్యేక చొరవలి

జిల్లాలో విస్తృతంగా పర్యాటక రంగం అభివృద్ధి చేయాలనే ప్రత్యేక ఆలోచనతో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ చొరవతో ఈ ఏరు పండగను రూపొందించడం జరిగిందన్నారు. ఈ పండుగను జనవరి 9న వైకుంఠ ఏకాదశి శుభదినం సందర్భంగా ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం ప్రారంభం సందర్భంగా నిర్వహిస్తున్నారు. ఏరు అనేది ఈ జిల్లాలో మాట్లాడే గిరిజన భాషలో "నీరు" అని అర్థం. ఈ పేరు గోదావరి నది ఘాట్ల చుట్టూ నిర్వహించే వేడుకలను ప్రతిబింబించేందుకు ఎంపిక చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆలోచనలో భాగంగా, ఈ పండుగ భద్రాచలం కొత్తగూడెం జిల్లాలోని భద్రాచలం ఆలయం, గోదావరి నది బోటింగ్, కనకగిరి శిఖరం, గిరిజన గ్రామ అనుభవం, కిన్నెరసాని డ్యామ్, జింకల పార్కు వంటి పర్యాటక ప్రదేశాలపై దృష్టిని సారించేందుకు ప్రత్యేకంగా ఉంటుందన్నారు. అనంతరం పాల్వంచ మండలం రెడ్డిగూడెం గ్రామంలో రూ.1 కోటి 70లక్షలతో హై లెవెల్ బ్రిడ్జి కు మంత్రి శంకుస్థాపన చేశారు. పాల్వంచ బైపాస్ రోడ్డుకు కొరకు ప్రత్యేకంగా నిధులు కేటాయించి సీతారాంపట్నం నుండి పాండురంగాపురం గ్రామం వరకు రూ.10 కోట్ల వ్యయం తో పాండురంగాపురం బ్రిడ్జి వద్ద మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ,ఐటీడీఏ పీవో రాహుల్, ఇతర శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలు



మందమర్రి,జనవరి 3(భారత శక్తి):జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రోజున అంబేద్కర్ చౌరస్తా వద్ద సావిత్రి భాయిలే 194వ జయంతి ఘనంగా నిర్వహించారు. కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి మాల వేసి, కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కమిటీ అధ్యక్షుడు నకినాల శంకర్. మందమర్రి పట్టణ గౌరవాధ్యక్షుడు పోలు శ్రీనివాస్ లు మాట్లాడుతూ సావిత్రిబా పూలే భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి. ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసినారన్నారు. జ్యోతీరావ్ పూలే భార్య యాగు సావిత్రిభాయిలే కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె, తన భర్తతో కలిసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించింది. కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారు. నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేసింది. సమాజంలోని కులతత్వం, పురుషాధిక్య ధోరణులు కలిగిన చాలామంది మేధావులందరికీ కూడా ఆమె కేవలం జ్యోతిరావు పూలే భార్యగా మాత్రమే తెలుసు. కానీ ఆమె ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు.

పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ గౌరవ అధ్యక్షులు పోలు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బత్తుల సతీష్ బాబు, కోశాధికారి కాదలి శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి, నేరెళ్ల వెంకటేష్, పట్టణ ముఖ్య సలహాదారుడు రామసాని శేఖర్, మందమర్రి మండల అధ్యక్షుడు కుదిరె అంజయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ బెర వేణుగోపాలరావు, వైస్ ప్రెసిడెంట్ దేవలపల్లి ప్రభాకర్, ఎదులాపురం రాజు, పోలు సంపత్, గాండ్ల సంజీవ్, మాదగోని శంకర్, కుమార్, కొక్కుల సారంగపాణి, గట్ల సారంగపాణి, స్వచ్ఛంద సేవా అధ్యక్షులు ఇబ్రహీం, సామాజిక కవి రచయిత సుందిళ్ల రాజయ్య రమేష్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# డబ్ల్యూజేఐ గ్రేటర్ వరంగల్ కన్వీనర్ గా పులి శరత్ కుమార్





హనుమకొండ ప్రతినిధి, జనవరి 3 (భారత శక్తి):భారతీయ మజ్దూర్ సంఘ్ అనుబంధ వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా ( తెలంగాణ) గ్రేటర్ వరంగల్ కన్వీనర్ గా దక్కన్ క్రానికల్ స్టాఫ్ రిపోర్టర్ డాక్టర్ పులి శరత్ కుమార్ నియమితులయ్యారు. శరత్ కుమార్ కన్వీనర్ గా, సీనియర్ పాత్రికేయులు నారా సుబ్రహ్మణ్యేశ్వర రావు ( ది పయనీర్ ), డాక్టర్ సిరికొండ భాస్కర్ రావు ( కే న్యూస్ ), యాంసాని శ్రీనివాస్ ( ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు), వంగ రమేష్, సదానందం ( ఏకశిల ) గ్రేటర్ వరంగల్ పరిధిలో యూనియన్ సంస్థ గత వ్యవహారాలను పర్యవేక్షిస్తారని డబ్ల్యూజేఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు రాజా ప్రతాప్, రావి కంటి శ్రీనివాస్ ప్రకటించారు.గ్రేటర్ వరంగల్ తో పాటు ములుగు, భూపాలపల్లి, జనగాం జిల్లా కేంద్రాలలో యూనియన్ బలోపేతం, సభ్యత్వ నమోదు,నూతన కమిటీల ఎంపిక బాధ్యతను వీరిపై ఉంచినట్టు చెప్పారు.గ్రేటర్ వరంగల్ పరిధిలోని సీనియర్ పాత్రికేయులు మార్పు కోసం వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియాలో చేరడాన్ని యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్, కార్యదర్శి శివనాద్రి ప్రమోద్ కుమార్ స్వాగతించారు. నూతన బాధ్యతలు స్వీకరించిన జర్నలిస్టు మిత్రులకు అభినందనలు తెలిపారు.

# పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా నూతన సంవత్సర సంబురాలు



హనుమకొండ ప్రతినిధి(భారత శక్తి)జనవరి3: నూతన సంవత్సర వేడుకలను వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం నుండి పోలీసులు, వివిధ రంగాలకు చెందిన అధికారులు, ప్రజలు, పాఠశాల చిన్నారులు, మీడియా ప్రతినిధులు పోలీస్ కమిషనరేట్ కార్యాలయమునకు చేరుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ముందుగా డిసిపిలు, అదనపు డిసిపిలతో కల్సి కేక్ కట్ చేసారు.

అనంతరం జోన్లవారిగా పోలీస్ అధికారులు, సిబ్బందితో పాటు ప్రభుత్వ ఉద్యోగ సంఘం నాయకులు, పోలీస్ అధికారుల సంఘం నాయకులు, వివిధ పాఠశాలకు చెందిన విధ్యార్థులు, పోలీస్ కమిషనర్ మర్యాదపూర్వకంగా కలుసుకోని పుష్పాగుచ్చాలు, పూల మొక్కలు మిఠాయిలను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ముందుగా అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, తాము అనుకున్న లక్ష్యాలు సాధించాలని, మరింత ఉత్సాహంగా విధుల్లో రాణిస్తూ శాంతి భద్రతలను నియంత్రించడంలో అనుకుణం మరింత శ్రమించాల్సి వుంటుందని. అలాగే ప్రజలకు పోలీసులపై మరింత నమ్మకం కలిగించే రీతిలో పారదర్శకంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ వేడుకల్లో డిసిపిలు రవీందర్,రాజమహేంద్రనాయక్ ,ఏ. ఎస్పీ మనాన్ భట్,అదనపు డిసిపిలు రవి,సురేష్‌తో పాటు ఏసిపిలు, ఆర్.ఐలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్.ఐలతో పాటు ఇతర విభాగాలకు చెందిన పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు: పోలీస్ కమిషనర్ సునీల్ దత్



ఖమ్మం ప్రతినిది (భారత శక్తి ), జనవరి 03:కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ హెచ్చరించారు. సంక్రాంతి పండుగ రానున్న నేపథ్యంలో కోడి పందాలను నివారించే దిశగా పోలీసులు చర్యలు చేపట్టారు. అందులో భాగంగా పోలీస్ అధికారులతో కోడిపందేల నిర్వహించకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో టెలికాన్ఫరెన్స్ లో సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా కోడిపందేలను నియంత్రించేందుకు డివిజన్, మండల, గ్రామస్థాయిలో టీమ్లను ఏర్పాటు చేసి నిలువరించేలా వకడ్బందీగా ప్రణాళికలు రూపొందించాలని చెప్పారు. ఖమ్మం కమిషనరేట్ పరిధిలో కోడిపందేలు, జూదం జరుగుతున్నాయని సమాచారం అందిన వెంటనే అక్కడకు వెళ్లి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా కోడిపందేలు, జూదం నిర్వాహకులకు తోటలు, భూములు, గెస్ట్ హౌస్ లు ఇచ్చి ప్రోత్సహించే వారిపై కూడా కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. బెట్టింగ్, పేకాట శిబిరాలపై దాడులు చేసి కేసులు నమోదు చేయాలన్నారు. గత సంవత్సరంలో కోడిపందేలు నిర్వహించిన వారిని, కత్తులు కట్టే వారిని గుర్తించి బైండోవర్ కేసులు నమోదు చేయాలన్నారు. కోడిపందేల నిర్వాహణ నిషేధంపై గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

::చైనీస్ మాంజా అమ్మకం లేదా నిల్వపై కఠిన చర్యలు::

చైనీస్ మాంజా వినియోగం, అమ్మకం లేదా నిల్వపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ అధికారులకు ఆదేశించారు. మానవ ప్రాణాలకు, పక్షులు, జంతువులకు హాని కలిగించే నిషేధిత చైనా మాంజపై ఎస్ హెచ్ వో లందరూ సీరియస్ గా దృష్టి సారించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఖమ్మం కమిషనరేట్ లో షాపుల్లో నాన్ బయో డీగ్రేడబుల్, సింథటిక్ ఉత్పత్తులతో తయారు చేసిన నిషేధిత చైనీస్ మాంజాను కలిగి ఉన్న అమ్ముతున్న దుకాణాలపై కేసులు నమోదు చేయాలని సూచించారు. ప్రధానంగా మాంజా కొనుగోలు చేసే కస్టమర్లు గాలిపటాలు ఎగురవేసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కాంపౌండ్ వాల్స్ లేదా రెయిలింగ్ ఉన్న భవనాల నుంచి గాలిపటాలు ఎగురవేయాలని అధికారులు ప్రజలను కోరారు. మానవ ప్రాణాలకు, పక్షులకు, జంతువులకు హాని కలిగించకుండా ఉండటానికి చైనీస్ మాంజాను కొనుగోలు చేయవద్దని సూచించారు. స్థానిక పోలీసులతో పాటు టాస్క్ ఫోర్స్ పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.

# వంట నిర్వాహకులను అప్పలపాలు చేయడమే ప్రభుత్వ లక్ష్యమా?

## పెండింగ్ లో ఉన్న ఐదు నెలల బిల్లులు వేతనాలు వెంటనే చెల్లించాలి.

జైపూర్ / మంచిర్యాల,జనవరి 03, (భారత శక్తి): మహిళల శ్రమకు విలువ లేదా వంట నిర్వాహకులను అప్పలపాలు చేయడమే ప్రభుత్వ లక్ష్యమా? పెండింగ్లో ఉన్న ఐదు నెలల వేదాలు వెంటనే



చెల్లించాలి అని మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సంఘం అధ్యక్షురాలు దాసరి రాజేశ్వరి (సీఐటీయూ )అన్నారు. ఎండిఎం కార్మికుల సమావేశం శుక్రవారం జైపూర్ మండల కేంద్రంలో జరిగినది. ఈ సందర్భంగా దాసరి రాజేశ్వరి మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులు గత నాలుగు నెలలుగా బిల్లులు వేతనాలు రాకపోవడంతో అప్పుల పాలై వంట నిర్వాహణ కష్టంగా మారి, అప్పుల పాలవుతున్నాం అన్నారు. గత ప్రభుత్వం లాగానే ప్రస్తుత ప్రభుత్వం కూడా వ్యవహరిస్తుంది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మధ్యాహ్న భోజన కార్మికులకు పదివేల రూపాయల వేతనం ఇతర సమస్యలు పరిష్కారం చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడచిన కూడా హామీలు అమలు అవడం లేదు. దీని మూలంగా మధ్యాహ్న భోజన కార్మికుల పై భారం పడుతుంది. ఇచ్చిన హామీలను ప్రభుత్వము అమలు చేయకపోతే పోరాటాలకు సిద్ధమవుతామని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ సమావేశంలో మధు నక్క నరసింహులు, రమాదేవి, చిన్నక్క బూదమ్మ, పద్మ మంజుల కల్పన స్వప్న శకుంతల లక్ష్మి సత్తమ్మ నాగమణి కళావతి లక్ష్మి సంధ్యా పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎల్ఎస్ పాయింట్ ఎదుట రేషన్ డీలర్ల నిరసన

నస్పూర్, జనవరి 3

: సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వ నస్పూర్‌లోని ఎంఎల్ఎస్ పాయింట్ ఎదుట రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పలువురు డీలర్లు నిరసన వ్యక్తం చేశారు. సమస్యలను పరిష్కరించాలని గోదాం ఇన్చార్జి శంకర్‌కు వినతిపత్రం అందించారు. రేషన్ డీలర్ల సంఘం నాయకులు మాట్లాడుతూ ఎంఎల్ఎస్ పాయింట్ ద్వారా దుకాణాలకు పంపించే బస్తాల్లో తూకం తక్కువ వస్తుందన్నారు. 50కిలోల బస్తాలో 45 నుంచి 48 కిలోల బియ్యం వస్తోందన్నారు.

నాసిరకం రంగు మారిన బియ్యం వస్తోందని ఆరోపించారు. ప్రజల నుంచి ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తోందన్నారు. సరైన తూకం లేకుండానే బియ్యం పంపిణీ చేయడంతో ప్రతీ నెల క్వింటాలు నుంచి రెండు క్వింటాళ్ళ వరకు నష్టం వస్తోందన్నారు. తమకు తగిన న్యాయం చేయాలని రేషన్ డీలర్ల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. జిల్లా చౌకధరల దుకాణాల డీలర్లు సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి సత్యనారాయణరెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సుదమల్ల కృష్ణ, నస్పూర్, మంచిర్యాల, జైపూర్, మందమర్రి, హాజీపూర్ డీలర్ల సంఘం అ?ధ్యక్షులు రవి, మహేందర్, ప్రసాద్, అనిల్, శంకర్‌లతోపాటు నస్పూర్, మంచిర్యాల, హాజీపూర్,



మందమర్రి, జైపూర్ మండలాలకు చెందిన పలువురు డీలర్లు పాల్గొన్నారు.

# సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన టీజేపీ సూర్యాపేట జిల్లా కమిటీ

## -భారత దేశ స్త్రీవాద ఉద్యమానికి మార్గదర్శకురాలు సావిత్రిబాయి పూలే

## -టీజేపీ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు షేక్ సైదా

సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) జనవరి 03:తెలంగాణ ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం పట్ల టీజేపీ జిల్లా అధ్యక్షులు షేక్ సైదా హర్షం వ్యక్తం చేశారు.హుజూర్ నగర్ నియోకవర్గ కేంద్రంలోని టీజేపీ సూర్యాపేట జిల్లా కమిటీ ప్రెస్ క్లబ్ నందు టీజేపీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం భారత దేశ స్త్రీవాద ఉద్యమానికి మార్గ దర్శకురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా టీజేపీ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు షేక్ సైదా మాట్లాడుతూ విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించి భారత దేశ తొలి ఉపాధ్యాయురాలిగా కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా,శూద్రుల, అస్పృశ్యుల,మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తన సామాజిక బాధ్యతగా పోరాటం చేసిన ధీర వనిత సావిత్రిబాయి పూలే అని సైదా కొనియాడారు. ఆ మహనీయురాలి జయంతిని పురస్కరించుకొని




మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీజేపీ సూర్యాపేట జిల్లా కమిటీ సభ్యులు షేక్ నవాబ్ జాని, కొత్తపల్లి మధుసూధన్, బయ్యారపు రవీంద్ర, మహమ్మద్ యాసిన్ బాబా, కొమ్ము మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మానేరులో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి సంబరాలు



కరీంనగర్ ప్రతినిధి, జనవరి 3(భారత శక్తి):సావిత్రి బాయి పూలే జయంతినీ పురస్కరించుకొని నగరంలోని మానేరు విద్యాసంస్థలో శుక్రవారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మానేరు విద్యాసంస్థల డైరెక్టర్ కడారి సునీత రెడ్డిని పాఠశాల కు చెందిన మహిళ ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 3ను మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం అభినందనీయమన్నారు. ప్రస్తుత కాలంలో అత్యంత పవిత్రమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని అన్నారు. మహిళా ఉపాధ్యాయులందరూ సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. సందర్భంగా మహిళా ఉపాధ్యాయులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి తో పాటు ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు , విద్యార్థులు , తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఖమ్మం కు డాక్టర్ కే ఏ పాల్ రాక

## -సర్పంచ్ లు మేధావులతో ఆత్మీయ సమావేశం

## -మధ్యాహ్నం 12 గంటలకు మీడియాతో ముఖాముఖి

ఖమ్మం ప్రతినిది (భారత శక్తి ), జనవరి 03: ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ కేఏ పాల్ నేడు 4వ తేదీ శనివారం ఖమ్మంకు రానున్నారు. ప్రజాశాంతి పార్టీని మరింత ప్రతిష్ట పరిచేందుకు రాష్ట్రవ్యాప్తంగా సర్పంచ్ లు, పలు సామాజిక వర్గాలకు చెందిన మేధావులతో జిల్లాల వారిగా ఆయన ఆత్మీయ సమావేశాలను నిర్వహిస్తూ వస్తున్నారు. రానున్న గ్రామపంచాయతీ ఎన్నికలలో ప్రజాశాంతి పార్టీని బలోపేతం చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా క్యాంపియన్ చెపడుతూ ఇప్పటికే పలు జిల్లాలలో సమావేశాలను నిర్వహించారు.ఈనెల 4న మధ్యాహ్నం 12 గంటలకు ఖమ్మం బైపాస్ రోడ్డు లోని కృష్ణ ఫంక్షన్ హాల్ లో మీడియాతో ఆయన సంభాషించనున్నారు. అనంతరం మధ్యాహ్నం రెండు గంటలకు సర్పంచులు మేధావులతో జరిగే ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించనున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఎంపీటీసీలు వివిధ వర్గాలకు చెందిన మేధావులు పాల్గొని ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలని డాక్టర్ కె ఏ పాల్ విజ్ఞప్తి చేశారు. డాక్టర్ కే ఏ పాల్ రాక సందర్భంగా



నిర్వాహకులు ఏర్పాట్లను పూర్తి చేశారు. ఈ ఆత్మీయ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు చేశారు.

# సావిత్రీబాయి పూలే ఆశయాలను కొనసాగిస్తాం:సుడా చైర్మన్ కోమటిరెడ్డి



కరీంనగర్ ప్రతినిధి,జనవరి 3(భారత శక్తి):సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు నగరంలోని రేకుర్తి లోగల శాతవాహన యూనివర్సిటీ ప్రాంతంలో శుక్రవారం పూలే విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే సామాజిక విప్లవకారిని అని బాల్యవివాహాలకు, మూడ నమ్మకాలకు, సతీ సహగమనానికి వ్యతిరేకంగా ఉద్యమించిన ధీరవనిత అని కొనియాడారు. సావిత్రీబాయి పూలే ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సావిత్రీబాయి పూలే జయంతిని అధికారికంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం హర్షించదగ్గ విషయం అని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఎదుల్ల రాజశేఖర్, నాయకులు నాగి అశోక్, అస్తపురం తిరుమల, అస్తపురం రమేష్, జక్కుల మల్లేశం, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, ఊరడి లత, రజితా రెడ్డి, మహాలక్ష్మి, స్వప్న, మమత, శరణ్య, దుర్గం శ్రీనివాస్, దుర్గం సుధీర్, లక్ష్మీరా జం, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారత యాదవ సంఘం మీటింగ్ లో పాల్గొన్న బండి సదానందం యాదవ్.

మంచిర్యాల, జనవరి 03,(భారత శక్తి ): అఖిలభారత యాదవ సంఘం మీటింగ్ లో శుక్రవారం బండి సదానందం యాదవ్ పాల్గొన్నారు. హైదరాబాదులోని శుభం కన్వెన్షన్ హాల్లో జరిగిన స్టేట్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్ లో పాల్గొన్న బండి సదానందం మంచిర్యాల జిల్లాలో యాదవుల ఎదుర్కొంటున్న పలు సంవత్సర గురించి ఈ స్టేట్ ప్రోగ్రాం లో వివరించడం జరిగింది. అనంతరం రాష్ట్ర కాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా జనరల్ సెక్రటరీ మల్లెత్తుల నరేష్ యాదవ్, కోట రాజన్న యాదవ్, మాచర్ల గోపి యాదవ్, నగరవేణి



కృష్ణ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు.





మందమర్రి (భారత శక్తి) జనవరి 3:మందమర్రి మండలంలో సావిత్రి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం సింగరేణి హై స్కూల్ ముందు గల అంబేద్కర్ విగ్రహం వద్ద జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ సంబరాలు జరుపుకున్నారు.మందమర్రి యాపల్ బస్టాండ్ లో గల జయశంకర్ విగ్రహం వద్ద బీసీ కుల సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో సావిత్రి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే గారి సేవలు మహిళ అభ్యున్నతికి ఎంతో దోహదపడుతుందని అన్నారు.

ఆధునిక యుగంలో కులతత్వం పై పోరాటం చేసిన మొట్టమొదటి మహిళా అనిఅన్నారు. నూతన వ్యవస్థ కోసం స్త్రీల మహోన్నతి కోసం పోరాటం చేసిన మహిళ సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ జనవరి 3 తారీకు ను మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం ప్రకటించడం బీసీ సంక్షేమ యువజన సంఘం చాలా సంతోషంగా భావిస్తున్నామని,ఇందుకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలపారు. సమాజంలోని కులతత్వం, మతతత్వాన్ని ఆపిన గొప్ప సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండిల్ల శ్రీనివాస్,జరిగింది.జాతీయ బీసీ యువజన జిల్లా ఉపాధ్యక్షుడు రాయబారపు కిరణ్,బీసీ కుల సంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు %ఎనూా% జాతీయ నాయకులు పెద్దపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి మున్సిపల్ ఆవరణలో సావిత్రి బాయి పూలే 194 వ జయంతి వేడుకలు

(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, జనవరి 03: కామారెడ్డి మున్సిపల్ ఆవరణలో సావిత్రి బాయి పూలే 194 వ, జయంతి వేడుకలు బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సాప శివరాములు ఆధ్వర్యంలో విగ్రహానికి పూల మాలలతో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సావిత్రి బాయి ఫూలే జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం జనవరి 3 న మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా అధికారికంగా కార్యక్రమాన్ని నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేయడం హర్షణీయం అని,సావిత్రి బాయి జీవిత చరిత్ర ను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.మహిళల కోసం సావిత్రి బాయి ఎన్నో కార్యక్రమాలు నిర్వహించి మహిళలకు విద్యాబోధన చేయడం జరిగిందని తెలిపారు.తన భర్త జ్యోతిరావు ఫూలే సహకారంతో పాఠశాలలు ఏర్పాటు చేసి మహిళలకు విద్యాబోధన అందించడం జరిగిందని తెలిపారు. సావిత్రి బాయిని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా సావిత్రి బాయి పనిచేశారని తెలిపారు. వెనుకబడిన తరగతుల కోసం ఆమె



ఎంతో కృషి చేశారని వివరించారు.ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సాప శివరాములు,విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నీల నాగరాజు, ముదిరాజ్,బహుజన ఐక్య వేదిక జిల్లా కన్వీనర్ క్యాతం సిద్ధరాములు,సీహెచ్. రాజయ్య,మాజీ జెడ్పీటీసి కొత్తపల్లి మల్లన్న,ఆకుల బాబు,బీడీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఆజాద్,బీవీఎం విఠల్,దుబాసి నరేందర్,ఫూల్ సింగ్,రాజేందర్,నవీన్,సూర్య తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డీవో కార్యాలయం ముందు సివిల్ సప్లై హమాలీలు సమ్మెలో మోకాళ్లపై నిలబడి నిరసన




(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, జనవరి 03: శుక్రవారం కామారెడ్డి జిల్లా ఆర్డీవో కార్యాలయం ముందు సివిల్ సప్లై హమాలీల సమ్మెలో భాగంగా మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. 3 రోజులుగా జిల్లావ్యాప్తంగా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పెంచిన రేట్ల, జీవోను వెంటనే అమలు చేయాలని పెరిగిన ధరలు కనుగుణంగా ఎగుమతి, దిగుమతి క్వింటాలుకు 29 రూపాయలు ఇవ్వాలని, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కార్మికులకు జిల్లాలో సొంత గోదాములు నిర్మించాలని మహిళా స్లిప్పర్స్ కనీస వేతనం ఇవ్వాలని మూడు రోజులుగా ఆందోళన చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం అధికారులు పట్టించుకోవడంలేదని వారన్నారు. ఇప్పటికైనా సివిల్ సప్లై హమాలీల సమస్యలు పరిష్కరించకుంటే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారన్నారు. మూడవరోజు మోకాళ్లపై నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా. ఏఐటీయూసీ రాష్ట్ర సీనియర్ నాయకులు వివిఎల్. నరసింహారెడ్డి ప్రముఖ న్యాయవాది,ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పి బాలరాజు, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎల్ దశరథ్, ఈ కార్యక్రమంలో హమాలి కార్మికులు బీరయ్య, బాజీ శ్రీనివాస్, సంపత్, గంగరాజు, భీమయ్య, కృష్ణ, బీరయ్య, సాయిలు, శ్రీకాంత్, ప్రసాద్, బాలమల్లు, ప్రవీణ్, రాజశేఖర్, ఎల్లేశం, మహేష్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని తహశీల్దార్ జ్యోతిని సన్మానించిన ఎం జె ఎఫ్ నాయకులు



సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) జనవరి 03:సూర్యాపేట జిల్లా మేళ్లచెర్వు మండల కేంద్రంలో ఎంజేఎఫ్ హుజూర్ నగర్ నియోజకవర్గ అధ్యక్షుడు బయ్యారపు రవీంద్ర, ఎం జె ఎఫ్ సూర్యాపేట జిల్లా సంయుక్త కార్యదర్శి కొమ్ము మహేష్ తో కలిసి సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకను పురస్కరించుకొని మేళ్లచెరువు తహశీల్దార్ జ్యోతిని ఘనంగా సన్మానించారు.అనంతరం బయ్యారపు రవీంద్ర మాట్లాడుతూ తొలి మహిళా ఉపాధ్యాయిని సామాజిక ఉద్యమకారిణి సావిత్రి బాయి ఫూలే జయంతిని మహిళా ఉపాధ్యాయుల దినోత్సవంగా ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో విజయ్ ... రెడ్డి జానమ్మ పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలలోకి తీసుకెళ్లాలి: జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట జిల్లా బ్యూరో(భారత శక్తి) జనవరి 03:సమస్యలతో వచ్చే ప్రజలకి సహాయం చేస్తూ వారిని ఆదుకోవాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఇటీవల టి జి పి ఎస్ సి ద్వారా ఉద్యోగం పొందిన 47 మందికి కౌన్సిలింగ్ నిర్వహించి రెవిన్యూ శాఖ లో పోస్టింగ్ ఆర్డర్లు ఇచ్చారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎంతో కష్టపడి ఉద్యోగం సాధించునందుకు అభినందనలు తెలిపారు. రెవిన్యూ కార్యాలయాలకి వచ్చే ప్రజలతో మంచిగా ప్రవర్తించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు.

ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు చివరి వ్యక్తికి చేరే విధంగా కృషి చేయాలని,కార్యాలయానికి సమయ పాలన పాటించాలని, ఎలాంటి అత్యాశ కి పోకుండా విధులు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమం లో పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి,సూపరిటీడెంట్ పద్మారావు,సిబ్బంది, అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరువేల కోట్లు ఎక్కడ...

ముంబై, జనవరి 3, రూ.2,000 నోట్లను దేశీయ మార్కెట్లో వినియోగం నుంచి ఆర్బీఐ ఎప్పుడో తీసేసింది. అవును.. ఈ నోట్లు ఇప్పుడు వినియోగంలో లేవు. ఆగండి.. ఆగండి.. అంటే అప్పట్లో రూ.1000, రూ.500 నోట్ల రద్దులా పూర్తిగా పనికి రాకుండా పోలేదు. కేవలం వినియోగంలో లేవు అంతే. తేడా ఏంటి అంటారా.. ఏంటంటే.. ఈ నోట్ల విలువను ఆర్బీఐ రద్దు చేయలేదు. కేవలం.. మార్కెట్ నుంచి ఉపసంహరించుకుంటోంది. అంటే.. బ్యాంకుల ద్వారా ఈ నోట్లను ఎవరికీ ఇవ్వరు.బ్యాంకుల దగ్గరకు వచ్చిన నోట్లన్నింటినీ సేకరించి.. ఆర్బీఐ దగ్గరకు పంపుతారు. అలా.. ఆర్బీఐ జారీ చేసిన రూ.2 వేల నోట్లన్నీ తిరిగి వచ్చేసిన తర్వాత.. వాటిని రద్దు చేసే అవకాశాలున్నాయి..పెద్ద నోట్ల రద్దు సమయంలో ప్రవేశపెట్టిన రూ.2,000 నోట్లను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెనకి తీసేసుకుంది. అప్పటి అవసరాలు మేరకు ఈ నోట్లను ముద్రించి వినియోగంలోకి తీసుకువచ్చిన ఆర్బీఐ? ఇప్పుడు వీటి అవసరం తీరడంతో వ్యవస్థ నుంచి తొలగిస్తోంది. ఇందులో భాగంగానే.. 2023 మే 19న రూ.2 వేల నోట్లను ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించింది. దీంతో సామాన్య జనం నుంచి వ్యాపారుల వరకు.. వారి దగ్గరున్న రూ.2,000 నోట్లను బ్యాంకుల్లో మార్పిడి చేసుకున్నారు. కాగా తాజాగా ఆర్బీఐ కీలక ప్రకటన విడుదల చేసింది. దేశీయ విపణిలో ఉన్న మొత్తం రూ.2 నోట్లలో దాదాపు 98.12% తిరిగి వచ్చేసినట్లు తెలిపింది. ప్రజల వద్ద ఇంకా.. 6,991 కోట్ల విలువైన నోట్లు ఉన్నట్లు వెల్లడించింది. ఈ డబ్బులు సైతం తిరిగి బ్యాంకింగ్ వ్యవస్థలోకి వస్తే.. రూ.2 వేల నోట్ల విలువను పూర్తిగా రద్దు చేయాలని భావిస్తోంది. కానీ.. రోజులు గడుస్తున్నా.. అవి మాత్రం తిరిగి రావడం లేదు.ఎప్పుడు వస్తుందని ఆర్మీ ఎదురుచూస్తుంది కానీ ఇప్పటివరకు అవి తిరిగి బ్యాంకులు చేరుకుపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ఈ నేపథ్యంలోనే ఆర్బీఐ కీలక మార్గదర్శకలను విడుదల చేసింది మీ వద్ద 2000 రూపాయల నోట్లు ఉంటే వాటిని ఏ విధంగా మార్చుకోవచ్చు తెలుపుతూ ప్రకటన విడుదల చేసింది.కాగా.. 2023 మే నెలలో రూ.2 వేల నోట్ల ఉపసంహరణ ప్రకటన చేసే నాటికి దేశీయ విపణిలో ఏకంగా రూ.3.56 లక్షల కోట్ల విలువైన రూ.2000 నోట్లు చలామణిలో ఉన్నాయని ఆర్బీఐ వెల్లడించింది. ఆ తర్వాత క్రమంగా వాటిని విపణి నుంచి తిరిగి ఉపసంహరించుకుంటూ వస్తున్న ఆర్బీఐ..మొదట్లో దేశంలోని అన్ని బ్యాంక్ శాఖల్లో వీటిని మార్చుకునేందుకు అవకాశం కల్పించింది. ఇప్పుడు మాత్రం..బ్యాంకులు వీడిని స్వీకరించేందుకు, మార్పిడి చేసేందుకు



అనుమతి లేదు. దీంతో.. ప్రత్యామ్నాయంగా.. దేశంలోని 19 ప్రాంతీయ కార్యాలయాల్లోనే ఈ నోట్లను మార్పిడి చేసుకునేందుకు అవకాశం కల్పించారు.మీ దగ్గర ఇంకా రూ.2 వేల నోట్లు ఉంటే వాటిని మార్చుకునేందుకు ఆర్బీఐ సులభతర విధానాన్ని అమలు చేస్తుంది. ఇందులో భాగంగా ఆర్బీఐ ప్రాంతీయ కార్యాలయాల్లో ఈ నోట్లను మార్పిడి చేసుకోవచ్చు. ఈ కార్యాలయాలు అహ్మదాబాద్, బెంగళూరు, బేలాపూర్, భోపాల్, భువనేశ్వర్, చండీఘర్, చెన్నై, గౌహతి, హైదరాబాద్, జైపూర్, జమ్మూ, కాన్పూర్, కోల్ కత్తా, లక్నో, ముంబై, నాగపూర్, న్యూఢిల్లీ, పాట్నా మరియు తిరువనంతపురంలోని కార్యాలయాల్లో నోట్లను డిపాజిట్ చేసుకోవచ్చు లేదా మార్పిడి చేసుకోవచ్చుమరో మార్గంలో సామాన్యులకు ఉపయోగపడేలా.. వారు పెద్ద నగరాల్లోని కార్యాలయాలకు వెళ్ళలేని పరిస్థితుల్లో తపాలా శాఖ ద్వారా రూ.2 వేల నోట్లను మార్చుకునే అవకాశం ఉంది. ఇందు కోసం ఇన్సూర్డ్ పోస్ట్ లేదా టీఎల్ఆర్ అనే రక్షణ కలిగిన కవర్ ని వినియోగించుకొని సురక్షితమైన మార్గంలో ఈ రూ.2 వేల నోట్లని మార్చుకోవచ్చని పోస్టల్ అధికారులు వెల్లడిస్తున్నారుఇందులో భాగంగా పోస్టల్ శాఖ జారీ చేసే ప్రత్యేక అప్లికేషన్ ను నోట్లు మార్చుకునేవారు పూర్తి చేయాల్సి ఉంటుంది ఇందులో వారి వ్యక్తిగత వివరాలతో పాటు ఆధార్ కార్డ్, పాన్ కార్డ్, బ్యాంక్ పాస్ బుక్ మొదటి పేజీ జిరాక్స్ ను జత చేసి పోస్ట్ ఆఫీసులో రూ.2 వేల నోట్లను డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. ఈ వివరాలన్నిటినీ ఆర్బీఐ తనిఖీ చేసి వివరాలను సరిచూసుకుని రూ.2 వేల నోట్లను మార్పిడి చేసి.. ఆ సొమ్మును అప్లికేషన్ లో అందించిన బ్యాంక్ అకౌంట్ లోకి జమ చేస్తుంది. ఒక వ్యక్తి ఒకేసారి గరిష్టంగా రూ.2 లక్షలు ఈ విధానంలో నోట్ల మార్పిడి చేసుకోవచ్చని అధికారులు చెబుతున్నారు.

# పెట్టుబడుల కోసం చంద్రబాబు వర్సెస్ రేవంత్

హైదరాబాద్, జనవరి 3, ( రాష్ట్రాలకు పెట్టుబడులను ఆకర్షించడం ముఖ్యమంత్రుల విధి. ఈ విషయంలో తెలుగు రాష్ట్రాల సీఎంల మధ్య గట్టి ఫైట్ నడిచే అవకాశం ఉంది. ఇందుకు ప్రపంచ పెట్టుబడుల సదస్సు వేదిక కానుంది. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య సహృద్భావ వాతావరణం కొనసాగుతోంది. పరస్పర రాజకీయ విరుద్ధ ప్రభుత్వాలు ఉన్నా సఖ్యత మాత్రం కొనసాగుతోంది. రాష్ట్ర విభజన తరువాత సానుకూల వాతావరణం ఏర్పడింది. గత ఐదేళ్ల కిందట ఏపీలో జగన్, తెలంగాణలో కెసిఆర్ ప్రభుత్వాలు నడిచాయి. వారి మధ్య స్నేహం రాజకీయాల వరకే పరిమితం అయ్యింది కానీ.. రాష్ట్రాల ప్రయోజనాలకు ఎంత మాత్రం ఉపయోగపడలేదన్న కామెంట్స్ ఉన్నాయి. అయితే తాజాగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం, ఏపీలో టిడిపి నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఉన్నాయి. అయినా సరే రెండు రాష్ట్రాల మధ్య మంచి వాతావరణమే నడుస్తోంది. దానికి కారణం చంద్రబాబు, ఆయన ఒకప్పటి సన్నిహితుడు రేవంత్ రెడ్డితెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఓ రెండుసార్లు కలిశారు. కలిసి మాట్లాడుకున్నారు. ఇప్పుడు మరోసారి విదేశీ గడ్డపై కలవనున్నారు. ప్రపంచ పెట్టుబడుల సదస్సులో ఎదురెదురు పడనున్నారు. ఈనెల 20 నుంచి ఐదు రోజుల పాటు స్విట్జర్లాండ్ లోని దావోస్ నగరంలో ప్రపంచ స్థాయి పెట్టుబడుల సదస్సు జరగనుంది. ఈ సదస్సుకు ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు వెళ్ళనున్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఈనెల 15 నుంచి విదేశీ పర్యటనకు వెళ్తున్నారు. అక్కడ క్రీడా ప్రాంగణాలను పరిశీలించనున్నారు. ఆస్ట్రేలియాలోని క్వీన్స్ ల్యాండ్ యూనివర్సిటీ ని కూడా సందర్శించనున్నారు. అక్కడి నుంచి అటు దావోస్ సదస్సుకు



రానున్నారు.ఏపీ సీఎం చంద్రబాబు సైతం తన మంత్రివర్గ సహచరులతో వెళ్ళనున్నారు. ఏపీకి పెద్ద ఎత్తున పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యంగా చంద్రబాబు దావోస్ పర్యటన కొనసాగనంది. దీంతో ఇద్దరి నేతల సామర్థ్యం తేలిపోనుంది. ఏపీకి ఎక్కువగా పెట్టుబడులు వస్తాయా? తెలంగాణ తనుకు పోతుందా? అన్నది ఇప్పుడు హాట్ టాపిక్ అవుతోంది. గత ఏడాది జనవరిలో జరిగిన పెట్టుబడుల సదస్సులో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. 40 వేల కోట్ల రూపాయల వరకు పెట్టుబడులు సాధించారు. అదే సమయంలో ఏపీ నుంచి ఎటువంటి ప్రభావం లేకుండా పోయింది. మొన్నటి ఎన్నికల్లో వైసిపి ఓటమికి అది కూడా కారణం. దీంతో చంద్రబాబు రేవంత్ కి మించి పెట్టుబడులు తెస్తారా? ఆ పరిస్థితి ఉందా? అన్నది హాట్ టాపిక్ అవుతోంది.

# ఫార్ములా రేసులో కొత్త మలుపులు

హైదరాబాద్, జనవరి 3, అవినీతే లేనప్పుడు కేసు ఏంటి. ఏసీబీ ఎఫ్ఐఆర్ తప్పు. కేసులో అస్సలు పస లేదు. అదో లొట్టపీసు కేసు అంటూ ఫార్ములా ఈ ? రేస్ వ్యవహారంపై కేటీఆర్ ఏవేవో మాట్లాడారు. కానీ, తెర వెనుక కథంతా నడిపిస్తున్నారు. ఏసీబీ కేసు నుంచి తప్పించుకునేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తూనే, ఈడీ కేసు విషయంలోనూ తప్పించుకునే ప్రయత్నాలు చేస్తున్నట్టుగా కనిపిస్తోంది. ఈడీ నోటీసుల ప్రకారం, కేసులో ఏ3గా ఉన్న బీఎల్ఎన్ రెడ్డి విచారణకు హాజరు కావాలి. కానీ, రాలేదు. తనకు గడువు కావాలని లేఖ రాశారు. అదే బాటలో ఐఏఎస్ అరవింద్ కుమార్ కూడా ఈడీకి లేఖ పంపారు. వీరి లేఖలపై స్పందించిన అధికారులు 8న బీఎల్ఎన్ రెడ్డి, 9న అరవింద్ హాజరవ్వాల్సిందేనని నోటీసులు ఇచ్చారు. అయితే, విచారణకు డుమ్మా వెనుక కేటీఆర్ చక్రం తిప్పినట్టుగా తెలుస్తోంది.ఫార్ములా ఈ ? రేస్ వ్యవహారంలో రూల్స్‌కు విరుద్ధంగా ప్రజాధనం ట్రాన్స్‌ఫర్ అయింది. అదికూడా పన్నురూపంలో ఎక్కువ మొత్తంలో ఖర్చుచేసి మరీ ఇచ్చారు. దీని వెనుక కర్త, కర్మ, క్రియ అన్నీ కేటీఆర్. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా మీడియా సమక్షంలో పలుమార్లు ఒప్పుకున్నారు. కానీ, ఏసీబీ కేసుపై హైకోర్టును ఆశ్రయించి, తనకేం తెలియదని అంతా అధికారులేనంటూ తప్పించుకునే ప్రయత్నం చేశారు. ఇదే సమయంలో ఈడీ కూడా దూకుడుగా వ్యవహరించడంతో ఏం చేయాలో పాలుపోని పరిస్థితి ఏర్పడింది. ఈనెల 7న విచారణకు రావాలని ఈడీ అధికారులు కేటీఆర్‌కు నోటీసులు పంపారు. వెళ్లాలా వద్దా? అనే అయోమయంలో ఉన్న కేటీఆర్, లాయర్లతో చర్చలు జరుపుతున్నారు.కేసులో ఏ1గా ఉన్న కేటీఆర్ కంటే ముందే ఏ2, ఏ3 అయిన అరవింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డిని విచారించాలని ఈడీ అధికారులు నిర్ణయించారు. కానీ, అనూహ్యంగా వారిద్దరూ తమకు సమయం కావాలని కోరారు. అదికూడా కేటీఆర్‌ను విచారించే తేదీకి తర్వాతే వస్తామని చెప్పారు. దీంతో తనకంటే ముందే వారిద్దరు విచారణకు వెళ్తే ఉచ్చు బిగుసుకుంటుందనే కేటీఆర్ వారిని వెళ్లనివ్వలేదన్న చర్చ జరుగుతోంది. తాను హాజరయ్యాకే



వారిద్దరూ ఈడీ ముందుకు వెళ్లేలా చేస్తే, కేసు నుంచి తప్పించుకునే ఛాన్స్ ఉంటుందనేది కేటీఆర్ ప్లాన్‌గా అనుకుంటున్నారు.ఎందుకంటే, తన కంటే ముందే ఏ2, ఏ3 వెళ్తే వారి స్టేట్మెంట్ రికార్డ్ చేస్తారు. దాని ప్రకారం ప్రశ్నలు ఉంటాయి. లేదంటే వ్యూహాత్మకంగా గుచ్చిగుచ్చి అడుగుతారు. అప్పుడు ఏం చెప్పినా ఉచ్చు బిగుసుకునే అవకాశం ఉంటుంది. అందుకే, బీఎల్ఎన్ రెడ్డిని, అరవింద్‌ను కేటీఆర్ ఇప్పుడు విచారణకు వెళ్లకుండా ఆపారని అంతా అనుకుంటున్నారు. అయితే, కేటీఆర్ నిర్ణయంతో బీఎల్ఎన్ రెడ్డి, అరవింద్ కుమార్ అసంతృప్తిలో ఉన్నట్టుగా కూడా చర్చ జరుగుతోంది.ఈడీ షెడ్యూల్ ప్రకారం ఇప్పుడు విచారణ జరగడం లేదు. కావాలని ఆలస్యం చేశారు. అదికూడా కేటీఆర్ విచారణ తర్వాతే వెళ్లేలా ప్లాన్ చేసుకున్నారు. దీనివల్ల కొత్త చిక్కులు వచ్చే ఛాన్స్ ఉందనే మాట వినిపిస్తోంది. ఈడీ అధికారులు నిఘా పెంచి విచారణ సమయంలో మరిన్ని చిక్కు ప్రశ్నలు వేసే అవకాశం ఉందంటున్నారు. బీఎల్ఎన్ రెడ్డి, అరవింద్ కుమార్‌కు ఇది తలనొప్పి వ్యవహారమేనని అంచనా వేస్తున్నారు. మరోవైపు, లొట్టపీసు కేసు అంటూనే తెర వెనుక చేస్తున్న డ్రామాలు చూస్తుంటే, కేటీఆర్ భయం భయంగా ఉన్నట్టుగా అర్థం అవుతోందని కాంగ్రెస్ నేతలు అంటున్నారు.

# నాసా, ఇస్రో కలిసి ప్రయోగాలు

బెంగళూరు, జనవరి 3 2025లో భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో మరింత దూకుడుగా ప్రయోగాలు చేపట్టబోతోంది. ఇప్పటికే చంద్రయాన్, ఆదిత్య ఎల్-1 మిషన్‌తో ఇస్రో ఖ్యాతి ప్రపంచవ్యాప్తంగా మార్మోగింది. అగ్రరాజ్యాల సరసన తలెత్తుకుని నిలబడేలా స్థాయికి వెళ్లింది. సొంత ఉపగ్రహాలనే కాదు? విదేశీ శాటిలైట్స్‌నూ నింగిలోకి పంపి కమర్షియల్‌గానూ సూపర్ సక్సెస్ అయ్యింది ఇస్రో. అలాగే 2025లో కూడా ప్రపంచం మొత్తం నివ్వెరపోయేలా.. అంతా ఇస్రో వైపు చూసేలా ప్రయోగాలు చేస్తామంటున్నారు శాస్త్రవేత్తలు.


ఈ ఏడాది ఇస్రో నాలుగు ఖూఒం, మరో నాలుగు ఊఒం, మూడు ఊఒం మార్క్ 3 ప్రయోగాలు చేపట్టబోంది ఇస్రో. ఇందులో అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ నాసాతో కలిసి ఇస్రో ఔమెుంఖీ ప్రయోగం చేపట్టబోతోంది. ఇప్పటికే దీని బడ్జెట్ 12వేల 505 కోట్లుగా ప్రకటించారు. ఫిబ్రవరి లేదా మార్చిలో ఈ ప్రయోగం ఉండే ఛాన్స్ ఉంది. ఈ నాసా ఇస్రో సింథటిక్ అపర్చర్ రాడార్ తక్కువ భూకక్ష్యలో తిరుగుతూ భూమిని 12 రోజుల్లో చుట్టేయగలదు. ఇది భూమికి సంబంధించిన విలువైన సమాచారాన్ని అందిస్తుంది. భూమిపై ఉన్న సముద్రాల్లో వచ్చే మార్పులు, భూకంపాలు, సునామిలు వంటి ప్రకృతి విపత్తులను వెంటనే పసిగట్టి సమాచారం ఇస్తుంది. అవసరమైతే శాటిలైట్ చిత్రాలను పంగలదు. దీంతో ఈ




ప్రయోగాన్ని ఇటు ఇస్రో అటు నాసా అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి.ఇక గత దశాబ్దంగా ఇస్రో నాలుగు వందల మిలియన్ డాలర్ల ఆదాయాన్ని కమర్షియల్ శాటిలైట్ వెహికిల్స్‌ను లాంచ్ చేయడం ద్వారా సంపాదించింది. అమెరికాకు కూడా 172 మిలియన్ డాలర్ల రెవెన్యూ తెచ్చిపెట్టింది. ఇప్పుడు జీఎస్ఎల్వీ, పీఎస్ఎల్వీ, ఎస్ఎస్ఎల్వీ ప్రయోగాలతో సత్తా చాటనుంది. ఎన్వీఎస్ 2 నేవిగేషన్ శాటిలైట్, ఎల్వీయమ్ 3 అండ్ ఎమ్5 మిషన్‌ను కూడా షెడ్యూల్ చేసింది. దీంతో 2025లో కూడా అస్సల్ తగ్గేదేలే అంటున్నారు శాస్త్రవేత్తలు.

# ఉప్పల్.... ట్రాఫిక్ తిప్పల్...

హైదరాబాద్, జనవరి 3, (ఉప్పల్ పట్టణంలో అర్ధాంతరంగా నిలిచిపోయిన ఎలివేటెడ్ కారిడార్ (ఫ్లైఓవ ర్ బ్రిడ్జి) నిర్మాణ పనులను తిరిగి ఎప్పుడు ప్రారంభిస్తారోనని ప్రజలు వేయి కళ్ళతో ఎదురుచూస్తున్నా రు. కారిడార్ నిర్మాణ పనులపై నిర్లక్ష్యం ఎవరిదో ఏ మో కానీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం వాహనాదారులకు ట్రాఫిక్ తిప్పలు తప్పడం లేదని వాపోతున్నారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తు న్న ట్రాఫిక్ సమస్య నుంచి విముక్తి కల్పించేందుకు ప్రధాన రహదారి విస్తరణతో పాటు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ పనులకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రత్యేక నిధులు కేటాయించింది. ఇట్టి ని ర్మాణ పనులకు కేంద్ర మంత్రి నితిన్ గట్కరి రాష్ట్ర మంత్రులతో కలిసి భూమి పూజ చేసిన విషయం తె లిసిందే.ఉప్పల్ రింగ్ రోడ్డు నుంచి మేడిపల్లిలోని సిపిఆర్ఐ వరకు 6.5 కిలోమీటర్ల వరకు చేపట్టాల్సిన కారిడార్ నిర్మాణ పనుల ప్రారంభించారు. కొంతకా లం చకచకా పనులు ముందుకు సాగాయి. పిల్లర్స్ పూర్తి చేసి కొంత భాగం కొద్ది దూరం వరకు మా త్రమే స్లాబుల్ కూడా వేశారు. ఇంతలోనే ఏమైందో ఏమో కానీ మధ్యలోనే అర్ధాంతరంగా ఇట్టి పనులు నిలిచిపోయాయి. నిర్ణీత గడువులో పూర్తి కావలసిన కారిడార్ నిర్మాణ పనులు ఏళ్లు గడుస్తున్నా ముం దుకు సాగడం లేదు. దీంతో ట్రాఫిక్ సమస్య మరిం త తీవ్రమైందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నా రు. ఉప్పల్ రింగ్ రోడ్డు నుంచి నల్లచెరువు వరకు మ ధ్యలో తరచూ వాటర్ లేక డ్రైనేజీ పైప్లైన్ పనులు జ రుగుతుండడం, పగులుతుండడం వల్ల ట్రాఫిక్ సుడిగుండములో వాహనాదారులు ఇరుక్కొని తీవ్ర ఇ బ్బందులకు గురవుతున్నారు.జాతీయ రహదారులు, జిహెచ్ఎంసి అధికారులు మౌనంగా ఉండడం తో ట్రాఫిక్ పోలీసులు ముందుగా స్పందిస్తున్నారు. విధుల్లో భాగంగా ట్రాఫిక్ క్లియర్ చేస్తున్నారు. ఈ స మస్యను శాశ్వతంగా పరిష్కరించలేకపోతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం ఉదయం సాయంత్రం వేళల్లో, ఆదివారం సెలవు దినం రోజు న ట్రాఫిక్ సమస్యతో వాహనాదారులు పడుతున్న క ష్టాలు వర్ణనాతీతం. ట్రాఫిక్ సమస్య నుంచి విముక్తి కల్పించేందుకు



అర్ధాంతరంగా నిలిచిపోయిన ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ పనులను నెల రోజుల్లోగా తి రిగి ప్రారంభించేందుకు కృషి చేస్తానని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ క్రమములో సమస్యను స్వయంగా తెలుసుకోవడానికి ఉ ప్పల్‌లో పర్యటించారు. ఈ విషయంలో అసెంబ్లీలో కూడా చర్చ జరిగింది. అయినా ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం పనుల విషయములో జాప్యం జరుగుతోంది. అతిపెద్ద రైల్వే జంక్షన్ ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. డిసెంబర్ 28వ తేదీన ప్రారంభించాల్సి ఉండగా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఆకస్మిక మరణం పట్ల రైల్వే జంక్షన్ ప్రారంభోత్సవం వాయిదా పడింది. త్వరలో ప్రారంభోత్సవం కానున్న నేపథ్యంలో అప్రోచ్ రోడ్లు ఎంతో అవసరం. ఉ ప్పల్ ప్రధాన రహదారితో పాటు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం త్వరగా పూర్తి చేయాల్సిన అవసరం ఉంది. వరంగల్ జాతీయ రహదారిలోని చెంగిచర్ల చౌరస్తా నుంచి ఇండియన్ గ్యాస్ చౌరస్తా మీదుగా మల్లాపూ ర్ ఎలిఫెంట్ బ్రిడ్జి వరకు రహదారి విస్తరణతో పాటు మరమ్మత్తులు పూర్తి చేయాల్సిన అవసరం ఉందని ప లువురు అభిప్రాయపడుతున్నారు. రైల్వే జంక్షన్ ప్రారంభమైతే మరింత రద్దీ పెరిగే అవకాశం ఉం దని, ప్రజా ప్రతినిధులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చి ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ పనులను త్వరితగతిన ప్రారంభించేలా కృషి చేయాలని ప్రజ లు కోరుతున్నారు. రహదారి విస్తరణ పనులతో పా టు మరమ్మత్తులను సైతం చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# సాగు చేసే వారికి రైతు భరోసా

హైదరాబాద్, జనవరి 3, రైతు భరోసా కోసం తెలంగాణ అన్నదాత ఆశగా ఎదురు చూస్తున్నారు. సంక్రాంతి కానుకగా ఈ పథకం అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. అయితే అసలైన రైతుకే ఆర్థిక భరోసా కల్పిస్తామని ప్రభుత్వం అంటుంటే?. రకరకాల కండీషన్లు పెట్టి.. రైతులకు పథకం డబ్బు అందకుండా చేస్తున్నారని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. అసలు రైతు భరోసా అమలుకు ప్రభుత్వం పెట్టిన నిబంధన ఏంటి..? బీఆర్ఎస్ ఆరోపిస్తున్నట్లు ఒక్క పంటకు మాత్రమే ఆర్థిక సాయం అందిస్తారా..? కేబినెట్‌లో ఎలాంటి నిర్ణయం తీసుకోబోతున్నారు..? అనేదీ హాట్ టాపిక్‌గా మారింది.రైతు భరోసాపై తెలంగాణ ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. సంక్రాంతికి రైతు భరోసా నిధులు విడుదల చేస్తామని ఇటీవల అసెంబ్లీ సమావేశాల్లో ప్రకటించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. ఆ దిశగా స్పీడ్ పెంచుతోంది. సంక్రాంతికే రైతు భరోసా ఇవ్వాలని కేబినెట్ సబ్ కమిటీ కూడా తీర్మానం చేయడంతో విధివిధానాల రూపకల్పనపై దృష్టి పెట్టింది ప్రభుత్వం. ఇందులో భాగంగా రైతు భరోసా ఎవరికి ఇవ్వాలని, ఎవరికి ఇవ్వొద్దనే దానిపై కసరత్తు చేస్తున్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం బేషరతుగా రైతు బంధు చెల్లించింది. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం అలా కాకుండా కొన్ని నిబంధనలు పెట్టాలని నిర్ణయించినట్లు సమాచారం. అందులో ప్రధానంగా సాగు చేసే భూములకు మాత్రమే రైతు భరోసా చెల్లించాలని, దాంతో పాటు ఎకరాల విషయంలో కొంత కటాఫ్ పెట్టాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. 7 నుంచి 10 ఎకరాల లోపు భూములు ఉన్న వారికే రైతు భరోసా చెల్లించాలని ప్రాథమికంగా నిర్ణయించినట్లు తెలుస్తోంది. గూగుల్ డేటా, శాటిలైట్ ఆధారంగా సాగు విస్తీర్ణం లెక్కించేందుకు పలు కంపెనీల నుంచి డేటా సేకరిస్తోంది. అలాగే టాక్స్ పేయర్స్, ప్రభుత్వ ఉద్యోగులను రైతు భరోసా అనర్హులుగా ప్రకటించాలని సూచనప్రాయంగా




నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ అంశాలపై జనవరి 4న క్యాబినెట్ భేటీలో చర్చించాలని నిర్ణయించారు.రైతు భరోసాకు కోతలు విధించేందుకు రేవంత్ సర్కార్ కుస్తీలు పడుతుందని మాజీ మంత్రి హరీష్ రావు ఫైర్ అయ్యారు. రుణమాఫీకి షరతులు పెట్టి లబ్ధిదారులను తగ్గించారని ఆరోపించారు. రైతు భరోసా పథకానికి రైతుల నుంచి సెల్ఫ్ డిక్లరేషన్ తీసుకుంటారని ఆక్షేపించారు. మొత్తంగా సాగు చేసే వారికే భరోసా అందాలి. అసలైన రైతుకే ఆర్థిక సాయం అందించే ఆలోచనలో రేవంత్ రెడ్డి సర్కార్ ఉంటే? రైతు భరోసా ఎగ్గొట్టేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోందని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. మరి ప్రభుత్వం ఫైనల్‌గా కేబినెట్ భేటీలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి..!

# ఎన్నికలకు మరో 200 కొత్త పంచాయితీలు

హైదరాబాద్, జనవరి 3, కొత్తగా మరో 200 గ్రామ పంచాయతీల ఏర్పాటుకు ప్రభు త్వం ఆలోచన చేస్తోంది. శాసనసభ ఎన్నికలకు ముందు ఆయా ప్రజాప్రతినిధులు స్థానికంగా ఇ చ్చిన హామీ మేరకు ఇప్పుడు ఒత్తిడి పెరుగుతోంది. కొత్త పంచాయతీలను ఏర్పాటు చేయాలని కోరు తూ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపిల నుంచి పం చాయతీరాజ్ శాఖకు విజ్ఞప్తి చేస్తున్నారు. తండా లు, గూడెంలు, పెద్ద గ్రామాలకు అనుబంధంగా ఉన్న కొన్ని ఆవాసాలను కొత్తగా పంచాయతీలుగా తీర్చిదిద్దాలని కోరుతున్నారు. ఎన్నికల ప్రచార స మయంలో ఆయా స్థానిక ప్రజల కోరిక మేరకు త ప్పకుండా పంచాయతీ చేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పుడు పంచాయతీ సమరానికి సమయం దగ్గర పడడంతో కొత్త పంచాయతీల ఏర్పాటు అంశం తెరమీదకు వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే పం చాయతీరాజ్ చట్ట సవరణ చేసి పలు మార్పులు చేర్పులు చేసింది. కొన్నిచోట్ల పంచాయతీలను ము న్సిపాలిటీల్లో కలిపింది. మరికొన్ని మున్సిపాలిటీల ను నగర పాలక సంస్థలుగా మార్పు చేసింది. దీం తో పాటు చట్టంలో పలు నిబంధనలను కూడా స వరించింది.పంచాయతీల్లో రిజర్వేషన్లు, ఎన్నికలు తదితర అంశాలను ప్రభుత్వం కొలిక్కి తెస్తోంది. ఇదే సమయంలో కొత్త పంచాయతీలను కూడా ఏర్పాటు చేయాలనే డిమాండ్‌ను పరిష్కరించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. పంచాయతీల సంఖ్య పెరిగితే అందుకు అనుగుణంగా కేంద్ర నిధులు పెరుగుతాయని భావిస్తున్నారు. కొత్త పం చాయతీల ఏర్పాటుకు ప్రత్యేక ఆర్డినెన్స్ జారీ చేసి గవర్నర్ ఆమోదముద్ర వేసిన తర్వాత ప్రభుత్వం కొత్త గ్రామ పంచాయతీలకు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయాల్సి ఉంటుంది. అయితే త్వరలో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోన్న నేపథ్యంలో పాత పంచాయతీలతో పాటు కొత్తగా ఏర్పాటు అవుతున్న మరో 200 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు ఒకేసారి నిర్వహించేలా అధికారులు యోచిస్తున్నారు. కొత్త పంచాయతీల్లో వార్డులు, ఓటర్ల జాబితా కూడా సిద్ధం చేస్తున్నారు. తాజాగా 200 పంచాయతీలను ఏర్పాటు చేస్తే మొత్తం రాష్ట్రవ్యాప్తంగా గ్రామ పంచాయతీల సంఖ్య 13,191కు పెరుగుతుంది. కాగా కొత్త పంచాయతీల ఏర్పాటుపై ప్రభుత్వం అధికారికంగా నిర్ణయాన్ని ప్రకటించాల్సి ఉంది.కొత్తగా ఏర్పాటు చేయాలని కోరుతున్న గ్రామపంచాయతీల్లో అత్యధికంగా ఆదిలాబాద్, ఆసిఫాబాద్, ములుగు వంటి ఏజెన్సీ జిల్లాల్లోనే ఉన్నాయని సమాచారం. ఆయా జిల్లాల్లో కొత్త గ్రామ పంచాయతీల ఏర్పాటు కోసం ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీల నుంచి పంచాయతీ రాజ్ శాఖకు విజ్ఞప్తులు రావడంతో ప్రభుత్వం సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తోంది. కొత్త గ్రామ పంచాయతీలపై ఎన్నికలకు ముందు హామీ ఇచ్చామని, ఎలాగైనా



ఏర్పాటుచేసి తీరాలని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు ప్రభుత్వంపై డిమాండ్ చేస్తున్నారు. దీంతో అవసరమైన చోట్ల ఇప్పటికే ప్రతిపాదనలను తీసుకున్న పంచాయతీ రాజ్‌శాఖ పరిశీలన తర్వాత జనాభా దూరం తదితర పారామిటర్ల ఆధారంగా సుమారు 200 కొత్త పంచాయతీల ఏర్పాటు చేయాలనే ఆలోచనకు వచ్చింది. అయితే ప్రస్తుతం ఉన్న నిబంధనల మేరకు తక్కువ జనాభా ఉ ండడంతో చాలా ప్రతిపాదనలను తిరస్కరించి, ఆయా ప్రజాప్రతినిధులకు ఇప్పటికే సమాచారాన్ని ప్రభుత్వం అందించింది.ఒక గ్రామపంచాయతీ ఏర్పాటు చేయాలంటే కనీసం 350 మంది జనాభా ఉండానే నిబంధన కారణంగా ఇబ్బంది ఎదురవుతోంది. 350 జనాభా నిబంధన చాలా చోట్ల అడ్డంకిగా మారింది. ఈ కనీస జనాభా నిబంధనను మార్చయినా అన్నింటికీ ఒకే చెప్పాలని ప్రభుత్వంపై ప్రజాప్రతినిధులు ఒత్తిడి తీసుకొస్తున్నారు. తాము ప్రతిపాదించిన ఒక్క గ్రామాన్ని కూడా తొలగించవద్దని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఏజెన్సీ ప్రాంతాలు ఆయా గ్రామ పంచాయతీలకు దూరంగా ఉండడం వల్ల పాలనాపరమైన సమస్యలు వస్తున్నాయి. అభివృద్ధి విషయంలో తమను నిర్లక్ష్యం చేస్తున్నారని గూడాలు, తండాల ప్రజలు ఆరోపిస్తున్నారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్లు అడిగేందుకు వచ్చిన అభ్యర్థుల ముందు ఇదే డిమాండ్ పెట్టారు. తాము అధికారంలోకి వస్తే గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేస్తామని అభ్యర్థులు హామీ ఇచ్చారు. ఇప్పుడా హామీ నిలుపుకునే అవకాశం రావడంతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పెట్టారు. ఎన్నికలకు ముందే పంచాయతీలను ఏర్పాటు చేస్తే పార్టీకి కూడా కలిసి వస్తుందని కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు చెబుతున్నారు. గూడేలు, తండాలు, అనుబంధ గ్రామాలను కొత్త పంచాయతీలుగా ఏర్పాటు చేస్తే అక్కడి ప్రజలకు దూరభారం కూడా తగ్గుతుంది. కేంద్ర, రాష్ట్రం నుంచి ప్రత్యేక నిధులు కూడా పెరిగి వల్ల అభివృద్ధి చెందే అవకాశం ఉ ంటుందని చెబుతున్నారు.

# గంగుల కోట బద్దలు కొట్టాల్సిందే...

కరీంనగర్, జనవరి 3, ( కరీంనగర్ ప్రాంతంలో రాజకీయ చైతన్యం ఎక్కువ. ఇక్కడ ప్రతిసారి రాజకీయాలు హాట్‌హాట్‌గా ఉ ంటాయి. ప్రస్తుతం ఎలాంటి ఎన్నికలు లేకున్నా అక్కడ రాజకీయాలు హాట్‌హాట్‌గా మారిపోయాయి. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పాగా వేసేందుకు మంత్రి పొన్నం, మాజీ మంత్రి గంగుల తమ వ్యూహాలకు పదును పెడుతున్నారు. ముఖ్యంగా ఈ ఇద్దరు నేతలు కరీంనగర్ ఎన్నికల్లో గతంలో ముఖాముఖి తలపడ్డారు. ఇప్పుడు కరీంనగర్ సిటీ కాంగ్రెస్‌కి మంత్రి పొన్నం ప్రభాకర్ పెద్దదిక్కుగా ఉంటే.. బీఆర్ఎస్‌లో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ చక్రం తిప్పుతున్నారు.2023 ఎన్నికలలో కొన్ని సమీకరణాల కారణంగా కరీంనగర్ నుంచి కాకుండా హుస్నాబాద్ నుంచి పోటీ చేసి విజయం సాధించారు పొన్నం. దానిపై గంగులు కమలాకర్ తనకి భయపడే పొన్నం వేరే ప్రాంతంలో పోటీ చేశారని పలు సందర్భాల్లో విమర్శలు గుప్పించారు. అంతేకాకుండా ఇటీవల అసెంబ్లీ లో కూడా పొన్నం ప్రభాకర్ పై పరోక్షంగా విమర్శలు చేసారు. మంత్రి పొన్నం ప్రభాకర్ కూడ అసెంబ్లీ లో ధీటుగా కౌంటర్ ఇచ్చారు. ఈ విమర్శలు, ప్రతి విమర్శలు అసెంబ్లీకి పరిమితం కాకుండా కరీంనగర్ చుట్టూ కూడా తిరుగుతున్నాయి. రానున్న మున్సిపాల్ కార్పొరేషన్ ఎన్నికలు వీరిద్దరికి కీలకంగా మారాయి.కరీంనగర్‌లో బీఅర్ఎన్ కంచుకోటను బద్దలు కొడతానని గతంలోనే పొన్నం ప్రభాకర్ సవాల్ విసిరారు. గత రెండు ఎన్నికలలో కరీంనగర్ కార్పొరేషన్‌లో బీఅర్ఎస్ హవానే కొనసాగింది. ఆ రెండు ఎన్నికలలో కాంగ్రెస్ గట్టి పోటీ కూడా ఇవ్వలేక పోయింది. కరీంనగర్‌ను వరుసగా నాలుగోసారి ఎమ్మెల్యేగా గెలిచిన గంగుల కమలాకర్ కార్పొరేషన్‌లో కూడా తన పట్టు నిలుపుకుంటూనే వచ్చారు. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలో ఉండడం, పొన్నం మంత్రిగా వ్యవహరిస్తుండడంతో పట్టు సాధించేందుకు ఇదే సరియైన సమయం అని కాంగ్రెస్ భావిస్తుంది. పలువురు బీఅర్ఎస్ కార్పొరేటర్లు కూడా ఇప్పటికే కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.మరోవైపు కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్లో మూడవ సారి కూడా గులాబీ జెండా ఎగురవేసేందుకు గంగుల కమలాకర్ వ్యూహాలకు పదును పెడుతూ కార్పొరేటర్లు చేజారి పోకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. గతంలో చేసిన



స్మార్ట్ సిటి పనులు ఇతర కార్యక్రమాలు తమని గట్టేక్కిస్తాయని గంగుల ధీమాగా కనిపిస్తున్నారు . ఎన్నికలకి ఇంకా సమయం ఉన్నప్పటికి ఇద్దరు నేతలూ ఏ చిన్న అవకాశాన్ని వదిలిపెట్టకుండా జాగ్రత్తలు పడుతున్నారు.పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్‌కి ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికి కరీంనగర్‌పై ప్రత్యేక దృష్టి పెడుతున్నారు. కరీంనగర్‌లో ఏ చిన్నపాటి కార్యక్రమం జరిగినా పాల్గొంటున్నారు. గతంలో బీఅర్ఎస్ హయంలో జరిగిన అభివృద్ధి పనుల్లో అవినీతి జరిగిందని ఆరోపణలు గుప్పిస్తున్నారు. స్మార్ట్ సిటీ పనులలో కూడా అక్రమాలు జరిగాయని ఇప్పటికే విచారణకి ఆదేశించారు. మొత్తానికి ఈ ఇద్దరూ నేతలు కూడా ఏ అవకాశం వచ్చిన పరస్పర విమర్శలతో రాజకీయాన్ని వేడెక్కిస్తున్నారు. చేరికలపై దృష్టి పెడుతున్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలను ఇప్పటి నుంచే సవాల్‌గా తీసుకుని పార్టీ బలోపేతంపై స్పెషల్ ఫోకస్ పెడుతుండటంతో రెండు పార్టీల శ్రేణుల్లో కొత్త ఉత్సాహం కనిపిస్తుంది.

# రైతు కూలీల సాయంపై తర్జన భర్జనలు

ంగల్, జనవరి 3, భూమి లేని రైతు కూలీలకు ఏడాదికి 12వేల రూపాయల ఆర్థిక సాయం అందిస్తామని..ఎన్నికలప్పుడు హామీ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ. అధికారంలోకి వచ్చి ఏడాది అయిపోయింది. రేవంత్ ప్రభుత్వం రెండో ఏడాదిలోకి అడుగుపెట్టింది. దీంతో సంక్రాంతి కానుకగా రైతుభరోసా ఇంప్లిమెంట్ చేయాలని భావిస్తున్నారుఅదే సమయంలో భూమి లేని రైతు కూలీలకు ఆర్థిక సాయం అమలుపై రేవంత్ సర్కార్ కసరత్తు చేస్తోంది. ఒక్క ఎకరా కూడా వ్యవసాయ భూమి లేకుండా, కూలి పనులు చేసుకొని జీవిస్తున్న అత్యంత నిరుపేదలకు ఆర్థిక సాయం చేసే పథకాన్ని ఈ నెలలోనే ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. అయితే రాష్ట్రంలో భూమి లేని రైతు కూలీల్లో అర్హులను గుర్తించడం కష్టతరంగా మారిందని అధికారిక వర్గాలు చెబుతున్నాయి.ఇంటింటి సర్వే లెక్కల ప్రకారం తెలంగాణలో మొత్తం కోటి 16లక్షల కుటుంబాలు ఉన్నాయి. దీంట్లో పట్టాదారు పాసు పుస్తకాలున్న రైతులు 70 లక్షలని రెవెన్యూ రికార్డులు చెబుతున్నాయి. మిగిలిన 46 లక్షల కుటుంబాలకు భూమి లేదు. వీరిలో నిరుపేదలను గుర్తించేందుకు జాతీయ ఉపాధి హామీ కూలీ గుర్తింపు కార్డును ప్రాతిపదికగా తీసుకోవాలని ప్రభుత్వం యోచిస్తోంది.తెలంగాణలో మొత్తం 53 లక్షల మందికి ఉపాధి హామీ గుర్తింపు కార్డులున్నా, వారిలో 32 లక్షల మంది మాత్రమే రోజూ కూలీ పనులకు వెళ్తున్నట్లు కార్డులు చలామణిలో ఉన్నాయి. ఈ కార్డుదారుల్లో భూమి లేని వారు దాదాపు 21 లక్షల నుంచి 23 లక్షల వరకు ఉండొచ్చని ప్రభుత్వం ప్రాథమిక అంచనాకు వచ్చింది. కానీ వీరిని మాత్రమే 12వేల రూపాయల ఆర్థిక సాయానికి అర్హులుగా గుర్తిస్తే..మిగతా వారి నుంచి వ్యతిరేకత వస్తుందన్న ఆందోళన ప్రభుత్వ వర్గాల్లో కనిపిస్తోంది.రైతు కూలీలకు సాయంపై ఏ ప్రాతిపదికన లబ్ధిదారులకు ఆర్థిక సాయం అందజేయాలన్న దానిపై ప్రభుత్వం దగ్గర ఇంకా క్లారిటీ లేదని తెలుస్తోంది. కొంతమంది ఉపాధి హామీ కూలీలను మాత్రమే రైతు కూలీలని అర్హులుగా గుర్తించి, మిగతా వారిని తప్పిస్తే వారిలో వ్యతిరేకత వస్తుందని భావిస్తున్నారట ప్రభుత్వ పెద్దలు. దాని ప్రభావం వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలపై పడుతుందని అంచనా



వేస్తున్నారట.ఒకవేళ ఏ షరతు లేకుండా ప్రస్తుతం ఉపాధి హామీ కూలీలుగా ఉన్న 46 లక్షల మందికి ఏడాదికి 12 వేల చొప్పున చెల్లిస్తే 5వేల 2వందల కోట్లు అవసరం అవుతాయి. అంటే మొదటి విడతలో 6వేల చొప్పున చెల్లించినా 2వేల 600 కోట్లు కావాలి. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ఇంత పెద్ద మొత్తంలో నిధులను చెల్లించే పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం లేదంటున్నారు అధికారులు.అలా కాదని ఉపాధి హామీ పనులకు వెళ్తున్న 23 లక్షల మందికి 12వేల చొప్పున చెల్లిస్తే 2వేల 7వందల కోట్ల రూపాయలు కావాల్సి ఉ ంటుంది. అంటే మొదటి విడతలో 6వేలు చెల్లిస్తే 1350 కోట్లు అవసరం. కాబట్టి ఆర్థిక భారాన్ని దృష్టిలో పెట్టుకుని ఉపాధి హామీ పనులకు వెళ్తున్న వారికి మాత్రమే 12వేల సాయం చేయాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు పంటలు పండించే రైతులతో పాటు, పది ఎకరాలలోపు భూములకు మాత్రమే పెట్టుబడి సాయం ఇవ్వాలనే యోచనలో ఉంది రేవంత్ సర్కార్.అయితే రైతు భరోసా, రైతు కూలీలకు సాయంపై కోత పెడితే పబ్లిక్ రెస్పాన్స్ ఎలా ఉంటుందోనని టెన్షన్ పడుతోంది ప్రభుత్వం. ఇప్పటికే రైతు రుణమాఫీ పూర్తిస్థాయిలో అమలు కాలేదని ప్రతిపక్షం విమర్శిస్తోంది. ఇది కోతల ప్రభుత్వమని ఇప్పటికే అపోజిషన్ అటాక్ చేస్తోంది. ఈ నేపథ్యంలో రైతు భరోసా, రైతు కూలీలకు సాయంపై కసరత్తు చేయడంలో బిజీగా ఉందట తెలంగాణ ప్రభుత్వం. చూడాలి మరి ప్రభుత్వం గైడ్‌లైన్స్ రిలీజ్ చేసిన తర్వాత పబ్లిక్ రెస్పాన్స్ ఎలా ఉంటుందో.

# భారత రాష్ట్రసమతి వర్సెస్ భారత జాతీయ కాంగ్రెస్.... బస్తీ మే సవాల్...

హైదరాబాద్, జనవరి 3, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ గౌడ్ గురువారం బీఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాలు, ఎమ్మెల్సీ కవితకు సవాల్ విసిరారు. బీసీలపై కపటప్రేమను చూపుతున్న కవిత, ముందుగా తన ప్రశ్నలకు సమాధానం చెప్పాలన్నారు.

హైదరాబాద్ వీసీసీ కార్యాలయంలో మహేష్ గౌడ్ మాట్లాడుతూ.. 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ బీసీలను వంచించడమే కాకుండా, వారికి న్యాయంగా అందాల్సిన నిధులను ఏ ఒక్క సంవత్సరంలో కూడా ఖర్చు చేయకుండా వారిని నిట్టనిలువునా ముంచిందని విమర్శించారు. ఇప్పుడు అధికారం కోల్పోయిన తర్వాత బీసీలపై కపట ప్రేమ చూపుతూ కల్వకుంట్ల కుటుంబం వారిపై మొసలికన్నీరు కారుస్తోందన్నారు.బీసీలకు మేలు జరగాలంటే కాంగ్రెస్ పార్టీ మాత్రమే చేయగలదన్న మహేష్ గౌడ్, అధికారం పోయిన తర్వాత బీఆర్ఎస్ కు బీసీలు గుర్తుకొచ్చారన్నారని ఎద్దేవా చేశారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు అన్యాయం చేసి వారి గొంతు కోసింది బీఆర్ఎస్ అన్నారు. లిక్కర్ స్కాంలో మరకంటించుకున్న ఎమ్మెల్సీ కవిత దాన్ని పోగొట్టుకోవడంతో పాటు బీఆర్ఎస్ పార్టీలో ఆమెకు ప్రాధాన్యత తగ్గడంతో ఎటూ పాలుపోని ఆమె, రాజకీయంగా తన ఉనికిని కాపాడుకోవడం కోసం ఇప్పుడు బీసీల పేరిట కపట నాటకం మొదలు పెట్టారని సీరియస్ కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా బీసీ నేతను ఏర్పాటు చేయడం సాధ్యపడుతుందా..? మీ ప్రభుత్వ హయాంలో మంత్రులుగా బీసీలకు ఎంత ప్రాధాన్యతిచ్చారో బహిరంగ రహస్యమేనని విమర్శించారు మహేష్ గౌడ్. మీ పాలనలో బీసీలను అడుగడుగున అణగదొక్కిన మీరు, ఇప్పుడు బీసీ జపం చేయడం దెయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉందన్నారు. బీసీల పేరుతో ధర్నా చేయాలని నిర్ణయించిన మీకు టీపీసీసీ అధ్యక్షులుగా కొన్ని ప్రశ్నలను సంధిస్తున్నానని, మీరు వీటికి సరైన సమాధానం కవిత చెప్పాలన్నారు.

ప్రశ్నలు ఇవే..

– కాంగ్రెస్ పార్టీ కామారెడ్డిలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రస్తుతమున్న రిజర్వేషన్లను 23 శాతం నుండి 42 శాతానికి పెంచడం కోసం చర్యలు తీసుకొని, అందులో భాగంగా సమగ్ర కుటుంబ సర్వే చేపడుతున్నాం

– బీసీలకు రిజర్వేషన్లు పెంచడం ద్వారా పంచాయతీలు, మున్సిపాల్టీల్లో కొత్తగా 23,973 మంది బీసీలకు ప్రాతినిథ్యం లభించే అవకాశాలు కల్పించే విధంగా చర్యలు చేపట్టినందుకు ధర్నా చేస్తున్నారా..?

– స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల ఉప వర్గీకరణకు చర్యలు చేపడుతున్నందుకు ధర్నా చేస్తున్నారా..?

– స్థానిక సంస్థల్లో బీసీలకు కల్పించాల్సిన రిజర్వేషన్ల శాతాన్ని నిర్ధారించడానికి గాను ప్రజా ప్రభుత్వం రిటైర్డ్ ఐఏఎస్ అధికారి భూసాని వెంకటేశ్వరరావు నేతృత్వంలో కమిటీని నియమించినందుకు ధర్నా చేస్తున్నారా..?

– జనాభా ప్రాతిపదికన బీసీలకు అన్ని రంగాల్లో న్యాయం జరిగేందుకు రాష్ట్రంలో కులగణన చేపట్టినందుకు ధర్నా చేస్తున్నారా..?

– గత బీఆర్ఎస్ పాలనతో పోలిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ సంక్షేమ బడ్జెట్ను 2971.32 కోట్ల రూపాయలకు పెంచినందుకు ధర్నా చేస్తున్నారా..?

– కాంగ్రెస్ ప్రభుత్వం గీతన్నల ఆవేదనను గుర్తించి తాడి కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు ధర్నా చేస్తున్నారా..?

– గీతన్నలకు కాంగ్రెస్ ప్రభుత్వం కాటమయ్య రక్షణ కార్మక్రమాన్ని ప్రారంభించినందుకు ధర్నా చేస్తున్నారా..?

– బీసీ సామాజిక వర్గానికి సంబంధించి 10 సంక్షేమ బోర్డులను ఏర్పాటు చేసినందుకు ధర్నా చేస్తున్నారా..?

– ఎమ్బీసీ కార్పొరేషన్కు రూ.400 కోట్లు కేటాయించినందుకు ధర్నా చేస్తున్నారా..?

– మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలల్లోని వివిధ విభాగాల్లో 5136 మంది ఉద్యోగులను నూతనంగా నియమించినందుకు ధర్నా చేస్తున్నారా..?

–బీసీ హాస్టళ్లకు పక్కా భవనాల నిర్మాణాల్లో భాగంగా ఇప్పటికే 20 నిర్మాణాలకు కోసం 100 కోట్ల రూపాయలను కేటాయించినందుకు ధర్నా చేస్తున్నారా..?

? గురుకులాల్లో డైట్ కాస్మోటిక్ చార్జీలు 40 శాతానికి పెంచినందుకు ధర్నా చేస్తున్నారా..?

– 28 యంగ్ ఇండియా ఇంటిగ్రెటెడ్ స్కూల్స్ నూతనంగా ప్రారంభించేందుకు చర్యలు తీసుకున్నందుకు ధర్నా చేస్తున్నారా..?

– బీసీ కార్పొరేషన్ కు ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి 73 కోట్ల రూపాయలను కేటాయించినందుకు ధర్నా చేస్తున్నారా..?

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ సంక్షేమం కోసం అనేక చర్యలు తీసుకుంటుందని, ఓర్వలేని రాజకీయాలు వద్దన్నారు. బీసీల అభివృద్ధి కోసం పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన చర్యలు, ప్రస్తుతం ఏడాది కాంగ్రెస్ ప్రజా పాలనలో చేపట్టిన చర్యలపై బహిరంగ చర్చకు సిద్ధమా అంటూ సవాల్ విసిరారు. బీసీల కోసం మరింత ప్రయోజనకరంగా ఉ ండేలా సలహాలు, సూచనలు ఇవ్వాల్సింది పోయి ధర్నా చేపట్టడం దురదృష్టకరమని మహేష్ గౌడ్ అన్నారు. మరి కవిత వీటికి ఏం సమాధానం ఇస్తారో వేచిచూడాలి.

# ఆపిల్ కిడ్స్ పాఠశాలలో సావిత్రిబాయి జయంతి

కమాన్ పూర్ జనవరి 3,కమాన్ పూర్ మండల కేంద్రంలోనిఆపిల్ కిడ్స్ పాఠశాలలో ఘనముగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలుశుక్రవారం ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనముగా జయంతి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చదువు వెంకటరెడ్డి మాట్లాడుతూ ఆడపిల్లల చదువు కోసం, నిరంతరం పాటుపడిన మహిళ చైతన్య మూర్తి, సమాజంలో రుగ్మతల రూపుమాపేందుకు కృషి చేసిన సంఘసంస్కర్త, దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు చదువుల తల్లి,అని విద్యార్థి విద్యార్థులకు తెలియపరిచారు ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో మహిళ ఉపాధ్యాయురాలను పాఠశాల కరస్పాండెంట్ ఘనంగా సన్మానించారు అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ రాజమణి మాట్లాడుతూ మహిళలు అందరూ అన్ని రంగాల్లో ముందుకు రావాలని తెలియజేశారు మాకు ఈ టీచర్ మృతి ఎంతగానో తృప్తినిస్తుందని దీనికి కారణం సావిత్రిబాయి పూలే అని వారు ఆమె చేసినటువంటి సేవలను కొనియాడారు ఇందులో భాగంగా పాఠశాల ఉపాధ్యాయురాలు భూలక్ష్మి గౌతమి జేబా ఫౌజీయ చామంతి రజిత పాల్గొన్నారు.

# అక్టోపస్ 3వ బెటాలియన్ పాసింగ్ ఔట్ పెరేడ్

రంగారెడ్డిజనవరి 3,రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలోని అక్టోపస్ లో 3వ బేటాలియన్ దీక్షాంతం పెరేడ్ కార్యక్రమానికి రాష్ట్ర ఇంటలిజెన్స్ డీజీపీ శివధర్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరైయారు.

శివధర్ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా 3వ బేటాలియన్ లో శిక్షణ పొందిన 288 మంది కానిస్టేబుల్ కు శుభాకాంక్షలు తెలిపారు. మీ రాకతో రాష్ట్రములో శాంతి భద్రతలు బలోపేతం అవుతయాని ఆశిస్తున్నా. సైబర్, ఆర్థిక, ఉగ్రవాదం వంటి సేవలలో సంవర్ధవంతంగా పనిచెయ్యాలి. శాంతి భద్రత సమయంలో నెలల తరబడి పనిచేయాలిసిన అవసరం ఉంటుంది. శాంతికి భంగం కలిగించే ధర్నాలు, ఉద్యమాలు వంటి వాటిని సంవర్ధంతంగా ఎదురుకోవాలి. పోలీసులకు పరిమితమైన స్వేచ్ఛ మాత్రమే ఉ ంటుంది,రాజకీయం వంటి వాటిలో సభ్యత్వం ఉండరాదు, మనకు పోలీసులకు ఎలాంటి సంఘాలు ఉండవు, పోలీసుల అసోసియేషన్ మాత్రమే ఉంటుందని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని అన్నారు.

భారత 33 రాజ్యాంగం లో నేవి, వాయు, పోలీసులకు కఠినమైన నిబంధనలు ఉయ్యాన్నారు. ఇతర ఉద్యోగాలతో మనం పోల్చుకోవడం సమంజసం కాదు. సోషల్ మీడియాపట్ల పోలీసులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

డిపార్ట్మెంట్ కి ఎలాంటి సమయంలో చెడ్డపేరు తెవొద్దు,ఎలాంటి ప్రలోభాలకు లొంగొద్దు. పోలీసు వ్యవస్థకు గౌరవాన్ని తీసుకొస్తరని ఆశిస్తున్నాని రాష్ట్ర ఇంటలిజెన్స్ డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు.

# రోహిత్‌ను తప్పించామని ఎందుకు చెప్పడం లేదు?: ఆసీస్ మాజీ క్రికెటర్

%ఇంటర్నెట్ డెస్క్: టీమ్‌ఇండియా క్రికెట్‌లో ( ఇప్పుడు ఒకటే చర్చ. సిడ్నీ టెస్టులో రోహిత్ శర్మ ఆడటం లేదు. అతడికి బదులు సారథిగా జస్‌ప్రీత్ బుమ్రా జట్టును నడిపిస్తున్నాడు. 'విశ్రాంతి' పేరుతో రోహితే బెంచ్‌పై కూర్చున్నాడని టాస్ సమయంలో బుమ్రా తెలిపాడు. ఇప్పటికీ తమ కెప్టెన్ అతడేనని వ్యాఖ్యానించాడు. అయితే రవిశాస్త్రి, సునీల్ గావస్కర్ మాత్రం రోహిత్ ( ఇప్పటికే తన చివరి టెస్టును (మెల్‌బోర్న్ వేదికగా) ఆడేశాడంటూ పేర్కొనడం గమనార్హం. ఈ క్రమంలో రోహిత్‌కు విశ్రాంతి అని చెబుతున్నా.. అది తప్పించడమేనని ఆసీస్ మాజీ క్రికెటర్ మార్క్ టేలర్ వ్యాఖ్యానించాడు. భారత మేనేజ్‌మెంట్ తీరుపైనా విమర్శలు గుప్పించాడు.



"రోహిత్‌ను తప్పించారనే నేను ఇప్పటికీ అనుకుంటున్నా. కీలకమైన ఐదో టెస్టు సమయంలో కెప్టెన్ విశ్రాంతి తీసుకోవాలనుకోవడం ఎక్కడా జరగదు. సిరీస్ నిర్ణయాత్మక టెస్టు మ్యాచ్ ఇది. అందుకే, అతడిని తప్పించారు. కానీ, భారత మేనేజ్‌మెంట్ మాత్రం ఆ విషయం చెప్పడం లేదు. దానర్థం అతడు శాశ్వతంగా టెస్టులు ఆడడని కాదు. ఇప్పుడు ఫామ్‌లో లేకపోవడంతో ఈ మ్యాచ్‌ను మిస్ అయ్యాడు. ఇది ప్రొఫెషనల్ క్రికెట్‌లో తప్పదు. కానీ, రోహిత్ విషయంలో ఇది దురదృష్టకరమే" అని టేలర్ తెలిపాడు.

ఇదే తొలిసారేమో: గావస్కర్

"కీలకమైన టెస్టు మ్యాచ్‌లో జట్టు విజయం కోసం రోహిత్ ఇలా ఆలోచించాడు. అతడే కెప్టెన్. ఒక్కోసారి సెలక్టర్, కోచ్, మేనేజర్‌గానూ బాధ్యతలు నిర్వర్తించాల్సి ఉంటుంది. అతడి ఫామ్ దృష్ట్యా.. గిల్ తుది జట్టులో ఉంటే బాగుంటుందని భావించాడు. ఇతర జట్లలో ఇది సాధారణమే. కానీ, భారత్ విషయానికొచ్చేసరికి భిన్నం. ఇలాంటి నిర్ణయం తీసుకున్న తొలి సారథి కూడా రోహిత్ అయ్యుండొచ్చు. నేను కూడా సారథిగా ఉన్నప్పుడు పరుగులు చేయడంలో ఇబ్బందిపడ్డా. అప్పుడు నా ఆర్డర్‌ను మార్చుకొన్నా. మళ్లీ ఫామ్‌ను అందుకొన్నా. రోహిత్ విషయంలో మనం ఇప్పటికే అతడి చివరి టెస్టును చూశామని అనుకుంటున్నా" అని గావస్కర్ వెల్లడించాడు.

సోషల్ మీడియాలో గంభీర్‌పై రోహిత్ ఫ్యాన్స్ ఫైర్

సిడ్నీ టెస్టులో రోహిత్ ఆడకపోవడంతో ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్‌ను టార్గెట్ చేస్తూ సోషల్ మీడియాలో విమర్శలు వస్తున్నాయి. తమ అభిమాన క్రికెటర్‌ను పక్కనపెట్టడంపై రోహిత్ అభిమానులు తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు. ఇదంతా గంభీర్ కావాలనే చేస్తున్నాడని.. జట్టును చీల్చే కుట్ర చేస్తున్నట్లు ఆరోపణలు గుప్పించారు.

# ప్రభ్‌సిమ్రన్ సింగ్ హ్యాట్రిక్ సెంచరీ.. పంజాబ్ అరుదైన రికార్డు

టీమ్‌ఇండియాలో చోటు కోసం ఎదురుచూస్తున్న పంజాబ్ ఓపెనర్ ప్రభ్‌సిమ్రన్ సింగ్ విజయ్ హజారే ట్రోఫీ లో దుమ్మురేపుతున్నాడు. హైదరాబాద్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో ప్రభ్‌సిమ్రన్ (137బీ 105 బంతుల్లో 20 ఫోర్లు, 3 సిక్సులు) శతక్కొట్టాడు. ఇది అతడికి వరుసగా మూడో సెంచరీ కావడం విశేషం. గత రెండు మ్యాచ్‌ల్లో.. ముంబయిపై (150లి), సౌరాష్ట్రపై (125) సెంచరీలు బాదాడు. హైదరాబాద్‌తో మ్యాచ్‌లో అభిషేక్ శర్మ (93బీ 72 బంతుల్లో 7 ఫోర్లు, 6 సిక్సులు) కూడా అదరగొట్టాడు. అభిషేక్, ప్రభ్‌సిమ్రన్ జోడీ తొలి వికెట్‌కు 196 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పింది. రమణ్‌దీప్ సింగ్ (80బీ 53 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్సులు) కూడా దంచికొట్టాడు. అన్మోల్‌ప్రీత్ (46), నేహల్ వధేరా (35) పరుగులు చేశారు. దీంతో పంజాబ్ 50 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 426 పరుగులు చేసింది. ఈ క్రమంలోనే విజయ్ హజారే ట్రోఫీలో ఒకే సీజన్‌లో రెండు సార్లు 400 పైచిలుకు స్కోరు చేసిన తొలి జట్టుగా పంజాబ్ రికార్డు సృష్టించింది.





గత మ్యాచ్‌లో పంజాబ్ సౌరాష్ట్రపై 424/5 స్కోరు చేసిన సంగతి తెలిసిందే. ఆ మ్యాచ్‌లో అభిషేక్ (170బీ 96 బంతుల్లో 22 ఫోర్లు, 8 సిక్సులు) ఆకాశమే హద్దుగా చెలరేగాడు. 425 పరుగుల లక్ష్యఛేదనలో సౌరాష్ట్ర 367 పరుగులకు ఆలౌటైంది.

24 ఏళ్ల ప్రభ్‌సిమ్రన్ ఐపీఎల్‌లోనూ పంజాబ్‌కే ఆడాడు. గత రెండు సీజన్లలో మెరుగైన ప్రదర్శన చేసి జట్టులో కీలక ఆటగాడిగా మారాడు. 2023 సీజన్‌లో ఓ సెంచరీ కూడా చేశాడు. దీంతో 2025 సీజన్‌కు ముందు నిర్వహించిన మెగా వేలానికి ముందు ఇతడిని రూ.4 కోట్లకు పంజాబ్ రిటైన్ చేసుకుంది.

# వన్డే కెప్టెన్‌గా హార్దిక్ పాండ్య? ఛాంపియన్స్ ట్రోఫీలో రోహిత్ లేనట్లేనా?

నూతన సంవత్సరంలో భారత క్రికెట్‌లో సమూల మార్పులు చోటుచేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే రెగ్యులర్ సారథి రోహిత్ శర్మ లేకుండానే ఆస్ట్రేలియాతో అత్యంత కీలకమైన ఐదో టెస్టును భారత్ ఆడుతోంది. రోహిత్‌తోపాటు విరాట్ కోహ్లీ కూడా సుదీర్ఘ ఫార్మాట్‌కు వీడ్కోలు చెబుతారనే వార్తలు వస్తున్నాయి. తాజాగా మరో కథనం క్రికెట్ అభిమానుల్లో కొత్త చర్చకు దారితీసింది. టీమ్‌ఇండియా వన్డే ఫార్మాట్ కెప్టెన్‌గా హార్దిక్ పాండ్యను బీసీసీఐ ఎంపిక చేయబోతోందని క్రీడా వర్గాలు చెబుతున్నాయి. ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్‌కు పాండ్యను కెప్టెన్‌గా చేసి.. ఆ తర్వాత పూర్తిస్థాయి సారథిగా కొనసాగిస్తారని తెలుస్తోంది. అదే జరిగితే.. పాకిస్థాన్ ఆతిథ్యంలో ఫిబ్రవరిలో జరగబోయే ఛాంపియన్స్ ట్రోఫీలో టీమ్‌ఇండియా రోహిత్‌కు బదులు పాండ్య నాయకత్వంలో ఆడాల్సి ఉంటుంది. అప్పుడు రోహిత్ జట్టులో ఆటగాడిగా ఉంటాడా? టెస్టులతోపాటు వన్డేలకూ గుడ్‌బై చెబుతాడా? అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

ఇప్పటికే విరాట్‌తో కలిసి రోహిత్ టీ20లకు వీడ్కోలు చెప్పిన సంగతి తెలిసిందే. ఒకవేళ బీసీసీఐ సిడ్నీ టెస్టు పూర్తయ్యేలోపే హార్దిక్‌ను ప్రకటిస్తే.. రోహిత్ టెస్టులతోపాటు వన్డేలకూ రిటైర్మెంట్ ప్రకటించినా ఆశ్చర్యపోనక్కర్లేదు. మరోవైపు కోహ్లీ పరిస్థితి ఇందుకు భిన్నంగా ఏమీ లేదు. ఇప్పటికే అన్ని ఫార్మాట్లలో కెప్టెన్సీలను వదిలేసిన విరాట్ (%ఎఅతీఫ్ ఖశీష్ట్రశ్రీఱ%) బ్యాటర్‌గానే కొనసాగుతున్నాడు. ఆసీస్ పర్యటనలో తన స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేకపోతున్నాడు. అయితే, ఛాంపియన్స్ ట్రోఫీలోనూ ఆడి ఆ తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాలనే ఆలోచనలో కోహ్లీ ఉన్నట్లు సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. ప్రధాన కోచ్





గౌతమ్ గంభీర్ మాత్రం జట్టుకే ప్రాధాన్యం ఇస్తాడు. ఫామ్‌లో లేకపోతే స్టార్‌నైనా పక్కన పెట్టేందుకు వెనుకాడనని ఇప్పటికే 'రోహిత్' విషయంతో తేలిపోయింది.

మూడు ఫార్మాట్లు.. ముగ్గురు కెప్టెన్లు!

భారత టీ20 జట్టు సారథిగా సూర్యకుమార్ యాదవ్ ఉన్నాడు. అతడి నాయకత్వంలోనే భారత్ ఇటీవలే సిరీస్‌లను ఆడుతోంది. వచ్చే ఏడాది పొట్టి కప్ బరిలోనూ దిగేందుకు ఛాన్స్ ఉంది. ఇక టెస్టులకు రోహిత్ గుడ్‌బై చెబితే.. ఇప్పుడు తాత్కాలిక కెప్టెన్‌గా ఉన్న జస్‌ప్రీత్ బుమ్రాను మేనేజ్‌మెంట్ పూర్తిస్థాయి నాయకుడిగా కొనసాగించే అవకాశం ఉంది. వన్డేలకు హార్దిక్‌ను ప్రకటిస్తే.. అప్పుడు మూడు విభిన్న ఫార్మాట్లకు వేర్వేరు సారథులు ఉన్నట్లు అవుతుంది. భారత క్రికెట్‌లో గతంలో ఎప్పుడూ ఇలా చూడలేదు. పరిమిత ఓవర్ల క్రికెట్ (వన్డేలు, టీ20లు)కు ఒకరు, టెస్టులకు మరొకరు కెప్టెన్సీ చేసిన దాఖలాలు మాత్రమే ఉన్నాయి.


# రోహిత్‌ను తప్పించామని ఎందుకు చెప్పడం లేదు?: ఆసీస్ మాజీ క్రికెటర్

టీమ్‌ఇండియా క్రికెట్‌లో ( ఇప్పుడు ఒకటే చర్చ. సిడ్నీ టెస్టులో రోహిత్ శర్మ ఆడటం లేదు. అతడికి బదులు సారథిగా జస్‌ప్రీత్ బుమ్రా జట్టును నడిపిస్తున్నాడు. 'విశ్రాంతి' పేరుతో రోహితే బెంచ్‌పై కూర్చున్నాడని టాస్ సమయంలో బుమ్రా తెలిపాడు. ఇప్పటికీ తమ కెప్టెన్ అతడేనని వ్యాఖ్యానించాడు. అయితే రవిశాస్త్రి, సునీల్ గావస్కర్ మాత్రం రోహిత్ ఇప్పటికే తన చివరి టెస్టును (మెల్‌బోర్న్ వేదికగా) ఆడేశాడంటూ పేర్కొనడం గమనార్హం. ఈ క్రమంలో రోహిత్‌కు విశ్రాంతి అని చెబుతున్నా.. అది తప్పించడమేనని ఆసీస్ మాజీ క్రికెటర్ మార్క్ టేలర్ వ్యాఖ్యానించాడు. భారత మేనేజ్‌మెంట్ తీరుపైనా విమర్శలు గుప్పించాడు.





"రోహిత్‌ను తప్పించారనే నేను ఇప్పటికీ అనుకుంటున్నా. కీలకమైన ఐదో టెస్టు సమయంలో కెప్టెన్ విశ్రాంతి తీసుకోవాలనుకోవడం ఎక్కడా జరగదు. సిరీస్ నిర్ణయాత్మక టెస్టు మ్యాచ్ ఇది. అందుకే, అతడిని తప్పించారు. కానీ, భారత మేనేజ్‌మెంట్ మాత్రం ఆ విషయం చెప్పడం లేదు. దానర్థం అతడు శాశ్వతంగా టెస్టులు ఆడడని కాదు. ఇప్పుడు ఫామ్‌లో లేకపోవడంతో ఈ మ్యాచ్‌ను మిస్ అయ్యాడు. ఇది ప్రొఫెషనల్ క్రికెట్‌లో తప్పదు. కానీ, రోహిత్ విషయంలో ఇది దురదృష్టకరమే" అని టేలర్ తెలిపాడు.

ఇదే తొలిసారేమో: గావస్కర్

"కీలకమైన టెస్టు మ్యాచ్‌లో జట్టు విజయం కోసం రోహిత్ ఇలా ఆలోచించాడు. అతడే కెప్టెన్. ఒక్కోసారి సెలక్టర్, కోచ్, మేనేజర్‌గానూ బాధ్యతలు నిర్వర్తించాల్సి ఉంటుంది. అతడి ఫామ్ దృష్ట్యా.. గిల్ తుది జట్టులో ఉంటే బాగుంటుందని భావించాడు. ఇతర జట్లలో ఇది సాధారణమే. కానీ, భారత్ విషయానికొచ్చేసరికి భిన్నం. ఇలాంటి నిర్ణయం తీసుకున్న తొలి సారథి కూడా రోహిత్ అయ్యుండొచ్చు. నేను కూడా సారథిగా ఉన్నప్పుడు పరుగులు చేయడంలో ఇబ్బందిపడ్డా. అప్పుడు నా ఆర్డర్‌ను మార్చుకొన్నా. మళ్లీ ఫామ్‌ను అందుకొన్నా. రోహిత్ విషయంలో మనం ఇప్పటికే అతడి చివరి టెస్టును చూశామని అనుకుంటున్నా" అని గావస్కర్ వెల్లడించాడు.

సోషల్ మీడియాలో గంభీర్‌పై రోహిత్ ఫ్యాన్స్ ఫైర్

సిడ్నీ టెస్టులో రోహిత్ ఆడకపోవడంతో ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్‌ను టార్గెట్ చేస్తూ సోషల్ మీడియాలో విమర్శలు వస్తున్నాయి. తమ అభిమాన క్రికెటర్‌ను పక్కనపెట్టడంపై రోహిత్ అభిమానులు తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు. ఇదంతా గంభీర్ కావాలనే చేస్తున్నాడని.. జట్టును చీల్చే కుట్ర చేస్తున్నట్లు ఆరోపణలు గుప్పించారు.


# సిడ్నీ టెస్టు.. రికార్డు స్థాయిలో పోటెత్తిన అభిమానులు

ప్రస్తుతం భారత్, ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న బోర్డర్–గావస్కర్ ట్రోఫీ ( 2024)కి ప్రేక్షకుల నుంచి మునుపెన్నడూ లేనంత ఆదరణ దక్కుతోంది. ప్రతి మ్యాచ్‌కూ అభిమానులు పోటెత్తుతున్నారు. సిరీస్ నిర్ణయాత్మక ఐదో టెస్టు సిడ్నీ ( +తీశీబఅు%) వేదికగా జరుగుతోంది. ఈ స్టేడియం కెపాసిటీ 48,000 కాగా.. ఐదో టెస్టు తొలి రోజు టీ విరామ సమయానికి 47,566 మంది



ప్రేక్షకులు హాజరయ్యారు. ఈ మైదానంలో ఆసీస్, భారత్ మధ్య జరిగిన టెస్టు మ్యాచ్‌ల్లో తొలి రోజు ఇదే అత్యధిక హాజరు కావడం విశేషం. అంతేకాదు 1976 నుంచి సిడ్నీలో మొదటి రోజు ఆటకు ఇంత భారీ స్థాయిలో ప్రేక్షకులు రావడం ఇదే తొలిసారి అని క్రికెట్ ఆస్ట్రేలియా పేర్కొంది.

ఇక్కడ జనవరి, 2004లో ఆసీస్, టీమ్‌ఇండియా మధ్య జరిగిన టెస్టుకు ఫస్ట్ డే 44,901 మంది హాజరయ్యారు. జనవరి, 2007లో ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా మధ్య జరిగిన యాషెస్ టెస్టు ఐదో రోజు ఆటను రికార్డు స్థాయిలో 46,070 మంది వీక్షించారు. భారత్, ఆసీస్ మధ్య ఐదో టెస్టుతో ఈ రెండు రికార్డులు బ్రేక్ అయ్యాయి. మెల్‌బోర్న్‌లో ఇటీవల ముగిసిన బాక్సింగ్ డే టెస్టుకు కూడా అభిమానులు పోటెత్తారు. ఈ మ్యాచ్‌కు తొలి రోజు 87,242, రెండో రోజు 85,147, మూడో రోజు 83,073, నాలుగో రోజు 43,867, ఐదో రోజు 74,362 మంది ప్రేక్షకులు వచ్చారు. దీంతో ఆస్ట్రేలియా క్రికెట్ చరిత్రలోనే అత్యధిక మంది (3,73,691) వీక్షించిన మ్యాచ్‌గా రికార్డు సృష్టించింది. ఈ క్రమంలోనే 87 ఏళ్ల నాటి రికార్డును బద్దలు కొట్టింది. 1937లో ఆరురోజులపాటు జరిగిన యాషెస్ టెస్టును 3,50,534 మంది వీక్షించారు.


ఇక, ఆస్ట్రేలియా, భారత్ మధ్య ఐదో టెస్టు విషయానికొస్తే.. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 185 పరుగులకు ఆలౌటైంది. మొదటి రోజు ఆట ముగిసే సమయానికి ఆసీస్ ఒక వికెట్ నష్టానికి 9 పరుగులు చేసింది. సామ్ కొన్‌స్టాస్ (7లి) క్రీజులో ఉన్నాడు.

# గంభీర్ VS రోహిత్.. కోచ్, కెప్టెన్ మధ్య విభేదాలు

అప్పట్లో ఛాపెల్–గంగూలీ, కొన్నేళ్ల కిందట కుంబ్లే–కోహ్లీ. కోచ్, కెప్టెన్ మధ్య విభేదాలు భారత క్రికెట్లో కల్లోలం సృష్టించాయి. ఇప్పుడు గంభీర్, రోహిత్ శర్మ ద్వయం కూడా అదే దారిలో నడుస్తున్నట్లు కనిపిస్తోంది. వాళ్లిద్దరికీ పొసగట్లేదని అర్థమవుతోంది. టీమ్‌ఇండియా వరుస పరాభవాల నేపథ్యంలో అంతా గందరగోళంగా మారింది. జట్టులో విభేదాలు, ఆటగాళ్ల అసంతృప్తులు, కోచ్‌పై కొందరు ఆటగాళ్లలో విశ్వాసం లోపించడం.. ఇలా డ్రెస్సింగ్‌రూమ్ వాతావరణం ఏమాత్రం ఆరోగ్యకరంగా లేదు. తాజాగా తుది జట్టులో రోహిత్ శర్మ స్థానంపై సందిగ్ధత ఏర్పడడంతో పరిస్థితి మరింత క్షీణించింది. గంభీర్, రోహిత్ మధ్య విభేదాలు కొట్టొచ్చినట్లు కనిపించాయి.

గురువారం మధ్యాహ్నం గంభీర్.. బుమ్రాతో కలిసి సిడ్నీ పిచ్‌ను పరిశీలించాడు. కొన్ని నిమిషాల తర్వాత రోహిత్ వాళ్లతో కలిశాడు. కానీ కోచ్‌కు కెప్టెన్‌కు మధ్య పెద్దగా మాటలే లేవు. మ్యాచ్‌కు ముందు జరిగే విలేకర్ల సమావేశానికి (సాధారణంగా కెప్టెన్ వస్తాడు) గంభీర్ హాజరయ్యాడు. ఆఖరి టెస్టుకు తుది జట్టులో రోహిత్ స్థానాన్ని అతడు ధ్రువీకరించలేదు. పిచ్‌ను పరిశీలించి చెబుతామన్నాడు. "నిజాయితీ, ప్రదర్శనే ఆటగాళ్లు టీమ్‌ఇండియా డ్రెస్సింగ్‌రూమ్‌లో ఉండడానికి ప్రమాణాలు" అని కూడా అన్నాడు. ఆ తర్వాత అతడు బుమ్రాతో సంభాషించడం కనిపించింది. ఎంసీజీలో ఉన్న వాళ్లందరికీ కెప్టెన్, కోచ్‌ల మధ్య సరైన సంబంధాలు లేవని స్పష్టంగా అర్థమైంది. ఫామ్‌లో లేని రోహిత్.. గంభీర్ భవిష్య ప్రణాళికల్లో లేడన్నది కూడా తెలుస్తూనే ఉంది.

సిడ్నీ టెస్టులో రోహిత్‌ను ఆడించి, టెస్టులకు వీడ్కోలు పలికే అవకాశం కల్పిస్తే బాగుంటుందని.. బీసీసీఐలో మంచి పేరున్న ఓ పాలకుడు.. గంభీర్‌తో చెప్పినట్లు సమాచారం. అయితే గంభీర్ మాత్రం సిడ్నీ టెస్టు గెలిచి డబ్ల్యూటీసీ ఫైనల్ రేసులో ఉండడానికి తాను ప్రాధాన్యమిస్తానని స్పష్టం చేశాడు. సాధన తర్వాత సమావేశంలో రోహిత్‌కు విశ్రాంతినివ్వాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. భారత క్రికెట్లో దాని అర్థం.. ముందుగా చెప్పి జట్టు నుంచి తప్పిస్తున్నట్లే.





"తన కెరీర్‌పై రోహిత్ నిర్ణయం తీసుకుంటాడు. అతను రిటైర్మెంట్ ప్రకటిస్తే ఆశ్చర్యపోను. అతనేమీ కుర్రాడిలా మారట్లేదు కదా. ఎంతోమంది ప్రతిభావంతులు జట్టులో చోటు కోసం ఎదురుచూస్తున్నారు. 2024లో 40కి పైగా సగటుతో పరుగులు రాబట్టిన గిల్‌కు తుదిజట్టులో స్థానం లేదు. కాబట్టి రోహిత్ రిటైరైతే నేనేమీ ఆశ్చర్యపోను. అది అతని నిర్ణయం"

# వైసీపీకి షాక్ ఇవ్వనున్న ఎమ్మెల్సీలు

విజయవాడ, జనవరి 3, ఏపీలో అధికారం కోల్పోయిన వైసీపీకి వరుస పెట్టి షాక్‌లు తగులుతున్నాయి. ఓవైపు మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు వలస బాట పడుతుండగా..ఇక సిట్టింగ్ ఎమ్మెల్సీలు కూడా జంపింగ్ జపాంగ్ అంటున్నారు. మండలిలో మెజార్టీ ఉండటంతో ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టే ప్రయత్నం చేస్తున్న వైసీపీకి సొంత పార్టీ ఎమ్మెల్సీలు ఝలక్ ఇస్తున్నారు. పోతుల సునీత, కర్రి పద్మశ్రీ, బల్లి కల్యాణ్ చక్రవర్తి ఇప్పటికే టీడీపీలో చేరారు. ఆ ముగ్గురి రాజీనామాలను మండలి ఛైర్మన్ ఆమోదించలేదు.ఇక లేటెస్ట్‌గా జయమంగళ వెంకటరమణ జనసేన కండువా కప్పుకున్నారు. ఇక రాయలసీమకు చెందిన ఎమ్మెల్సీ, మండలి వైస్ ఛైర్మన్ జకియా ఖానమ్..ఈ మధ్యే కడప పర్యటనకు వెళ్లిన డిప్యూటీ సీఎం పవన్‌ను కలిశారు. అంతకముందు మంత్రి లోకేశ్‌ను కలిశారు జకియా. అయితే టీటీడీ సిఫార్సు లేఖల విషయంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న జకియాను చేర్చుకోవడంపై టీడీపీ ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. అందుకే జనసేనలో చేరే ప్రయత్నాలు ముమ్మరం చేశారట జకియా. ఇక ఇందుకూరి రఘురాజు టీడీపీ కండువా కప్పుకోకపోయినా ఎన్నికల ముందు కూటమి గెలుపునకు సహకరించారు.ఏపీ శాసనమండలిలో 58 మంది సభ్యులకు గాను ప్రస్తుతం వైసీపీకి 30 మంది, టీడీపీకి 9, జనసేనకు 1, పీడీఎఫ్‌కు 2, ఇండిపెండెంట్లు 4, నామినేటెడ్ సభ్యులు 8 మంది ఉన్నారు. అయితే వైసీపీ 30 మంది సభ్యుల్లో చాలా మంది టీడీపీలోకి టచ్‌లోకి వెళ్లినట్లు జరుగుతున్న ప్రచారమే హీట్ పుట్టిస్తోంది. రాయలసీమకు చెందిన ఇద్దరు ముగ్గురు ఎమ్మెల్సీలు టీడీపీలో చేరడానికి సిద్ధమవుతున్నారని టాక్. అదే విధంగా వైసీపీ మద్దతుతో ఉపాధ్యాయ కోటాలో గెలిచిన ఇద్దరు ఎమ్మెల్సీలు కూడా సైకిల్ సవారీకి ఆసక్తిగా ఉన్నారంటున్నారు.అయితే ఎమ్మెల్సీలను పార్టీలో చేర్చుకునే విషయంలో టీడీపీ ఆచితూచి వ్యవహరిస్తోంది. గత ఐదేళ్లలో టీడీపీ లీడర్లు, క్యాడర్‌ను ఇబ్బంది పెట్టిన వారిని ఎట్టి పరిస్థితుల్లో పార్టీలో చేర్చుకోకూడదని భావిస్తున్నారు. అందుకే దాదాపు పది మంది మండలి సభ్యులు టీడీపీలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నా, సైకిల్ పార్టీ గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడం లేదట. ఇదే ఇప్పుడు పొలిటికల్ సర్కిల్స్‌లో హాట్ డిబేట్‌గా మారింది.టీడీపీ డోర్స్ ఓపెన్ చేస్తే మండలిలో



వైసీపీ సీట్ల సంఖ్య తగ్గడం ఖాయమన్న చర్చ జరుగుతోంది. అయితే వైసీపీ బలాన్ని మండలిలో తగ్గించేద్దామని కూటమి వేస్తున్న స్కెచ్‌కు పలువురు ఎమ్మెల్సీలు అట్రాక్ట్ అవుతున్నారు. కొందరు ఎమ్మెల్సీలు అయితే తామంతట తామే..అయితే టీడీపీలో లేకపోతే జనసేనలో చేరేందుకు ఉవ్విళ్లూరుతున్నారటమరోవైపు పార్టీ కండువా మారిస్తే అనర్హత వేటు పడుతుందన్న అంశం తెరమీదకు వస్తోంది. పార్టీ మారిన ఎమ్మెల్సీల విషయంలో వైసీపీ న్యాయపోరాటం చేస్తోంది. మండలి ఛైర్మన్‌కు ఫిర్యాదు చేసి ఒత్తిడి తెస్తుంది. అయితే ఎమ్మెల్సీలు రాజీనామా చేసి పార్టీ మారుతుండటం..వాళ్ల రిజైన్ లెటర్లు మండలి ఛైర్మన్ దగ్గర పెండింగ్‌లో ఉండటంతో ఇప్పటికే పార్టీ మారిన ఎమ్మెల్సీలకు సమస్యలు రావడం లేదు. నలుగురైదుగురు వెళ్లినా ప్రస్తుతానికి అయితే శాసన మండలిలో వైసీపీ సేఫ్‌గానే ఉంది. పెద్ద మొత్తంలో ఎమ్మెల్సీలు పార్టీ మారేందుకు రెడీ అయితే మాత్రం విలీనం వైపు అడుగులు పడే అవకాశం ఉంది. ప్రస్తుతం మండలిలో ప్రతిపక్ష నేతగా వైసీపీని లీడ్ చేస్తున్నారు ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ.గత ఎన్నికల్లో వైసీపీ ఎమ్మెల్యే టికెట్ దక్కని నేతలు కొందరు ఎమ్మెల్సీలు.. తమ సొంత పనుల కోసం, వ్యక్తిగత అవసరాల కోసం జంప్ అవుతున్న వారు మరికొందరు ఉన్నారు. ఇలా అధికారం కోల్పోయిన షాక్ నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న వైసీపీకి వరుస ఝలక్‌లు ఇబ్బందికి గురి చేస్తున్నాయి. చూడాలి మరి రాబోయే రోజుల్లో ఇంకా వైసీపీ లీడర్లు ఎవరో..కూటమి టార్గెట్‌లో ఉన్న నేతలెవరో.

# ఏడాదిలో 1365 కోట్ల హుండీ ఆదాయం

తిరుమల, జనవరి 3, ( 2024 ఏడాదిలో తిరుమల శ్రీవారికి వచ్చిన హుండీ ఆదాయం వివరాలను తిరుమల తిరుపతి దేవస్థానం ప్రకటించింది. శ్రీవారికి హుండీ ద్వారా రూ.1,365 కోట్ల ఆదాయం వచ్చినట్లు పేర్కొంది. మొత్తం 2.55 కోట్ల మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారని టీటీడీ ప్రకటించింది. 99 లక్షల మంది తలనీలాలు సమర్పించారని తెలిపింది. 6.30 కోట్ల మంది అన్నప్రసాదం స్వీకరించారని? మొత్తం 12.44 కోట్ల లడ్డూలు విక్రయించినట్లు పేర్కొంది.ఇక నూతన సంవత్సరం వేళ జనవరి 1, 2025వ తేదీన తిరుమల శ్రీవారి 69,630 భక్తులు దర్శించుకున్నారు. 18,965 మంది తలనీలాలను సమర్పించగా? రూ. 3.13 కోట్లు హుండీ కానుకలు వచ్చినట్లు టీటీడీ పేర్కొంది..తిరుమలలో వైకుంఠ ఏకాదశికి టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. ఈ సమయంలో అన్నిరకాల ప్రివిలేజ్డ్ దర్శనాలు రద్దు చేస్తున్నట్లు టీటీడీ స్పష్టం చేసింది. వైకుంఠ ద్వార దర్శనం కోసం భక్తులకు టైంస్లాట్ టోకెన్లు జారీ చేస్తున్నట్లు పేర్కొంది.వైకుంఠ ద్వార దర్శనం కొరకు భక్తులు క్యూలైన్లలో ఎక్కువ సమయం వేచి ఉండాల్సిన అవసరం లేకుండా భక్తులకు టైంస్లాట్ టోకెన్లు జారీ చేస్తారు. ఆన్‌లైన్‌లో దర్శనం బుక్ చేసుకున్న దాతలను రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శన క్యూలైన్ ద్వారా దర్శనానికి అనుమతిస్తారు. సామాన్య భక్తుల సౌకర్యార్థం జనవరి 8 నుండి 11వ తేదీ వరకు దాతలకు గదుల కేటాయింపు ఉండదు. మిగతారోజుల్లో దాతలు యథావిధిగా గదులు బుక్ చేసుకోవచ్చు.జనవరి 10, 11, 12 తేదీలకు సంబంధించి మొదటి మూడు రోజులకు జనవరి 9వ తేదీన ఉదయం 5 గం.ల నుండి 1.20 లక్షల టోకెన్లు జారీ చేస్తారు. తదుపరి రోజులకు (13 నుండి 19వ తేదీ వరకు) ఏ రోజుకారోజు ముందు రోజు భూదేవి కాంప్లెక్స్, శ్రీనివాసం, విష్ణు నివాసంలలో టోకెన్లు జారీ చేస్తారు. దర్శన టోకెన్లు గల భక్తులను మాత్రమే తిరుమల శ్రీవారి దర్శనానికి అనుమతించడం జరుగుతుంది. చంటిపిల్లల తల్లిదండ్రులతో పాటు వృద్ధులు, దివ్యాంగులు, ఎన్ఆర్ఐ, రక్షణ సిబ్బంది తదితర ప్రత్యేక దర్శనాలను ఈ పది రోజులపాటు రద్దు చేయడమైనది.భక్తుల అధిక రద్దీ దృష్ట్యా ఈ 10 రోజులలో వీఐపీ బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలు స్వీకరించబడవు, అయితే ప్రోటోకాల్ పరిధిలోని ప్రముఖులు స్వయంగా వస్తే వారికి మాత్రం శ్రీవారి దర్శనం కల్పించడం జరుగుతుంది. జనవరి 7న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగుతుంది. జనవరి 10న వైకుంఠ ఏకాదశి నాడు ఉదయం 9 నుండి 11 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారు స్వర్ణరథంపై ఆలయ నాలుగుమాడ



వీధులలో భక్తులకు దర్శనమిస్తారు. జనవరి 11న వైకుంఠ ద్వాదశి సందర్భంగా ఉదయం 5.30 నుండి 6.30 గంటల వరకు చక్రస్నానం నిర్వహిస్తారు.

కిటకిటలాడుతున్న కొండ

తిరుమలలో భక్తుల రద్దీ ఒక్కసారిగా పెరిగింది. శుక్రవారం కావడంతో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. జనవరి 1వ తేదీ నుంచి తిరుమలలో భక్తుల రద్దీ ఎక్కువగానే ఉంది. కొత్త ఏడాది ఏడుకొండలవాడిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరుతున్నారు. అదే సమయంలో దర్శన సమయం కూడా ఆలస్యమవుతుంది. కంపార్ట్ మెంట్ లలో భక్తులు శ్రీవారి దర్శనం కోసం వేచి ఉన్నారు. ఇక ఈ నెల 10వ తేదీ నుంచి వైకుంఠ ద్వార దర్శనాలు ఉండటంతో తిరుమల రద్దీ మరింత ఎక్కువగా ఉంది. ఇప్పటికే లక్షల్లో టిక్కెట్లు అమ్ముడుపోయాయి. వైకుంఠం ద్వార దర్శనం ఈ నెల 10వ తేదీ నుంచి 19వ తేదీ వరకూ ఉంటుంది. ఉత్తర ద్వార దర్శనం నుంచి స్వామి వీక్షించేందుకు దేశం నలుమూలల నుంచి భక్తులు తిరుమలకు చేరుకుంటారని తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు అంచనా వేస్తున్నారు. ఆ మేరకు ఇప్పటి నుంచే దానికి సంబంధించిన ఏర్పాట్లను చేస్తున్నారు. రద్దీ ఎక్కువగా ఉన్న సమయంలో వీఐపీ బ్రేక్ దర్శనాలను కూడా తగ్గించేందుకు టీటీడీ సిద్ధమయింది. సిఫార్సు లేఖలను కూడా ఈ సమయంలో పెద్దగా అనుమతించబోరని అంటున్నారు. ఇప్పటికే టిక్కెట్లు హాట్ కేకుల్లా అమ్ముడు పోయాయి. మరొకవైపు ఇంకో లక్ష టిక్కెట్లను తిరుమల, తిరుపతిలో కౌంటర్లు ఏర్పాటు చేసి విక్రయించడానికి టీటీడీ సిద్ధమవుతుంది. వైకుంఠ ద్వార దర్శనం చేసుకోలేని భక్తులు ముందుగానే వచ్చి తిరుమల ఏడుకొండల వాడిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకుంటున్నారు.

# ముందుకు సాగేదెలా...

విజయవాడ, జనవరి 3, వైసీపీ అధినేత జగన్ కు ఇప్పుడు ఎన్నడూలేని విధంగా భయం పట్టుకుంది. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. బీజేపీయే జమిలి ఎన్నికలు జరిగినా అధికారంలోకి వచ్చే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇదే సమయంలో తనకు ఇక ఆంధ్రప్రదేశ్ లో గెలుపునకు అవకాశం లేదన్న భయం ఆయను వెంటాడుతుందని చెబుతున్నారు. జగన్ బీజేపీ పెద్దలతో సఖ్యత గా ఉన్నప్పటికీ ఆ పార్టీతో నేరుగా సంబంధాలు మాత్రం పెట్టుకోలేదు. పొత్తు కుదుర్చుకోకపోవడం వల్లనే మొన్నటి ఎన్నికల్లో ఓటమి పాలయ్యామని గట్టిగా నమ్ముతున్నారు. వచ్చే ఎన్నికల్లోనూ మళ్లీ అదే కూటమితో పోటీ పడి తన పార్టీ విజయం వైపు వెళుతుందా? అన్న అనుమానం క్యాడర్ తో పాటు లీడర్ లోనూ కలుగుతుంది. ఎన్నికల ఫలితాలు వచ్చినప్పుడే జగన్ ఈవీఎంల మీద నెపం నెట్టారు. ఈవీఎంల ద్వారా మ్యాజిక్ చేయకపోతే కూటమికి అంత భారీ స్థాయిలో విజయం దక్కేది కాదని, అదే సమయంలో తమకు కూడా అంత తక్కువ సంఖ్యలో సీట్లు వచ్చేవి కావని నమ్ముతున్నారు. మహారాష్ట్ర ఎన్నికల్లోనూ బీజేపీ విజయం సాధించడం వెనక ఈవీఎంలే కారణమని చెబుతున్నారు. అనేక ఆరోపణలు వినిపిస్తున్న నేపథ్యంలో జమిలి ఎన్నికలు వచ్చినప్పటికీ ఈసారి కూడా తనకు విజయం దక్కే అవకాశాలు ఎంత వరకూ ఉన్నాయన్న దానిపై అనేక అనుమానాలు వైసీపీ నేతల్లో వ్యక్తమవుతున్నాయి. కూటమి బలంగా ఉండటంతో పాటు బీజేపీతో కలసి ఉండటంతో వచ్చే ఎన్నికల్లోనూ అధికారానికి దూరంగా ఉంటామని భావిస్తున్నారు. అది గ్రహించి వైసీపీ నుంచి కీలక నేతలు పార్టీని వీడి వెళ్లిపోతున్నారన్నది కూడా జగన్ దృష్టికి వచ్చిందట. కూటమిని వచ్చే ఎన్నికల్లోనూ ఎదుర్కొనడం కష్టమని భావించిన నేతలు తమ దారి తాము చూసుకుంటున్నారు. జగన్ కు ఇప్పుడు బీజేపీ నేరుగా సాయం అందించే పరిస్థితుల్లో మాత్రం లేదు. అధికారంలో లేకపోవడంతో పాటు చంద్రబాబు, పవన్ కల్యాణ్ నుంచి మద్దతు పుష్కలంగా ఉండటంతో జగన్ ను పార్టీ కేంద్ర నాయకత్వం కూడా పట్టించుకోవడం మానేసిందంటున్నారు. అంతేకాకుండా జగన్ పార్టీ వల్ల బీజేపీకి పరోక్షంగా, ప్రత్యక్షంగా ఉపయోగం ఏమీ లేనందున జగన్ ను దూరం పెట్టారంటున్నారు. ఢిల్లీలో వైసీపీకి చెందిన నేతలు చేసిన సయోధ్య ప్రయత్నాలు కూడా ఫలించలేదని చెబుతున్నారు ఈ క్రమంలోనే ఈ గండం నుంచి బయటపెడేదెలా? అన్నది జగన్ కు అర్థం కాకుండా ఉంది. కీలక నేతలు వెళ్లిపోయినా క్యాడర్ లో నుంచి లీడర్లను ఎంపిక చేస్తున్నప్పటికీ వారు ఎంత వరకూ విజయం దిశగా పయనిస్తారన్నది పెద్దడౌటు. పర్చూరు నియోజకవర్గంలో గాదె కుటుంబానికి మళ్లీ టిక్కెట్ ఇవ్వడం కూడా ఇందులో భాగమేనంటున్నారు. అదే సమయంలో ఇటు గెలుపుపై అనుమానాలు, అటు కేసులు చుట్టుముడతాయన్న సమాచారంతో జగన్ కొంత ఇబ్బంది పడుతున్నారని తెలిసింది. లాబీయింగ్ చేసేందుకు కూడా జగన్ కు దారులు మూసుకుపోయాయని, ఈ తరుణంలో మరోసారి ఓటమి పాలయితే ఇక పార్టీని చాపచుట్టేయాల్సిందేనంటున్నారు. అదే జగన్ బెంగ.. అసలు భయమన్నది పార్టీ వర్గాల ద్వారా తెలుస్తున్న విషయం.

# ఆ మూడింటిపైనే ఆశలు

విజయవాడ,జనవరి 3, ( రాష్ట్ర విభజన జరిగి 2014 తర్వాత ముఖ్యమంత్రి అయిన తర్వాత నుంచి కేవలం మూడు అంశాలనే ఎక్కువగా ప్రస్తావిస్తున్నారు. నాడు ఐదేళ్లలో ఆ మూడు పనులు పూర్తి చేయలేకపోయారు. అందులో ఒకటి రాజధాని అమరావతి. రెండోది పోలవరం. మూడోది నదుల అనుసంధానం. ఇప్పుడు 2024లోనూ అవే సబ్జెక్టులు ఏపీ చుట్టూ తిరుగుతున్నాయి. కాదు.. కాదు.. చంద్రబాబు వాటిని ఏమాత్రం మర్చిపోలేదు. వాటి వెనక పడుతున్నారు. ఆ మూడింటి గురించే ఎక్కువగా ప్రస్తావిస్తుంటారు. ? వేదిక ఎక్కడయినా... ఏ సభలో ఆయన ప్రసంగించినా... అది వేదిక ఎక్కడయినా.. ఏపీలోనైనా.. విదేశాల్లోనైనా ఈ మూడు అంశాలు ప్రస్తావనకు రాకుండా ఆగవు. అయితే ఈసారి మాత్రం అమరావతిపై కొంత అడుగులు వేస్తున్నట్లే కనిపిస్తుంది. ఎక్కడ పట్టినా ఆయన అమరావతి గురించి మాత్రమే ప్రస్తావిస్తున్నారు. రాజధాని నిర్మాణం పూర్తయితే సంపద దానంతట అదే పెరుగుతుందని ఆయన భావిస్తున్నారు. కానీ మళ్లీ హైకోర్టు, అసెంబ్లీ భవనాల నిర్మాణాలను చేపడుతున్నారు. అలాగే రహదారుల నిర్మాణం కూడా పూర్తి కావాలని సంకల్పించారు. ఈ నెలలోనే పనులను ప్రారంభించేందుకు సిద్ధమవుతారు. ప్రతిష్టాత్మకమైన సంస్థలను అమరావతికి తెచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అక్కడే ఆయన ఐదు ఎకరాలను కొనుగోలు చేసి ఇంటి నిర్మాణం చేపడతానని ప్రకటించి ఇక్కడి భూములకు హైప్ తెచ్చే ప్రయత్నంచేశారు.. ఇక పోలవరం పనులను కూడా ఈ నెలలోనే ప్రారంభించాలని రెడీ అవుతున్నారు. ఇటీవల పోలవరం ప్రాజెక్టును సందర్శించి సమీక్ష చేసిన అనంతరం ఆయన జనవరి నెల నుంచి పనులు ప్రారంభించాలని అధికారులకు టైం బౌండ్ కార్యక్రమాన్ని కూడా నిర్దేశించారు. పోలవరం నిర్మాణ పనులను ఈసారైనా పూర్తిచేయగలరా? అన్న అనుమానం టీడీపీ నేతల్లోనే వ్యక్తమవుతుంది. ఎందుకంటే భారీ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కావాలంటే కేంద్ర ప్రభుత్వం నుంచి పూర్తిస్థాయిలో సహకారం కావాల్సి ఉంటుంది. నిర్వాసితులకు పరిహారం, పునరావాసం వంటివి కల్పించాల్సి ఉంటుంది. వీటన్నింటినీ అధిగమించుకుని ఈ టర్మ్ లో దానిని పూర్తిచేయగలిగితేనే చంద్రబాబుకు రాజకీయంగా ఇబ్బందులుండవు మరోవైపు నదుల అనుసంధానం గురించి కూడా పదే పదే ప్రస్తావిస్తుంటారు. గోదావరి నది నీటిని రాష్ట్ర మంతటా నింపి ఆయకట్టు పెంచాలన్నది ఆయన ఆకాంక్ష. దానికి జలహారతి అని పేరు పెట్టారు. మరి దీనిని ప్రారంభించాలంటే వేల కోట్ల రూపాయల నిధులు అవసమవుతాయి. ప్రాజెక్టుల నిర్మాణం,నిర్వహణ ప్రయివేటు సంస్థలకు అప్పగించాలనుకుంటున్నారన్న విమర్శలు కూడా ఆయన లెక్కచేయడం లేదు. తాను అనుకున్నదే చేస్తానని చెబుతున్నారు. ఈ మూడు అంశాలకు సంబంధించి వేల కోట్ల రూపాయలు వెచ్చించేందుకు సిద్ధమయిన చంద్రబాబు సూపర్ సిక్స్ హామీల అమలుకు వచ్చేసరికి మాత్రం బీదపలుకులు పలుకుతుండటంపై ప్రజల్లో ఒకరకమైన అసంతృప్తి నెలకొంది. కానీ చంద్రబాబు మాత్రం ఈ మూడు అంశాలనే ముందుకు తెస్తూ ఆ విధంగా ముందుకు వెళుతున్నారన్నమాట

మంత్రులకు క్లాస్

అదే సయమంలో కేబినెట్ లో అధికారిక చర్చముగిసిన తర్వాత ప్రత్యేకంగా చంద్రబాబు నాయుడు మంత్రులతో సమావేశమయ్యారు. అయితే ఈ సందర్భంగా మంత్రులకు క్లాస్ పీకినట్లు తెలిసింది. ఆరు నెలలు కావస్తున్నప్పటికీ ఇంకా పనితీరు మెరుగుపర్చుకోక పోవడంపై ఒకింత అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. సీనియర్లను పక్కన పెట్టి జూనియర్లయినా పార్టీకి, ఇటు ప్రభుత్వానికి ఉపయోగపడతారని భావించి కేబినెట్ లో చోటు కల్పిస్తే కనీస బాధ్యతలేకుండా వ్యవహరించడమేంటని ప్రశ్నించినట్లు తెలిసింది. కొందరి పేర్లు పెట్టి మరీ ఇలాగయితే తాను తీవ్రమైన నిర్ణయాలను తీసుకోవాల్సి ఉంటుందని, ఎప్పటికప్పుడు తప్పులు కౌంట్ అవుతున్నాయని కూడా చంద్రబాబు హెచ్చరించినట్లు సమాచారం.

# ఎర్రచందనం దొంగల ఆటకట్టించిన పోలీసులు



తిరుపతి, జనవరి 3, ( పుష్ప సినిమా ఫీవర్ ఏమో కానీ, ఇటీవల పుష్పాల ఆట కట్టించేందుకు పోలీసులు మాత్రం, సినిమాలోని పోలీస్ ఆఫీసర్ పాత్ర షేకావత్ కంటే వేగంగా పావులు కదుపుతున్నారు. దీనితో పుష్పలు ఇట్టే పోలీసులకు చిక్కుతున్నారని చెప్పవచ్చు. శ్రీ శ్రీనివాసుడు వెలసిన తిరుమల నుండి ఎర్రచందనం దుంగలను రవాణా చేస్తూ, పలువురు స్మగ్లర్లు టీటీడీ విజిలెన్స్ అధికారులకు గురువారం పట్టుబడ్డారు.శేషాచలం అడవుల్లో నుండి ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తున్న ముఠాను అటవీ శాఖ, టీటీడీ విజిలెన్స్ అధికారులు మాటు వేసి పట్టుకున్నారు. తిరుమల నుండి ఎర్రచందనం అక్రమ రవాణా సాగుతుందని టీటీడీ విజిలెన్స్ అధికారులకు సమాచారం అందింది. దీనితో పక్కా ప్రణాళిక రచించి అటవీ అధికారులు, స్మగ్లర్ల ఆట కట్టించారు.కారులో అక్రమంగా ఎర్రచందనం రవాణా అవుతున్నట్లు సమాచారం అందుకొని, వాహన తనిఖీల నిమిత్తం కారును శిలా తోరణము సమీపంలో నిలిపివేశారు. కారును తనిఖీ చేయగా, వెనుక సీటులో గ్రేడ్-ఏ కు చెందిన ఎర్రచందనం దుంగలు పోలీసులకు కారులో కంటపడ్డాయి. ఓవైపు తనిఖీలు జరుగుతుండగా, మరోవైపు కారు డ్రైవర్ తప్పించుకునే ప్రయత్నం చేశాడు.గమనించిన సిబ్బంది వెంటనే అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకొని, కారును సీజ్ చేసినట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు. పవిత్రమైన తిరుమల నుండి ఎర్రచందనం అక్రమ రవాణా సాగుతున్నట్లు సమాచారం అందుకున్న అధికారులు పక్కా ప్రణాళికతో స్మగ్లర్ల ఆట కట్టించారు. అయితే స్వాధీనం చేసుకున్న ఎర్రచందనం దుంగల విలువ తెలియాల్సి ఉంది

## రెండు బెల్టు షాపుల మధ్య పోటీతత్వం..

సూర్యాపేట జనవరి 3, జిల్లా కేంద్రంలోని గాంధీనగర్ లోని పెద్దమ్మతల్లి దేవాలయం సమీపంలో "జక్కలి అంజమ్మ", "బాలెంల నాగమ్మ" కుటుంబాలు పక్కపక్కనే కిరాణా దుకాణాలు నిర్వహిస్తూ.. అందులో గుట్టుచప్పుడు కాకుండా మద్యం విక్రయిస్తున్నారు. వ్యాపార విషయంలో.. వీరిద్దరి మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. ఇదే విషయంలో.. మంగళవారం రాత్రి ఇరువర్గాల కుటుంబ సభ్యులు ఘర్షణ పడ్డారు. మరుసటి రోజున 'బాలెంల నాగమ్మ' తో పాటు మరో పదిమంది.. 'జక్కలి అంజమ్మ' దుకాణంపైకి వెళ్లి.. ఆమెతోపాటు భర్త రమేష్, కుమారుడు విగ్నేష్, సహా మరో ముగ్గురిపై దాడికి పాల్పడ్డారు. దాడి ఘటనకు సంబంధించిన దృశ్యాలు సీసీ కెమెరాలు నిక్షిప్తమయ్యాయి. ఈ దృశ్యాలు సామాజిక మధ్యమాల్లో వైరల్ గా మారాయి. ఇదిలా ఉండగా.. దాడికి పాల్పడిన వారిలో నోముల శివాని యువకులపై.. జక్కరి అంజమ్మ వర్గీయులు గురువారం ప్రతి దాడికి పాల్పడ్డారు.

# సీఐఎస్ఎఫ్ జవాన్ల కవాతు

° కింద్రాబాద్.. జనవరి 3,హకీంపేటలోని జాతీయ పారిశ్రామిక భద్రత విపత్తు నిర్వహణ సంస్థ లో సిఐఎస్ఎఫ్ కానిస్టేబుళ్ళ పాసింగ్ అవుట్ పరేడ్ విన్యాసాలు ఆకట్టుకున్నాయి. నిసా సంస్థలో సిఐఎస్ఎఫ్ కానిస్టేబుల్ గా శిక్షణ పూర్తి చేసుకున్న 1300 మంది కానిస్టేబుళ్లు కవాతు నిర్వహించారు. సిఐఎస్ఎఫ్ డిజి రాజ్వీందర్ సింగ్ సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. 31వ బ్యాచ్ కు చెందిన కానిస్టేబుల్లు అత్యాధునిక ఆయుధాలు, గ్లాక్ పిస్టల్ లాంటి ఆయుధాలు వినియోగంలో పూర్తిస్థాయిలో తర్ఫీదు పొందారు. ఈ సందర్భంగా వారు చేసిన విన్యాసాలు చూపరులను విశేషంగా అలరించాయి. అగ్నిమాపక శాఖలో పని చేయనున్న కానిస్టేబుళ్లు 27 వారాలపాటు పలు రకాల అంశాలకు శిక్షణ పొందారు. కానిస్టేబుల్ల మాక్ డ్రిల్ విన్యాసాలు అలరించాయి. పాసింగ్ ఔట్ పరేడ్ లో శిక్షణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కానిస్టేబుళ్లకు పురస్కారాలు అందచేశారు. ఈ సందర్భంగా సిఐఎస్ఎఫ్ డిజి రాజ్వీందర్ సింగ్ మాట్లాడుతూ పాసింగ్ ఔట్ పరేడ్ చేసి ఉద్యోగాల్లో చేరనున్న కానిస్టేబుళ్లకు శుభాకాంక్షలు తెలిపారు. అగ్నిమాపక విభాగంలో సేవలందించే విషయంలో ప్రాణాలకు ఎదురొడ్డి పోరాడాలని నూతన క్యాడేట్లలో స్ఫూర్తిని నింపారు. అగ్నిమాపక విభాగాన్ని పటిష్టపరిచామని దేశంలో విపత్తు నిర్వహణలో కీలక భూమిక పోషించాలని పిలుపునిచ్చారు. నైపుణ్యం శిక్షణ శారీరక దారుఢ్యాన్ని కాపాడుకుంటూ నీతి నిజాయితీ, దేశభక్తి భావంతో పనిచేయాలని సూచించారు. ప్రతిమాపక విభాగంలో సైతం అధునాతన విజ్ఞానాన్ని తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. కానిస్టేబుల్ కు అత్యద్భుతమైన శిక్షణ అందించిన నిసా కు అభినందనలు తెలిపారు.

## హోంవర్క్ చేయలేదని విద్యార్థిని కొట్టిన టీచర్

ఉప్పల్ జనవరి 3,రామంతపూర్, గణేష్ నగర్ లోని కాకతీయ హైస్కూల్లో ఏడవ తరగతి చదువుతున్న 13 సంవత్సరాల విద్యార్థి పై మ్యాథ్స్ సబ్జెక్టు టీచర్ ఘన్ శ్యామ్ దాడి కి దిగాడు. క్లాస్ కు జియోమెట్రీ బాక్స్ తీసుకు రాలేదని, హోంవర్క్ చేయలేదనే కారణంతో చితకబాదాడు. దాంతో విద్యార్థికి భుజం పైన తీవ్ర గాయాలు అయ్యాయి. విద్యార్థి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఏడాదంతా స్టార్స్ హంగామా

ఎవరేమనుకున్నా.. కథానాయకులే సినిమాలకు కళా కాంతి. హీరోలు ఎన్ని సినిమాలు చేస్తే.. సినీ పరిశ్రమ అంత కళకళలాడుతుంది. ఇసుమంత కూడా దీన్ని కాదనలేం. ఒకప్పుడు ఒక్కో హీరో ఏడాదికి అరడజనుకు పైనే సినిమాలు చేసేవాళ్లు. ఇప్పుడైతే ఆ పరిస్థితి లేదు. క్వాలిటీ మోజు.. పానిండియా క్రేజు పెరిగిపోయి.. బడ్జెట్ అమాంతం కొండెక్కి కూర్చుంది. దాంతో ఒక్కో సినిమా తీయడానికే ఏడాది



పడుతున్నది. ఈ కారణంగా కొందరు స్టార్ల సినిమాలు ఒక్కో ఏడాదిలో విడుదలే కావడంలేదు. 2024లో అసలు సినిమాలే లేని హీరోలు అయిదారుగురున్నారు. అయితే.. 2025 మాత్రం పరిస్థితి అలాలేదు. స్టార్ హీరోల సినిమాలతో రెండు తెలుగు రాష్ట్రాల్లోని థియేటర్లన్నీ కళకళలాడబోతున్నాయి. ఈ ఏడాది ఇద్దరు హీరోలు మినహా.. దాదాపు అందరు హీరోల సినిమాలు విడుదల కానుండటం విశేషం. ఆ సంగతేంటో తెలుసుకుందా పదండి..

గత ఏడాది చిరంజీవి నటించిన ఒక్క సినిమా కూడా లేదు. ఈ ఏడాది ఆయన 'విశ్వంభర'తో రానున్నారు. వశిష్ట దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా మే 9న విడుదల కానున్నట్లు తెలుస్తున్నది. అలాగే.. అనిల్ రావిపూడి, శ్రీకాంత్ ఓదెల కథలకు కూడా మెగాస్టార్ పచ్చజెండా ఊపేశారు. ఈ ఏడాదంతా ఆ సినిమాల పనిలో బిజీగా ఉంటారాయన.

ఇక హ్యాట్రిక్ స్టార్ నందమూరి బాలకృష్ణకు గత ఏడాదంతా ఎన్నికల హడావిడే సరిపోయింది. అందుకే ఒక్క సినిమా కూడా ఆయనది రిలీజ్ కాలేదు. అయితే.. ఈ ఏడాది ప్రథమంలోనే 'డాకు మహారాజ్'గా ప్రేక్షకుల్ని పలకరించ నున్నారాయన. మరోవైపు 'అఖండ' సీక్వెల్ 'అఖండ %-% తాండవం' షూటింగ్ కూడా జరుగుతున్నది. ఈ ఏడాది దసరాకల్లా ఆ సినిమాను తెచ్చేందుకు దర్శకుడు బోయపాటి కసరత్తులు చేస్తున్నారు.

గత ఏడాది విడుదలైన నాగార్జున ఏకైక సినిమా 'నా సామిరంగ'. ఈ ఏడాది మాత్రం ఆయనవి రెండు సినిమాలు విడుదల కానున్నాయి. వాటిలో ఒకటి 'కుబేరా'. ధనుష్ హీరోగా శేఖర్ కమ్ముల దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాలో నాగార్జున కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇక, రెండో సినిమా రజనీకాంత్ 'కూలీ'. లోకేష్ కనకరాజ్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాలో నాగార్జున విలన్‌గా నటిస్తున్నారని వార్తలొస్తున్నాయి. ఈ రెండూ కూడా కోలీవుడ్‌కి చెందిన పానిండియా సినిమాలే కావడం గమనార్హం.

గత ఏడాది 'సైంధవ్'గా ఉద్వేగపూరితంగా కనిపించిన వెంకీ.. ఈ ఏడాది మాత్రం సంక్రాంతి శోభనంతా తనలోనే నింపుకొని 'సంక్రాంతికి వస్తున్నాం' అంటూ ప్రేక్షకుల్ని పలకరించనున్నారు. అనిల్ రావిపూడి దర్శకత్వం వహించిన ఈ సినిమాపై అంచనాలు ఓ రేంజ్‌లో ఉన్నాయి.

ఇక గత ఏడాది ఒక్క సినిమా కూడా చేయని మరో హీరో పవన్‌కల్యాణ్. ఆయన కూడా పాలిటిక్స్‌లో బిజీగా ఉండటం వల్లే సినిమాలు చేయలేదు. ఈ ఏడాది ఏకంగా ఆయన నుంచి రెండు సినిమాలు రానున్నాయి. ఒకటిలో ఒకటి సుజిత్ 'ఓజీ' కాగా, రెండోది 'హరిహర వీరమల్లు'. రెండూ పానిండియా ప్రాజెక్టులే కావడం విశేషం. వీటిలో 'హరిహర వీరమల్లు' మార్చి 28న విడుదల కానుంది.

గత ఏడాది 'దేవర'గా బాక్సాఫీస్ దగ్గర సందడి చేసి, 600కోట్లు కొల్లగొట్టిన ఎన్టీఆర్.. ఈ ఏడాది 'వార్ 2'తో పానిండియా ప్రేక్షకుల్ని పలకరించనున్నారు. హృతిక్ రోషన్‌తో కలిసి తారక్ నటిస్తున్న ఈ బాలీవుడ్ పానిండియా యాక్షన్ థ్రిల్లర్‌కు ఆయాన్ ముఖర్జీ దర్శకుడు. తారక్ వన్ ఆఫ్‌ది హీరో కావడంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో భారీ ఎత్తునే ఈ సినిమా విడుదలవ్వడం సహజం. ఈ ఏడాది ఆగస్ట్ 14న సినిమా విడుదల కానుంది. వచ్చే నెల నుంచి ప్రశాంత్‌నీల్ సినిమా షూటింగ్‌లోకి ఎంట్రీ ఇవ్వనున్నారు తారక్.

ఇక గత ఏడాది 'కల్కి 2898ఏడీ'తో ఏకంగా 13కోట్ల వసూళ్లను రాబట్టి బాక్సాఫీస్‌ని షేక్ చేసిన పానిండియా సూపర్‌స్టార్ ప్రభాస్.. ఈ ఏడాది 'ది రాజా సాబ్'గా రానున్నారు. మారుతి దర్శకత్వంలో రూపొందుతోన్న ఈ కామెడీ హారర్ పానిండియా థ్రిల్లర్‌పై అంచనాలు భారీగా ఉన్నాయి. ఈ ఏడాది ఏప్రిల్ 10న ఈ సినిమా విడుదల చేయనున్నట్టు సమాచారం. ఇక ఈ ఏడాది అంతా సందీప్‌రెడ్డి వంగా 'స్పిరిట్' షూటింగ్‌లో ప్రభాస్ బిజీగా ఉంటారు.

రామ్‌చరణ్ నటించిన ఒక్క సినిమా కూడా గత ఏడాది విడుదల కాలేదు. ఈ ఏడాది అందరికంటే ముందు 'గేమ్‌ఛేంజర్'గా ప్రేక్షకుల్ని పలకరించనున్నారాయన. సంక్రాంతి కానుకగా ఈ నెల 10న సినిమా విడుదలకానున్న విషయం తెలిసిందే.

# గెట్ రెడీ.. ప్రభాస్ కల్కి 2898 ఏడీ టీవీలోకి వచ్చేస్తుంది

ఎ ప్రభాస్ ( టైటిల్ రోల్‌లో నటించిన సైన్స్ ఫిక్షన్ జోనర్ చిత్రం కల్కి 2898 ఏడీ . మహానటి ఫేం నాగ్ అశ్విన్ దర్శకత్వంలో




వైజయంతీ మూవీస్ తెరకెక్కించిన ఈ మూవీ ప్రపంచవ్యాప్తంగా జూన్ 27న తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదలైంది. ఈ చిత్రం గ్లోబల్ బాక్సాఫీస్ వద్ద రూ.1100 కోట్లకుపైగా వసూళ్లు రాబట్టింది. కాగా సిల్వర్ స్క్రీన్‌పై రికార్డు వర్షం కురిపించిన ఈ మూవీ ఇక టీవీలో సందడి చేసేందుకు రెడీ అయింది.

కల్కి 2898 ఏడీ సంక్రాంతి కానుకగా టీవీలో సందడి చేయనుంది. తాజా సమాచారం ప్రకారం జనవరి 12న జీ తెలుగులో సాయంత్రం 5:30 గంటలకు టెలివిజన్ ప్రీమియర్ కానుంది. ప్రభాస్ అభిమానులు టీఆర్పీ పర్‌ఫార్మెన్స్ ఎలా ఉండబోతుందా అని తెలుసుకునేందుకు ఎక్జయిటింగ్‌గా ఎదురుచూస్తున్నారు. కల్కి 2898 ఏడీ ఇప్పటికే ఓటీటీ ప్లాట్‌ఫాంలో కూడా తన వాహా చూపిస్తోంది.

కల్కి 2898 ఏడీ హిందీ వెర్షన్ నెట్ ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. మరోవైపు అమెజాన్ ప్రైమ్ వీడియోలో తెలుగు, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో స్ట్రీమింగ్ అవుతోంది. ఇండియన్ బాక్సాఫీస్ వద్ద రికార్డు వసూళ్లు రాబట్టిన ఈ చిత్రం నేడు జపాన్‌లో గ్రాండ్‌గా విడుదలవుతుంది.

ఈ మూవీలో బాలీవుడ్ భామలు దీపికా పదుకొనే, దిశా పటానీ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటించగా.. లెజెండరీ యాక్టర్లు అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, రాజేంద్రప్రసాద్, పశుపతి ఇతర కీలక పాత్రలు పోషించగా.. బెంగాలీ నటుడు శాశ్వత ఛటర్జీ విలన్‌గా నటించాడు.

# బాలయ్య కొత్త పాట రిలీజ్



సింహా సినిమాలో దబిడి దిబిడే అంటూ నందమూరి బాలకృష్ణ చెప్పే డైలాగ్ ఏ రేంజ్‌లో ఫేమస్ అయ్యిందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఇప్పుడిదే డైలాగ్‌ను పాటగా మార్చేసి ప్రేక్షకుల ముందుకొస్తున్నాడు. బాలకృష్ణ టైటిల్ రోల్ పోషిస్తున్న చిత్రం డాకు మహారాజ్. ఎన్‌బీకే 109 తెరకెక్కుతున్న ఈ చిత్రానికి బాబీ దర్శకత్వం వహిస్తున్నాడు. జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది టీం. తాజాగా డాకు మహారాజ్ థర్డ్ సింగిల్ దబిడి దిబిడి సాంగ్‌ను ఇవాళ సాయంత్రం 5:16 గంటలకు లాంచ్ చేయనున్నారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ సాంగ్ లుక్ విడుదల చేశారు. అన్‌స్టాపబుల్ మాస్ బ్లాస్ట్ సాంగ్‌లో బాలకృష్ణ, ఊర్వశి రౌటేలా స్టైలిష్ మాస్ డ్యాన్స్ ఉండబోతున్నట్టు లుక్ చెప్పకనే చెబుతోంది. ఇప్పటికే లాంచ్ చేసిన హై ఎనర్జిటిక్ నెట్టింట సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది. ఈ చిత్రంలో బాలీవుడ్ డ్యాన్సింగ్ క్వీన్ ఊర్వశి రౌటేలా, శ్రద్ధా శ్రీనాథ్ ఫీమేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. బాబీ డియోల్ విలన్‌గా నటిస్తుండగా.. ప్రగ్యాజైశ్వాల్, చాందినీ చౌదరి ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ , సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ప్రమోషన్స్‌లో భాగంగా టెక్సాస్‌లోని డల్లాస్‌లో జనవరి 4నలో సాయంత్రం 6 గంటల నుంచి ప్రీ రిలీజ్ ఈవెంట్ జరుగనున్న విషయం తెలిసిందే.

# రెండు తేదీలపై అజిత్ కుమార్ టీం ఫోకస్.. విదాముయార్చి ఏ డేట్‌కు రిలీజయ్యేనో..?

కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ కుమార్ వరుస సినిమాల్లో నటిస్తున్నాడని తెలిసిందే. ఈ ప్రాజెక్టుల్లో ఒకటి మగిజ్ తిరుమేని దర్శకత్వం వహిస్తున్న విదాముయార్చి. ఏకే 62గా తెరకెక్కుతున్న ఈ మూవీలో త్రిష ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ చిత్రం పొంగళ్ కానుకగా రాబోతుందంటూ వార్తలు వచ్చినా పుకార్లుగానే మిగిలిపోయాయి. వరుస సినిమాల్లో నటిస్తున్నాడని తెలిసిందే. ఈ ప్రాజెక్టుల్లో ఒకటి మగిజ్ తిరుమేని దర్శకత్వం వహిస్తున్న విదాముయార్చి. ఏకే 62గా తెరకెక్కుతున్న ఈ మూవీలో త్రిష ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. కాగా ఈ సినిమా విడుదల తేదీపై ఏదో ఒక న్యూస్ నెట్టింట హల్ చల్ చేస్తున్నా మేకర్స్ నుంచి మాత్రం అధికారిక ప్రకటన బయటకు రావడం లేదు. ఈ చిత్రం పొంగళ్ కానుకగా రాబోతుందంటూ వార్తలు వచ్చినా పుకార్లుగానే మిగిలిపోయాయి. తాజాగా విదాముయార్చి రిలీజ్‌పై ఆసక్తికర న్యూస్ ఒకటి సోషల్ మీడియాలో రౌండప్ చేస్తోంది. మేకర్స్ ఈ చిత్రానికి రెండు విడుదల తేదీలను పరిశీలిస్తున్నట్టు ఇన్‌సైడ్ టాక్.



తాజా వార్తల ప్రకారం ఈ మూవీని జనవరి 31న కానీ లేదా ఫిబ్రవరి 7న కానీ విడుదల చేయాలనుకుంటున్నారని ఓ వార్త నెట్టింట వైరల్ అవుతోంది. మరి మేకర్స్ ఈ రెండింటిలో ఏదో ఒక డేట్‌ను ఫైనల్ చేస్తారా..? లేదంటే మరో తేదీని ప్రకటిస్తారా..? అనేది తెలియాల్సి ఉంది. లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వస్తోన్న ఈ మూవీకి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ చిత్రంలో యాక్షన్ కింగ్ అర్జున్ సార్జా కీలక పాత్రలో నటిస్తుండగా.. రెజీనా కసాండ్రా మరో కీ రోల్ పోషిస్తోంది. ఇప్పటికే విదాముయార్చి నుంచి షేర్ చేసిన పోస్టర్లు నెట్టింట చక్కర్లు కొడుతూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నాయి. ఈ చిత్రంలో ఆరవ్ కీ రోల్‌లో నటిస్తున్నాడు. అజిత్ కుమార్ దీంతోపాటు అధిక్ రవిచంద్రన్ డైరెక్షన్‌లో ఏకే 63 కూడా చేస్తున్నాడని తెలిసిందే. గుడ్ బ్యాడ్ అగ్లీ టైటిల్‌తో వస్తోన్న ఈ సినిమా షూటింగ్ దశలో ఉంది.

# పెళ్లి చేసుకున్న బుట్టబొమ్మ సింగర్

బుట్ట బొమ్మ సాంగ్ ఫేం బాలీవుడ్ సింగర్ అర్మాన్ మాలిక్ పెళ్లి బంధంలోకి అడుగుపెట్టాడు. తన చిరకాల స్నేహితురాలు ఇన్‌ఫ్లుయెన్సర్ ఆష్నా ష్రాఫ్‌ను వివాహం చేసుకున్నాడు. అర్మాన్ మాలిక్ ఆగస్ట్ 2023లో ఆష్నా ష్రాఫ్‌కి ప్రపోజ్ చేశాడు. దీంతో ఆగష్టులోనే ఈ జంట నిశ్చితార్థం జరిగింది. అయితే తాజాగా ఈ జంట పెళ్లి చేసుకున్నట్లు అధికారికంగా ప్రకటించింది. కాగా వీరి పెళ్లికి సంబంధించిన ఫొటోలను ఎక్స్ వేదికగా పంచుకున్నారు అర్మాన్. ఈ పోస్ట్‌కి 'నువ్వు నా ఇల్లు' అంటూ రాసుకొచ్చాడు. అల్లు అర్జున్ నటించిన అలా వైకుంఠపురంలో సినిమాలో బుట్ట బొమ్మ సాంగ్‌తో నేషనల్ వైడ్‌గా పాపులర్ అయ్యాడు అర్మాన్. ఇదే కాకుండా వరుణ్ తేజ్ నటించిన తొలిప్రేమ, నా పేరు సూర్య నా ఇల్లు ఇండియా తదితర సినిమాలలో పాటలు పాడాడు ఈ బాలీవుడ్ సింగర్.



## ధనుష్ కొత్త సినిమా ఫస్ట్ లుక్ విడుదల

గతేడాది 'కెప్టెన్ మిల్లర్', 'రాయన్' వంటి సినిమాలతో సూపర్ హిట్‌లను అందుకున్నాడు ధనుష్. రాయన్ సినిమాతో అయితే మెగాఫోన్ పట్టి మరోసారి దర్శకుడిగా నిరుపించుకున్నాడు. అయితే ఆయన దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం 'ఇడ్లీ కడై (ఇడ్లీ కొట్టు)'. ఈ చిత్రంలో ధనుష్ ప్రధాన పాత్రలో నటిస్తూ.. దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాను డాన్ పిక్చర్స్ నిర్మిస్తుండగా.. నిత్యమీనన్ కథానాయికగా నటిస్తుంది. అ

# త్రిబాణధారి బార్బరిక్‌తో ప్రేక్షకుల ముందుకు సత్యరాజ్

టాలీవుడ్ డైరెక్టర్ మారుతి కాంపౌండ్ నుంచి మైథలాజికల్ కాన్సెప్ట్‌తో వస్తోన్న చిత్రం త్రిబాణధారి బార్బరిక్. మోహన్ శ్రీవత్స దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో సత్యరాజ్ లీడ్ రోల్ రోల్‌లో నటిస్తున్నాడు. ఇప్పటికే ఈ మూవీ టైటిల్ గ్లింప్స్‌ను షేర్ చేయగా.. నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రం నుంచి తాజాగా సత్యరాజ్ పాత్ర లుక్‌ను షేర్ చేశారు మేకర్స్. సత్యరాజ్ ఈ చిత్రంలో డ్యాక్టర్ శ్యామ్ కథు పాత్రలో నటిస్తున్నాడు. బార్బారిక్ ప్రపంచంలో సత్యరాజ్ పాత్ర కీలకంగా సాగనున్నట్టు పోస్టర్‌తో తెలియజేశాడు డైరెక్టర్. ఈ మూవీ టీజర్‌ను జనవరి 3న ఉదయం 10 గంటలకు విడుదల చేయనున్నారు. రామాయణ, మహాభారతాల పాత్రలను తీసుకుని ఇప్పటికే చాలా సినిమాలు రాగా.. తాజాగా ఇదే జోనర్‌లో భీముడు మనవడు, ఘటోత్కచుడు కుమారుడు బార్బరిక్ కథ ఆధారంగా ఈ సినిమా వస్తుంది. ఎవరు తాతా ఇతను..? అని చిన్నారి అడుగగా.. ప్రపంచం గుర్తించని గొప్ప యోధుడమ్మా.. భీష్ముడా తాతా..? హహ కాదమ్మా.. అంటూ సాగే డైలాగ్స్‌తో మాధవా.. వెయ్యేనుగుల బలశాలి భీముడికి మనవడిని. ఘటోత్కచుడుకు కుమారుడిని అంటూ బార్బరిక్ పాత్రను ఎలివేట్ చేసే ఇంట్రడక్షన్ వీడియో స్టన్నింగ్‌గా సాగుతూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తుంది. మారుతి సమర్పణలో వానర సెల్యూలాయిడ్ బ్యానర్‌పై విజయ్‌పాల్ రెడ్డి అడిధాలా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ మూవీలో వశిష్ఠ ఎన్ సింహా, సంచి రాయ్, సత్యం రాజేశ్, క్రాంతి కిరణ్, వీటీవీ గణేశ్, మొట్ట రాజేంద్ర, ఉదయ భాను ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు.



# లోపం సూక్ష్మం నష్టం ఘనం

మన శరీరానికి కొంచెంగానే అవసరమైనా సూక్ష్మ పోషకాలు చాలా ఘనమైనవి. వీటిల్లో ప్రధానంగా చెప్పుకోవాల్సింది థయమిన్ గురించి. స్థూల పోషకమైన పిండి పదార్థం శక్తిగా మారటానికిది తప్పనిసరి. ఇది లోపిస్తే జీవశక్తే ఉత్పన్నం కాదు. మెదడు, గుండె, ఊపిరితిత్తుల వంటి కీలక అవయవాలు చతికిల పడి, చేతులెత్తేస్తాయి. ముఖ్యంగా నవజాత శిశువులకు, పిల్లలకు ఈ థయమిన్ లోపం శాపంగా మారుతోంది. ఈ లోపాన్ని గుర్తించక ఇతరత్రా సమస్యలుగా పొరపాటు పడటం, అనవసర చికిత్సలు చేయటమూ చూస్తున్నాం. ఫలితంగా ఎంతోమంది పిల్లలు ప్రాణాలు కోల్పోతుండటం విషాదకరం. సకాలంలో థయమిన్ లోపాన్ని గుర్తించగలిగితే వీరిని చాలావరకూ కాపాడుకోవచ్చు. కాబట్టి దీనిపై అవగాహన కలిగుండటం అవసరం.



అత్యంత ముఖ్యమైన సూక్ష్మ పోషకాల్లో థయమిన్ (విటమిన్ బి1) ఒకటి. మనం రోజూ తినే ఆహారంతో పుష్కలంగా లభిస్తుంది. అన్ని కూరగాయలు, పండ్లు, మాంసం, గుడ్ల వంటి పదార్థాల్లో దండిగా ఉంటుంది. బియ్యం వంటి ధాన్యాలతోనూ సరిపడా లభిస్తుంది. ధాన్యాల్లో ఇది గింజల వెలుపలి పొర అయిన పెరికార్ప్‌లో ఉంటుంది. వడ్లను మరపట్టి, పాలిష్ చేసే క్రమంలో ఈ పొరతో పాటు థయమిన్ కూడా పోతుంది. అందువల్ల పాలిష్ పట్టిన, పాత బియ్యంతో వండిన అన్నాన్ని మాత్రమే ప్రధానంగా తినేవారిలో థయమిన్ లోపం తలెత్తే అవకాశం చాలా ఎక్కువ. ఉప్పుడు బియ్యం తినేవారిలో దీని లోపం తక్కువ. వడ్లను పాక్షికంగా ఉడికించి ఉప్పుడు బియ్యంగా మార్చే క్రమంలో థయమిన్ పోషకం ధాన్యం వెలుపలి పొర నుంచి లోపలికి చేరుకుంటుంది. కాబట్టి ఉప్పుడు బియ్యంలో థయమిన్ లోపించదు. దంపుడు బియ్యంలోనూ ఇది దండిగానే ఉంటుంది. అయితే మనలో చాలామంది బాగా పాలిష్ పట్టిన తెల్లటి బియ్యం వాడటం గమనార్హం. ఈ బియ్యంలో అప్పటికే థయమిన్‌తో కూడిన పొర పోతుంది. మరోవైపు చాలాసార్లు కడగటం వల్ల కొద్దోగొప్పో ఉన్న థయమిన్ కూడా నీటితో పాటు వెళ్లిపోతుంది. ఇక అన్నం వండేటప్పుడు గంజిని వార్చితే సంపూర్ణంగా థయమిన్‌ను కోల్పోయే అవకాశముంది. చాలాకాలం నిల్వ ఉంచిన బియ్యంలోనూ థయమిన్ మోతాదు తగ్గుతుంది. కొత్త బియ్యంతో వండిన అన్నంలో ఇది ఉంటుంది. కానీ మనదగ్గర కొత్త బియ్యం కన్నా పాత బియ్యాన్ని ఎక్కువగా ఇష్టపడటం కూడా లోపానికి కారణమవుతోంది.

జీవశక్తి నిస్తేజం

కూరగాయలు, పండ్లు, మాంసం, గుడ్డు వంటి పదార్థాలు తిననివారికి, అలాగే పాలిష్ పట్టిన తెల్లటి బియ్యం, పాత బియ్యాన్ని అదీ చాలాసార్లు కడిగి, గంజి వార్చి వండిన అన్నం మాత్రమే ప్రధానంగా తినే పేదవారిలో థయమిన్ లోపం తలెత్తుతుంది. ఇది బెరిబెరి అనే జబ్బుకు దారితీస్తుంది. ఇలాంటి అన్నం రోజూ తినేవారికి కేలరీలు బాగానే లభిస్తాయి గానీ అవి శక్తిగా మారవు. ఎందుకంటే మనం తినే ఆహారంలోని కేలరీలు శక్తిగా మారటానికి థయమిన్ తప్పనిసరి. దీని లోపం గలవారిలో ఏటీపీ (జీవశక్తి) ఉత్పత్తి కాదు. అందుకే బెరిబెరిని డిసీస్ ఆఫ్ ఎంప్టీ కేలరీస్ అని పరిగణిస్తారు. ఏటీపీ అనేది అడినోసిన్ డైఫాస్ఫేట్ (ఏడీపీ) నుంచి పుట్టుకొస్తుంది. ఈ ప్రతిచర్యకు థయమిన్ అవసరం. గ్లూకోజు ద్వారా థయమిన్ సమక్షంలోనే ఏడీపీ నుంచి ఏటీపీ వస్తుంది. థయమిన్ లోపిస్తే కొన్ని రసాయన ప్రతిచర్యల వల్ల గ్లూకోజు లాక్టేట్‌గా మారుతుంది. ఇది శరీరంలో పోగుపడుతుంది. ఏటీపీ తయారు కాకపోవటం వల్ల ఏడీపీ కూడా పోగుపడుతుంది. ఇది కొన్ని సమస్యలకు దారితీస్తుంది.

నాలుగు రకాలు

పిల్లల్లో వచ్చే ఇన్‌ఫెంటైల్ బెరిబెరిని వైద్యశాస్త్రం నాలుగు రకాలుగా పేర్కొంటుంది.

1. ఎన్‌కెఫలైటిక్ బెరిబెరి: ఏటీపీ ప్రధానంగా మెదడుకు.. ముఖ్యంగా మస్తిష్క మూలం, బేసల్ గ్యాంగ్లియాన్ భాగాలకు అవసరం. ఏటీపీ లేకపోతే ఇవి సరిగా పనిచేయవు. చివరికి మెదడు మొత్తంగానే పని చేయకపోవచ్చు. శ్వాస, గుండెకు సంబందించిన పనులను నియంత్రించే భాగాలూ మస్తిష్క మూలంలోనే ఉంటాయి. అందువల్ల గుండెతో పాటు శ్వాసకు సంబంధించిన సమస్యలూ తలెత్తుతాయి. గుండె వేగం పెరగటం, ఆయాసం వంటి లక్షణాలు కనిపిస్తాయి.

2. కార్డియాక్ బెరిబెరి: మెదడుకే కాదు.. గుండెకూ ఏటీపీ పెద్ద మొత్తంలో కావాలి. ఇది తగినంత లభించకపోతే పంపింగ్ సామర్థ్యం తగ్గి, గుండె విఫలం (సీసీఎఫ్) కావొచ్చు. రక్తనాళాలు, సమీపంలోని కణజాలాలకు మధ్య ద్రవాల మార్పిడి అస్తవ్యస్తమై శరీరవ్యాప్తంగా వాపు (అనసర్కా) తలెత్తొచ్చు. ఈ సమస్యల ద్వారా కూడా ఎక్కువ మంది పిల్లలు చనిపోతుంటారు.

3. ఎఫోనిక్ బెరిబెరి: ఇందులో స్వరతంత్రులు బలహీనం కావటం వల్ల మాట పీలగా మారుతుంది (ఎఫోనియా).

4. డ్రై బెరిబెరి: ఇది నాడులను దెబ్బతీస్తుంది. ముఖ్యంగా కాళ్లు చేతుల్లో నాడులు దెబ్బతింటాయి (పెరిఫెరల్ న్యూరైటిస్). దీంతో కండరాల పటుత్వం తగ్గుతుంది. చివరికి కండరాల పక్షవాతమూ రావొచ్చు.

ఊపిరితిత్తుల్లో అధిక పీడనం కూడా

కార్డియాక్ బెరిబెరిలో వైద్యశాస్త్రం పేర్కొన్న లక్షణాలకు భిన్నంగా గుండె వైఫల్యంతో పాటు ఊపిరితిత్తుల నుంచి గుండెకు వచ్చే ధమనుల్లో అధిక రక్తపోటు (పల్మనరీ హైపర్‌టెన్షన్), ఆయాసం (రెస్పిరేటరీ డిస్ట్రెస్) కూడా ఉంటున్నట్టు అనుభవంలో తేలింది. ఏడీపీ పోగుపడటం వల్ల ఊపిరితిత్తిల్లోని రక్తనాళాల్లో మార్పులు మొదలవుతాయి. ఫలితంగా గుండె నుంచి ఊపిరితిత్తులకు రక్తాన్ని చేరవేసే ధమనిలో పీడనం పెరుగుతుంది. పిల్లల్లో దీన్ని కొందరు వైద్యులు అక్యూట్ బ్రాంకియోలైటిస్ లేదా బ్రాంకోన్యుమోనియాగా పరిగణించి, వాటికి చికిత్స చేయటమూ చూస్తున్నాం. అలాగే ఎన్‌కెఫలైటిక్ బెరిబెరిని మెదడు వాపుగా పొరపడటమూ చూస్తున్నాం. పిల్లల్లో రెప్పలు కిందికి వాలటం (టోసిస్), కళ్లు పక్కలకు, పైకీ కిందికీ కదల్చలేకపోవటం (ఎక్స్‌టర్నల్ ఆఫ్తాల్మోప్లేజియా), ఫిట్స్, శ్వాస ఆగి ఆగి తీసుకోవటం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే దాన్ని మెదడు వాపుగా భావించి, చికిత్స చేయటం గమనిస్తున్నాం. అసలు సమస్య అయిన థయమిన్ లోపాన్ని సరిచేయలేకపోవటం వల్ల ఎంతోమంది పిల్లల ప్రాణాలను పోగొట్టుకున్న సందర్భాలూ లేకపోలేదు. ఇది అత్యంత బాధాకరమైన విషయం.

రాన్రానూ పెరుగుతూ..

హైదరాబాదులోని జాతీయ పోషణ సంస్థ (ఎన్ఐఎన్) శాస్త్రవేత్తలు 1960–70లో చేసిన అధ్యయనంలో మనదేశంలో థయమిన్ లోపం లేదని పేర్కొన్నారు. ఇది ఒకరకంగా నిజమే కావొచ్చు. దీనికి రెండు అంశాలు కారణమై ఉండొచ్చు. ఒకటి– అప్పట్లో బియ్యాన్ని అంతగా పాలిష్ పట్టి ఉండకపోవటం. రాన్రానూ పరిస్థితి మారిపోయింది. బియ్యాన్ని పాలిష్ పట్టటం పెరిగిపోయింది. తెల్లగా, ఆకర్షణీయంగా కనిపించటమో, మరే కారణంతోనో ఇలాంటి బియ్యాన్నే ఎక్కువగా తినటం అలవాటైంది. రెండు– ఆ రోజుల్లో మనదగ్గర.. ముఖ్యంగా పిల్లల్లో ప్రొటీన్, పిండి పదార్థాల లోపం (అండర్ న్యూట్రిషన్) ఎక్కువగా ఉండేది. ఇటువంటి పోషణలోపం గలవారికి థయమిన్ అవసరమూ తక్కువే. సాధారణంగా వెయ్యి కేలరీలను పిండి పదార్థం రూపంలో తీసుకుంటే, 2 మి.గ్రా. థయమిన్ కావాలి. అదే ప్రొటీన్, పిండి పదార్థాల లోపం ఉందనుకోండి. వీటిని శక్తిగా మార్చే థయమిన్ అవసరమూ తగ్గుతుంది. ఒకవేళ వీరికి ప్రొటీన్, పిండి పదార్థం పెంచినట్టయితే థయమిన్ అవసరమూ పెరుగుతుంది. ఇది ఆ మేరకు లభించకపోతే బెరిబెరికి దారితీస్తుంది. దీన్ని అర్థం చేసుకోవటం ప్రధానం. ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా బియ్యం, పప్పులు చవకగా అందించటం వల్ల ప్రొటీన్, పిండి పదార్థాల లోపం తగ్గి ఉండొచ్చు. కానీ అదే సమయంలో వారిలో ఉన్న థయమిన్ లోపమూ బెరిబెరిగా బహిర్గతమవుతుంది. పాలిష్ పట్టిన బియ్యం, పప్పుల్లో థయమిన్ ఉండదు. ఇది థయమిన్ లోపానికి, చివరికి బెరిబెరికి దారితీస్తుంది. పాలిష్ పట్టిన, పాత బియ్యం ఎక్కువగా తీసుకుంటూ కూరగాయలు, పండ్లు, మాంసం, గుడ్ల వంటివి తగినంతగా తీసుకోనివారిలో.. ముఖ్యంగా పిల్లల్లో ఈ జబ్బు ఎక్కువగా కనిపిస్తోంది. దీనినే వైద్యరంగంలో 'ఇన్‌ఫెంటైల్ బెరిబెరి' అనీ అంటారు. దీన్ని గత 20, 30 ఏళ్ల నుంచి ఎక్కువగా చూస్తున్నాం. బెరిబెరి జబ్బు రెండు రకాలు. 1. కార్డియాక్ బెరిబెరి. 2. ఎన్‌కెఫలైటిక్ బెరిబెరి. అరుదుగా ఎఫోనిక్ బెరిబెరి అని మూడో రకాన్నీ చూస్తుంటాం. అప్పుడప్పుడూ ఒకరిలోనే ఈ మూడు రకాలు కలిసి కనిపిస్తుంటాయి కూడా.

# చిగుళ్ల నుంచి రక్తమా?

బ్రష్‌తో పళ్లు తోముకుంటున్నప్పుడు రక్తం వస్తోందా? ఇది తొలి దశ చిగుళ్ల జబ్బుకు సంకేతం కావొచ్చు. నోట్లో నివసించే బ్యాక్టీరియా పళ్ల మీద పోగుపడి, గారగా మారుతుంది. సరిగ్గా బ్రష్ చేసుకోకపోతే చిగుళ్లు ఉబ్బి, ఎర్రగా అవుతాయి. చివరికి రక్తస్రావమవుతుంది. కాబట్టి ఉదయం నిద్ర లేచాక, రాత్రి పడుకునే ముందు బ్రష్‌తో పళ్లు తోముకోవటం మంచిది. పళ్ల మధ్య భాగాలను సన్నటి దారంతో శుభ్రం (ఫ్లాజింగ్) చేసుకోవాలి.

బ్రష్ పోచలు కఠినంగా ఉన్నా ఇబ్బందే. ఇవి సున్నితమైన చిగుళ్లను దెబ్బతీస్తాయి. కాబట్టి మెత్తటి పోచలు గల బ్రష్ వాడుకోవాలి.

పొగతాగే అలవాటు గలవారికి చిగుళ్ల జబ్బు ముప్పు రెండు రెట్లు ఎక్కువ.



పొగాకులోని రసాయనాలు రోగనిరోధక వ్యవస్థను బలహీనం చేస్తాయి. దీంతో చిగుళ్ల ఇన్‌ఫెక్షన్‌తో పోరాడే సామర్థ్యం తగ్గుతుంది. పొగ తాగటం వల్ల దెబ్బతిన్న చిగుళ్లు త్వరగా కోలుకోవు కూడా. ఎంత ఎక్కువకాలంగా పొగ తాగుతూ వస్తుంటే అంత ఎక్కువగా చిగుళ్లకు హాని కలుగుతుంది.

రక్తాన్ని పలుచగా చేసే మందులు వాడేవారికి చిగుళ్ల నుంచి తేలికగా రక్తం రావొచ్చు. కొన్నిరకాల మూర్ఛ మాత్రలు, రోగనిరోధక శక్తిని అణచిపెట్టే మందులు చిగుళ్లు త్వరగా ఎదిగేలా చేస్తాయి. ఈ కొత్త కణజాలం సున్నితంగా ఉంటుంది. పళ్లు తోముకుంటున్నప్పుడు త్వరగా రక్తస్రావం కావొచ్చు. కుంగుబాటు, అలర్జీ, రక్తపోటు తగ్గించే మందులతో నోరు పొడిబారుతుంది. ఇది సమస్యకు దారితీయొచ్చు.

గర్భిణుల్లో హార్మోన్ల ప్రభావంతో చిగుళ్లకు ఎక్కువ రక్తం సరఫరా అవుతుంది. దీంతో అవి ఉబ్బి, ఎర్రబడతాయి. గారకు కారణమయ్యే బ్యాక్టీరియా చిగుళ్ల మీద మరింత ఎక్కువగా దాడి చేసే అవకాశమూ ఉంది. అందువల్ల గర్భం ధరించిన సమయంలో సరిగ్గా పళ్లు తోముకోవటం మంచిది. తీపి పదార్థాలకు దూరంగా ఉండటమూ మేలే.

మధుమేహం కారణంగా రోగనిరోధకశక్తి తగ్గి, నోట్లో బ్యాక్టీరియాను ఎదుర్కొనే సామర్థ్యం తగ్గుతుంది. ఇది చిగుళ్ల ఉబ్బుకు దారితీస్తుంది. దీంతో తోముకుంటున్నప్పుడు రక్తం వస్తుంది. కాబట్టి మధుమేహం గలవారు గ్లూకోజును నియంత్రణలో ఉంచుకోవాలి.

# మొక్కల నుంచి తల్లిపాలు


చనుబాలకు బదులుగానో, అదనపు పోషణ కోసమో.. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 75 శాతం మంది పిల్లలకు తొలి ఆరు నెలల్లో పోతపాలు పడుతుంటారు. ఎదుగుతున్న శిశువులకివి అత్యవసర ఆహారంగా ఉపయోగపడినప్పటికీ చనుబాలతో లభించే పోషకాలను పూర్తిగా అందించలేవు. తల్లి పాలలో సుమారు 200 వరకూ ఓలిగోశాక్రైడ్లనే (హెచ్ఎంఓ) ప్రత్యేక చక్కెరలుంటాయి. ఇవి జబ్బుల బారినపడకుండా కాపాడటంతో పాటు పేగుల్లో మంచి బ్యాక్టీరియానూ వృద్ధి చెందిస్తాయి. ఈ చక్కెరల్లో చాలావాటిని తయారుచేయటం



కష్టం. అసాధ్యమన్నా అతిశయోక్తి కాదు. ఈ లోటును పూడ్చటానికి యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా పరిశోధకులు వినూత్న ప్రయత్నం చేశారు. పొగాకు జాతికి చెందిన నికొటియానా బెంథమియానా మొక్కలను జన్యుపరంగా మార్చి, హెచ్ఎంఓలను ఉత్పత్తి చేసేలా రూపొందించటంలో విజయం సాధించారు. మొక్కలు, చెట్లు సూర్యరశ్మి, కార్బన్ డయాక్సైడ్‌ను గ్రహించి రకరకాల (మామూలు, సంక్లిష్ట) చక్కెరలను సృష్టిస్తాయి. సాధారణంగా మామూలు చక్కెరలు ఒకదగ్గర కలిసి, సంకెలగా మారి సంక్లిష్ట చక్కెరలు ఏర్పడతాయి. చనుబాలలోని ఓలిగోశాక్రైడ్లు కూడా సంక్లిష్ట చక్కెరలే. వీటి తయారీకి తోడ్పడే ఎంజైమ్‌ల విడుదలకు కారణమయ్యే జన్యువులను పరిశోధకులు వృద్ధి చేసి.. వాటిని మొక్కల్లో ప్రవేశపెట్టారు. దీంతో అవి ఇతర సంక్లిష్ట చక్కెరలతో పాటు మనకు తెలిసిన 11 హెచ్ఎంఓలనూ ఉత్పత్తి చేయటం విశేషం. ఇది మరింత ఆరోగ్యకరమైన, చవకైన పోతపాల తయారీకి ఉపయోగపడగలదని భావిస్తున్నారు. పెద్దవారికి ఇంకాస్త పుష్టికరమైన వృక్ష ఆధారిత పాలను అందించే అవకాశముంటుందనీ ఆశిస్తున్నారు.

# నడుంనొప్పికి వ్యాయామ మాత్ర

కొందరికి తరచూ.. ముఖ్యంగా ప్రయాణాలు చేసిన తర్వాత నడుంనొప్పి వేధిస్తుంటుంది. విశ్రాంతి, మందులతో తగ్గినట్టే తగ్గి కొద్ది నెలలకు సమస్య మళ్లీ తిరగబెడుతుంటుంది. ఇటువంటి వారు నొప్పి తగ్గిన తర్వాత వీలైనంత త్వరగా వ్యాయామం చేయటం మంచిది. ఎక్కువసేపు పడుకొని ఉండిపోతే వెన్నెముక, కటి భాగానికి అంటుకొని ఉండే కండరాలు బలహీనమవుతాయి. కాబట్టి నడక ఆరంభించటం మేలు. ఇది వెన్నుకు




రెండు పక్కలా ఉండే కండరాలను, వెన్ను ఎముకలను బలోపేతం చేస్తుంది. అలాగే ఫిజియోథెరపిస్టు సలహాతో ప్రత్యేకమైన వ్యాయామాలూ చేయాలి. యోగా కూడా వెన్నెముక దృఢం కావటానికి తోడ్పడుతుంది. క్రమం తప్పకుండా వ్యాయామాలు చేస్తుంటే నడుం నొప్పితో ఇబ్బంది పడకుండా ఎక్కువ రోజులు ప్రయాణాలు చేయొచ్చు. వ్యాయామం మందు మాదిరిగా, అద్భుతమైన మాత్రలా పనిచేస్తుంది.

# బాల ఒత్తిడి చిన్నది కాదు

పిల్లలంతా ఎప్పుడో అప్పుడు ఒత్తిడికి లోనవ్వటం మామూలే. హోంవర్క్ చేసేటప్పుడో, స్నేహితుల గురించో, వార్షిక పరీక్షలు రాసేటప్పుడో ఆందోళన చెందటం చూస్తూనే ఉంటాం. కానీ కొందరు పిల్లలు మరీ అతిగా ఒత్తిడికి గురవుతుంటారు. ఇది పెద్దయ్యాక శారీరక, మానసిక సమస్యలకు దారితీయొచ్చు. అందుకే బాల్యంలో ఎదుర్కొన్న విపత్కర పరిస్థితులు దీర్ఘకాలంలో ఎలాంటి ప్రభావాలు చూపుతాయన్న దానిపై శాస్త్రవేత్తలు అధ్యయనాలు నిర్వహిస్తున్నారు. సమస్యల బారినపడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను అన్వేషించటానికి ప్రయత్నిస్తున్నారు.

రోజువారీ జీవితంలో ఒత్తిడికి గురిచేసే అంశాలెన్నో ఎదురవు తుంటాయి. ఇవి చాలావరకూ అదుపు తప్పకుండానే చూసుకుంటాం. చిన్న పిల్లలకైతే తల్లిదండ్రులు, పెద్దవారు భరోసా కల్పిస్తే తేలికగానే కుదురు కుంటారు. నిజానికి మామూలు ఒత్తిడి జీవితంలో



ఎదగటానికి, నేర్చు కోవటానికి అత్యవసరం కూడా. సాధారణ ఒత్తిడిని సానుకూలంగా మలచుకుంటే పిల్లల సామర్థ్యం ఇనుమడిస్తుంది. నైపుణ్యాలూ పెరుగుతాయి. అయితే దీర్ఘకాలం కొనసాగుతూ వచ్చే ఒత్తిడితోనే ఇబ్బంది. శారీరకంగా, మానసికంగా, లైంగికంగా వేధింపులకు గురైతే తీవ్ర వేదన కలిగిస్తాయి. కుటుంబంలో కలహాలు సైతం పిల్లల మనసులను కుంగదీస్తాయి. తీవ్ర మానసిక సమస్యలతో బాధపడేవారితో, వ్యసనాలకు లోబడినవారితో జీవించటం.. చుట్టుపక్కల హింస, వివక్ష, తీవ్ర పేదరికం మూలంగానూ మానసిక సమస్యల ముప్పు పెరుగుతుంది. ఇవి చదువుల మీదే కాదు.. సామాజిక సంబంధాల పైనా విపరీత ప్రభావం చూపుతాయి. పిల్లలు అప్పుడప్పుడే ఒత్తిడికి స్పందించటం నేర్చుకుంటూ వస్తుంటారు.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed at Sri Muktheswara Publications, D.No. 10-1-70/A, Lingojiguda, Opp. H.P Gas Agency, Karmanghat, Saroornagar ,RangaReddy( Dist.), Hyderabad - 500035, Telangana .Published at Plot No.43,Flat No.210,Raja Rjeswari APTS,HUDA Complex,Saroornagar,Ranga Reddy(Dist),Hyderabad.500035, Telangana
Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy